

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 7 జనవరి 2019 | విజయవాడ

సంపుటి 12 | సంచిక 69

| పేజీలు 12+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : పాడ్యమి ఉ.7.42 నక్షత్రం. ఉత్తరాషాఢ రా.7.24 వర్జ్యం రా.7.51 నుంచి 9.37 వరకు,
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.36 గం; సూర్యాస్తమయం: సా.5.42

30 ఏళ్ల తరువాత

ఫాలో ఆన్ కంగారు



12 లో

- 300 పరుగులకు ఆసీస్ ఆలౌట్
- నాలుగో రోజు గంటన్నరలోనే నాలుగు వికెట్లు తీసిన భారత బౌలర్లు
- ఆపై ఫాలో ఆన్ ఆడిన ఆస్ట్రేలియా
- ఆదుకున్న సూర్యుడు
- లైటింగ్‌లేక ఆట రద్దు
- విజయానికి 10 వికెట్ల దూరంలో భారత్

ఆధార్‌తో ఆదా

రూ.90 వేల కోట్లు



5 లో

- ఓ గేమ్ చేంజర్‌లా పనిచేసింది
- సమర్థవంతంగా అమలులోకి తెచ్చాం
- ఇప్పటివరకూ 1,69,868 కోట్ల నగదు బదలీ
- పేదలకు మాత్రమే అందేలా చేయడం లక్ష్యం
- మిగిలిన డబ్బుతోనే ఆయుష్మాన్ భారత్

యూఎస్‌లో దారుణం

సాయికృష్ణపై కాల్పులు



11 లో

- అమెరికాలోని మిషిగాన్‌లో తెలంగాణ వాసిపై కాల్పులు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- మహబూబాబాద్‌కు చెందిన సాయికృష్ణపై కాల్పులు
- ఓ రెస్టారెంట్‌లో పార్శిల్ తీసుకుని వస్తుండగా ఘటన

ఎలక్ట్రానిక్స్ రంగంలో

నంబర్ 1



7 లో

- శ్రీసిటీ సెజ్‌ను సందర్శించిన నారా లోకేష్
- ఫాక్స్‌కాన్ కంపెనీ పరిశీలన
- ఇప్పటి వరకూ 7.5 కోట్ల మొబైల్ ఫోన్ల తయారీ
- 15 వేల మందికి ఉపాధి

శ్రీ సిటీలోని ఫాక్స్ కాన్ మొబైల్ తయారీ కంపెనీని మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2015లో ఫాక్స్ కాన్ కంపెనీ కార్యకలాపాలు ప్రారంభం. ఇప్పటి వరకూ 7.5 కోట్ల మొబైల్ ఫోన్లు తయారు చేసిన ఫాక్స్ కాన్ 15 వేల మంది మహిళలకి ఒకే చోట ఉద్యోగాలు. ఎలక్ట్రానిక్స్ తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ 1గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు.

మోడీ విఫలుడు



జన్మభూమి కార్యక్రమంలో నిప్పులు చెరిగిన బాబు

- మోడీ అన్ని రంగాల్లో విఫలమయ్యారు
- మోడీ, అమిత్ షా దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు
- ఏపీలో విద్యుత్ అంతా సోలార్ ద్వారానే వస్తోంది
- పుష్పక విమానాలు మళ్లీ వస్తాయి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ప్రధాని మోడీ అన్నిరంగాల్లో విఫలమయ్యారని, మోడీ మాటలు ఆచరణలో అమలు కావడంలేదని ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ఆదివారం కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం పునాదిపాడులో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ, అమిత్ షా దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీతో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. మోడీని ఎవరైనా విమర్శిస్తే దాడులు చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించామని, ముస్లింలను అణగదొక్కాలని, బాధ పెట్టాలని చూస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రశాంతమైన కేరళలలో సుప్రీం తీర్పుతో అశాంతి రగిలించారన్నారు. అఖిలేష్-మాయావతి సీట్ల సర్దు బాటుకు వస్తే, అఖిలేష్‌పై పాత కేసులు తిరగదోడుతు న్నారని చంద్రబాబు అన్నారు. పోలవరంలో 28 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి, ప్రపంచ రికార్డుకు శ్రీకారం చేపడుతున్నామని చంద్రబాబు చెప్పారు. 2018లో పోలవరం ప్రాజెక్టు పనులకు సీబీఐపీ అవార్డు వచ్చింద న్నారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే, కష్ణాజిల్లాకు సకాలంలో సాగునీరివ్వొచ్చునని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా తక్కువ వర్షపాతం ఉన్నా, వ్యవసాయంలో 11శాతం వద్ధి సాధించామన్నారు. భవిష్యత్‌లో ప్రతి ఇంటికీ స్మార్ట్‌ఫోన్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీలో విద్యుత్ అంతా సోలార్ ద్వారానే వస్తోందని, రాబోయే రోజుల్లో వాహనాలన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా మారతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలతో వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. పట్టిసీమ

మిగతా 6లో

కొడుకు కోసం చంద్రబాబు డ్రామా

నిప్పులు చెరిగిన నరేంద్ర మోడీ



- టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- రాష్ట్రాభివృద్ధిని విస్మరించి అవినీతి
- కేంద్రంపై తప్పుడు ప్రచారం
- వీడియో కాన్ఫరెన్స్‌లో నరేంద్ర మోడీ
- త్వరలో కేరళలో పర్యటన

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడి భవిష్యత్ కోసం పని చేస్తున్నారే తప్ప ప్రజల కోసం పని చేయడం లేదని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, తిరుపతి, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుమారుడికి పదవులు ఇచ్చి ఆయన ఎదుగుదలకు ఉపయోగపడ్డారే తప్ప రాష్ట్ర అభివృద్ధిని పట్టించు కోలేదని ఆరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఏపీలో కుల రాజకీయాలను, అవినీతిని అంతమొంది ంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచా రాన్ని తిప్పికొట్టాలని, ఎన్డీయే పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి అధిక నిధులు ఇచ్చామని, వాటిని ఎలా వినియోగించారో కూడా

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

తమిళనాడులో ఘోర ప్రమాదం

10 మంది దుర్మరణం

మృతులంతా తెలంగాణ అయ్యప్ప భక్తులే



- అయ్యప్ప భక్తుల వ్యాన్‌ను కంటైనర్ ఢీకొనడంతో 10 మంది మృతి
- మృతులంతా మెదక్ జిల్లా వాసులే
- ఘటనపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు సరైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- అయ్యప్ప భక్తుల మృతిపై హరీష్ ఆరా

మెదక్ ప్రతినిధి/నర్సాపూర్, మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్షలు వేసి స్వామిని దర్శించుకునేందుకు శభరిమల వెళ్లి తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సాపూర్ మండలానికి చెందిన 10 మంది అయ్యప్పలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం తమిళనాడులో చోటు

మిగతా 6లో

గిన్నిస్ పోలవరం

ప్రపంచ రికార్డు దిశగా కాంక్రీటు పనులు

- ప్రపంచ రికార్డు దిశగా పోలవరం పనులు
- అరుదైన రికార్డు ఏపీ ప్రభుత్వ సొంతం
- 24 గంటల్లో 28000 క్యూ.మీ. కాంక్రీట్



(పోలవరం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పోలవరం ప్రాజెక్టు అరుదైన ఘనత సాధించబోతోంది. ప్రాజెక్టు నిర్మాణంలో మరో కీలక ఘట్టం నమోద వుతోంది. తన రికార్డులను తానే తిరగరాసేందుకు ఈ ప్రాజెక్టు సిద్ధమవుతోంది. అతి భారీ కాంక్రీట్ విన్యాసం ద్వారా గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కనుంది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు అరుదైన ఘనత

మిగతా 6లో

అంతే ఇంతే!



ప్రశ్నించడానికి తగిన ప్రతిపక్షాలు కూడా లేవు

బాబు అవినీతి చక్రవర్తి

- పుస్తకాన్ని విడుదల చేసిన వైఎస్ జగన్
- రూ. 6.17 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చంద్రబాబు సర్కారు
- జీవోలు, ఆధారాలను బయటపెడుతున్నా
- రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్, అందరు సీఎంలకు పంపుతున్నాం
- మరో మూడు రోజుల్లో ముగియనున్న ప్రజా సంకల్ప యాత్ర



(సూర్యబ్యూరో శ్రీకాకుళం) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగున్నర ఏళ్ల అవినీతి కార్యక్రమాలపై వైసీపీ అవినీతి చక్రవర్తిపేరుతో పుస్తకాన్ని ఆవిష్కరించారు. సోంపేట మండలంలో పాదయాత్ర ప్రాంగ ణంలో రాష్ట్రానికి చెందిన నాయకులు ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాదయాత్ర అంతిమ ఘట్టానికి చేరుకోవడంతో పెద్దఎత్తున ప్రజా సంకల్ప యాత్రలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఆదరణ లభిస్తోంది. 30112018 వరకు జరిగిన అవినీతిపై ఓ పుస్తకాన్ని వైసీపీ పార్టీ రిలీజ్‌చేసింది. ఇందులో నాలుగున్నర ఏళ్ల అవినీతి, అసమర్ధ పాలన ద్వారా లక్షల కోట్లు దోపిడి ఆకాశమే హద్దుగా అన్నింటా అవినీ తంటూ తేల్చారు. అమరావతి ఓ అంత ర్జాతీయ కుంభకోణంగా పేర్కొన్నారు. అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయంటూ తెలిపారు. 6,17,585.19 కోట్లు వరకు అవినీతి జరిగిదంటూ ఆ పుస్తకంలో తెలిపారు. వైసీపీ అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డితోపాటు జిల్లాకు చెందిన నాయకులు తమ్మినేని సీతారాం, దువ్వాడ శ్రీనివాస్, భూమన కరుణాకరరెడ్డి, రెడ్డి శాంతి, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియాసాయిరాజ్ ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకముందు ఉదయం యదావిధిగా పలాసపురం నుంచి పాదయ్రా ప్రారంభమైంది. సోంపేట మండలం ఆనేక గ్రామాల్లో పాదయ్రా దిగ్విజయంగా

మిగతా 6లో



నిర్మల, రాహుల్ మధ్య

ట్వీట్ల తూటాలు

- హాల్ విషయంలో చెప్పినవన్నీ వాస్తవాలే
- రాహుల్ చేస్తున్న ట్వీట్లు అవాస్తవం
- రాహుల్ గాంధీకి ఘాటు జవాబు ఇచ్చిన నిర్మల సీతారామన్
- పదేపదే అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్
- నిర్మల కొత్త డ్రామా ప్రారంభించారు
- రక్షణ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్

వివరాలు 11లో

నా పేరిట చేసిన సంఘాలకు గుర్తింపు లేదు

- యువసేనలు, అభిమాన సంఘాలను అంగీకరించను
- అభిమానం ఉంటే టీఆర్ఎస్ పార్టీలో పనిచేయాలి
- టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తన పేరు మీద ఏర్పాటు చేస్తున్న వివిధ సంఘాలు, యువసేన లు, అభిమాన సంఘాలకు తన వైపు నుంచి ఎలాంటి మద్దతు లేదని తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కెటి రామారావు తెలిపారు. కేటీఆర్ యువసేన, కేటీఆర్ సేవాదళ్, కేటీఆర్ అభిమాన సంఘం వంటి పేర్లతో పలువురు సంఘాలను ఏర్పాటు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి వాటిని తాను ఏమాత్రం ఆమోదించం బోననిని ఆయన తెలిపారు. తన పైన, పార్టీ పైన అభిమానంతో ఏర్పాటు చేసే సంఘాలను సైతం తన ఆమోదం లేదని తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో తన పేరుతో ఏర్పాటు చేసిన సంఘాలను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. దీంతో పాటు ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ను కేటిఆర్ యువసేన, కేటియార్ అభిమాన సంఘం వంటి వివిధ పేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు సైతం వాటిని వెంటనే వాటిని ఆపేయాలని కోరారు. పార్టీ పైన, తన పైన అభిమానం ఉంటే కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీతో కానీ పార్టీ అనుబంధ సంఘాల తో కానీ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు. కేటీఆర్ యువసేన పేరుతో తనను కలిసిన పలువురు కార్యకర్తలను ఈ సందర్భంగా సంఘాన్ని రద్దు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వారందరిని టిఆర్ఎస్ లో కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

బీసీల రిజర్వేషన్లు పునరుద్ధరించాల్సిందే

- బడుగుల నాయకత్వాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- జనాభాలో అధిక శాతం గల బీసీలు సర్పంచ్ పదవులకు నోచుకోవద్దా
- సుప్రీం కోర్టు సాకుతో రిజర్వేషన్లు తగ్గించడం అన్యాయం
- 2010లోనే సుప్రీం కోర్టు తీర్పు వచ్చినా 2013, 14 నాటి ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లే అమలు
- సుప్రీంలో సరియైన వాదన వినిపించడంలో ప్రభుత్వం విఫలం
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 1400 మంది సర్పంచ్ పదవులు బీసీలకు దూరం
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే
- మంత్రివర్గం నిర్ణయం లేకుండా జారీ చేసిన ఆర్డినెన్స్ చెల్లుతుందా
- గత హర్యానా ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను రద్దు చేసిన వైనం
- రాజ్యాంగాన్ని సవరించి బీసీల రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం చూపాలి
- ఇందిరాపార్క్ వద్ద బీసీల మహాధర్నాలో అఖిల పక్ష నేతల వ్యాఖ్యలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రామపంచాయితీ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం కు పునరుద్దరించక పోతే పెద్దయెత్తున ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరింపచేస్తామని అఖిల పక్ష నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం ఇందిరాపార్క్ వద్ద జాతీయ బి.సి సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో జరిగిన భారీ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్, టీడీపీ, టీజేఎస్, బి.సి సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం బి.సి లను చిన్న చూపు చూస్తుందని, అందుకు తెలంగాణలోని 2 కోట్ల మంది బి.సిలు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాటం నేర్పుతారని హెచ్చరించారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండ రామ్, ప్రొ. విశ్వేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన చిత్తరంజన్ దాస్, టీడీపీ నేత రామేశ్వర రావు, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, బి.సి సంఘం నాయకులు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా బి.సి రిజర్వేషన్లను తగ్గించిదని ధ్వజమెత్తారు. నిజంగా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉండేది. ఎందుకంటే సుప్రీంకోర్టు తీర్పు కొత్తగా వచ్చింది కాదు





2010లోనే తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత 2013 లో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2014 ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు జరిపారు. అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతం కు తగ్గించడానికి జీవో జారీ చేసింది, వెంటనే బీసీ సంఘాలు ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి బీసీ సంఘాలతో చర్చలు జరిపి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి, ప్రముఖులైన న్యాయవాదులను పెట్టి స్టే తీసుకువచ్చి 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె ఇప్పుడు కూడా కోర్టుకు వెళ్లి అదే పద్ధతిలో ఎందుకు జరుపకూడదని ప్రశ్నించారు. పైగా మంత్రి వర్గ నిర్ణయం లేకుండా అధర, బధరగా బి.సి రిజర్వేషన్లు తగ్గిస్తూ ఆర్డినెన్సు జారి చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన లో బి.సి రిజర్వేషన్లను తగ్గించలేదు. ఎన్నికలు పెట్టడం లేదు. అక్కడ లేని తొందర ఇక్కడేందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక పక్షంగా బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతం కు తగ్గిస్తూ జారి చేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం. అసెంబ్లీ లో చేసిన చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా మంత్రి వర్గ నిర్ణయం లేకుండా ఆర్డినెన్సు ఎలా తీస్తారని ప్రశ్నించారు. బి.సి రిజర్వేషన్లు తగ్గించి నాయకత్వం లేకుండా చేయాలనీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేతలు రామేశ్వర్, కోలా జనార్ధన్, అనంతయ్య, సత్యం గౌడ్, దాసు సురేష్, సి.రాజేందర్, మిరియాల రవీందర్, కృష్ణ యాదవ్, జైపాల్ ముదిరాజ్, నరేష్ గౌడ్, సాయి కార్తీక్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల గెలుపుపై ప్రధాన పార్టీల దృష్టి









- మేజర్ పంచాయతీల్లో ప్రధానపార్టీల్లో ఆశావహులధికం
- సర్పంచ్ పదవికి సై అంటున్న పలువురు స్థానిక నేతలు
- ఆశావహులధికం కావడంతో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులకు తలనొప్పి
- ఎవర్ని బరిలోకి దించాలన్నదానిపై పార్టీ నేతలతో సమాలోచనలు
- ఏకగ్రీవంపై దృష్టిసారించిన టీఆర్ఎస్ పార్టీ నాయకత్వం
- ఇప్పటికే పలు జిల్లాల్లో ఏకగ్రీవమవుతున్న సర్పంచ్ స్థానాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ పంచాయతీలను గెల్చుకునేందుకు అధికార, ప్రధానప్రతిపక్షపార్టీలు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడం ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఆశావాహుల మధ్య పోటీ నెలకొంది. ప్రధానంగా మేజర్ గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు భ లే డిమాండ్ నెలకొంది. ఈ గ్రామ పంచాయతీల్లో ఎలాగైన సర్పంచ్‌గా గెలువాలనే లక్ష్యంగా పెట్టుకున్న ఆశావాహులు పోటీకి సై అంటున్నారు. ఎంత ఖర్చు అయిన పెట్టుకునేందుకు ఆశావాహులు సిద్ధం అవ్వడంతో, స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జిలకు తలనొప్పిగా మారింది. ఎవరికి మద్దతునిచ్చిన మరొకవర్గం దూరమయ్యే అవకాశాలుండడంతో అచితూచి వ్యవహరిస్తున్నారు. గత కొన్ని రోజులు గా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ప్రణాళికలు నిర్వహించుకున్న ఆశావహులు ఆయా గ్రా మాల్లో తానే బరిలో ఉంటున్నట్లు ప్రచారం చేసుకుంటూ వచ్చారు. గ్రామ పం చాయతీ ఎన్నికలు పార్టీల రహిత ఎన్నికలు అయినప్ప టికీ రాజకీయ పార్టీలు మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. సర్పంచ్‌గిరి పదవిని దక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లాలోని ఆయా గ్రామాల్లో ప్రధానపార్టీలకు రెబల్స్ బెడద తప్పడం లేదు. పల్లె పంచాయతీకి రెబల్స్ సై అంటుండటంతో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని చాలా గ్రామ పంచాయతీల్లో ఒకే పార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురు రంగంలోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్ర మంలో పలుచోట్ల పంచాయితీలు పెట్టుకొని పార్టీ పెద్దల మద్దతుకు పరువులు తీస్తున్నారు. ఒకే పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు బరిలో ఉంటామని తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యేలకు, ఇన్‌చార్జీలకు సంకటంగా మారింది. దీంతో గ్రామాల వారీగా పోటీ చేసే ఆశావహుల జాబితాలను ఎమ్మెల్యేలు, జిల్లాస్థాయి నాయకులు తెప్పించుకొని ఎవరు పోటీ చే స్తే బాగుంటుందనే దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పంచాయతీ ఎన్నికలను అధికార టీ ఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. అధికార టీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలకు వారి వారి నియోజకవర్గా ల్లో పంచాయతీ ఎన్నికలకు ఇన్‌చార్జీలుగా నియమించిం ది. దీంతో వారి వారి నియోజకవర్గాల్లోని గ్రామ పంచా యతీలను ఏకగ్రీవం చేసేందుకు దృష్టి సారించారు. ఇది ఇలా ఉండగా కొన్ని గ్రామ పంచాయతీల్లో టీఆర్ఎస్ పా ర్టీ నుంచి మద్దతు దారులు ఇద్దరి నుంచి ముగ్గురి వరకు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లా లోని గ్రామాల వారీగా పోటీచేసే ఆశావహల జాబితాను తెప్పించుకుం టున్నారు. గ్రామాల్లో తమ మద్దతు దారులు ఎవరు నిలి చుంటే గెలుస్తారు... ఎవరిని పోటీలో ఉంచకుండా చూడాలనేదానిపై స్థానిక ఎమ్మెల్యేలు మల్లాగుల్లాలు పడుతున్నారు. మెజార్టీ సర్పంచ్ స్థానాలను టీఆర్ఎస్ మద్దతు దారులను గెలిపించుకునేందుకై పార్టీ నుంచి రె బల్స్ పోటీ లేకుండా చూస్తున్నారు. రెబల్స్‌గా బరిలో ఉం డేవారిని ఎమ్మెల్యేలు బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సైతం తమకు పట్టు ఉన్న గ్రామాల్లో ఆ పార్టీ మద్దతు దారులకు వేరే వా రి నుంచి పోటీ లేకుండా ఉండేందుకు చూస్తున్నారు. కా ంగ్రెస్ జిల్లాస్థాయి నాయకులు సైతం గ్రామాల వారీ గా పోటీ చేసే అభ్యర్థుల జాబితా తెప్పించుకుంటున్నారు.

పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు : పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల ను గెలుచుకొని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకు నేందుకు టీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయి. రా నున్న రోజుల్లో వచ్చే పార్లమెంట్, మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల వరకు పార్టీ బలోపేతం కావాలంటే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా తమ మద్దతుదారులనే గెలుపించుకోవాలని ఆలోచనలో పార్టీలు ఉన్నాయి. ఎన్నికల్లోని సర్పంచ్ ఎన్నికలు పార్టీ రహితమే అయి నప్పటికీ ఆయా పార్టీలు బలపర్చిన అభ్యర్థులు రంగం లో ఉండనుండటంతో ఫలితాలపై ప్రభావం చూపను న్నాయి. ఈ నేపథ్యంలో తాము బల పర్చిన అభ్యర్థులు గెలిపొందేలా అన్ని పార్టీలు శక్తివంచ న లేకుండా కృషి చేయనున్నాయి. అయితే కొన్ని గ్రామాల్లో అనుహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి. పలు వురు అభ్యర్థులు సొంత పార్టీ నుంచే పోటీ ఎదుర్కోవా ల్సి వస్తోంది. మరి కొన్ని పంచాయతీల్లో మిగతా పార్టీల నుంచి అభ్యర్థులు పోటీలో లేనప్పటికీ కేవలం తమ పా ర్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతు ండటంతో వారిని సముదాయించేందుకు పార్టీ ముఖ్యనే తలు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

జనసేన కవాతు చరిత్రలో నిలిచిపోతుంది

- నన్ను ఒకే ప్రాంతానికి పరిమితం చేయాలని చూస్తున్నారు
- కులాల పేరుతో జరిగే గొడవల్లో కొన్ని కుటుంబాలు బాగుపడతాయి
- ఈ తరహా గొడవలతో కులాలు, సమాజం నష్టపోతాయి
- వ్యక్తిగతంగా, కులాల పరంగా విమర్శలు తగదు
- రాజకీయాల్లో రాణించాలంటే ఓపిక, సహనం అవసరం
- విజయనగరం జిల్లాను రెండు కుటుంబాలు తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి
- అనంతపురం జిల్లాలో కరవు వల్ల వలస పోతున్నారు
- కళకళలాడే విజయనగరం నుంచి ఎందుకు వలసలు?
- జిల్లాలోని ఆధిపత్య రాజకీయాలే ఈ పరిస్థితికి కారణం
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



అనంతపురం,సూర్యబ్యూరో: తనను ఒకే ప్రాంతానికి పరిమితం చేయాలని చూస్తున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో ఇటీవల నిర్వహించిన జనసేన కవాత చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తెలిపారు. అనంతపురం జిల్లా నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సందర్భంగా పవన్ మాట్లాడుతూ అందరికీ అనంత పేరు చెప్పగానే ఫ్యాక్షన్ గుర్తుకొస్తుందని, తనకు మాత్రం తరిమెల నాగిరెడ్డి గుర్తొస్తారని పవన్ అన్నారు. జిల్లాలో కరవును ఒక్కరోజులో పరిష్కరించలేమని, వ్యవస్థను మార్చాలనే ఉద్దేశంతో పార్టీ పెట్టానని పవన్ అన్నారు. 2019తో క్లిపి తనకు మూడు ఎన్నికల అనుభవం ఉందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చెప్పారు. ఇద్దరు వ్యక్తులు జిల్లాని గుప్పెట్లో పెట్టుకున్నారని, టీడీపీ నేత అశోక్‌గజపతిరాజు విజయానికి కృషి చేస్తే చివరికి పవన్‌కల్యాణ్ ఎవరో తెలియదు అన్నారని విమర్శించారు. తనను అన్ని కులాలు, మతాల వారు ఇష్టపడతారని, విమర్శలు చేసేప్పుడు కులాల ప్రస్తావన రావొద్దని పవన్ సూచించారు. టీడీపీ, వైసీపీకి విజయం సాధిస్తామన్న నమ్మకం లేదని, 175 స్థానాల్లో పోటీ చేస్తుందని పవన్‌కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. ఇటీవల పవన్‌కల్యాణ్ ఎవరో తనకు తెలియదని అశోక్ గజపతిరాజు అన్నారు. "సినిమా నటుడు అంటున్నారు.. నేను సినిమాలు చూసి చాలాకాలమైంది" అనిఅశోక్‌గజపతిరాజు వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీలకు పవన్ కల్యాణ్ మద్దతు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పుడు పవన్‌కల్యాణ్ ఎవరో తనకు తెలియదని అశోక్ గజపతి అనడం సంచలనంగా మారింది సిద్ధాంత పరంగా కాకుండా వ్యక్తిగతంగా, కులాల పరంగా విమర్శలు చేయడం సరికాదని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.కులాల పేరుతో జరిగే గొడవల్లో కొన్ని కుటుంబాలు బాగుపడతాయని, ఈ గొడవల కారణంగా కులాలు,సమాజం నష్టపోతాయని అన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే నాయకులకు ఓపిక, సహనం అవసరమని, కొన్నిసార్లు అవమానాలు కూడా భరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని,కొత్తరక్తంరాజకీయాల్లోకివచ్చినప్పుడేమార్పుసాధ్యమవుత ందని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్ర, ముఖ్యంగా విజయనగరం జిల్లా వెనుకబాటుతనానికి స్థానిక నాయకులే కారణమని, కేవలం, రెండు కుటుంబాలు, ఇద్దరు వ్యక్తులు ఈ జిల్లాను తమ గుప్పిట్లో పెట్టుకున్నారని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు., గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయనగరంలో అశోక్ గజపతిరాజు తరపున తాను ప్రచారం చేస్తే, చివరకు పవన్ కల్యాణ్ ఎవరో తనకు తెలియదని ఆయన చేసిన వ్యాఖ్యలను పవన్ ప్రస్తావించారు. అందుకే, విజయనగరంలో సభ ఏర్పాటు చేసిన సందర్భంలో తనను తాను పరిచయం చేసుకున్నానని అన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలు లేక, పంటలు పండక కరవు వల్ల అక్కడి ప్రజలు వలస పోతున్నారని, మరి, పంటలతో కళకళలాడే విజయనగరం జిల్లా నుంచి ఎందుకు వలస పోతున్నారని ప్రశ్నించారు. జిల్లాలోని ఆధిపత్య రాజకీయాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న నమ్మకం టీడీపీ, వైసీపీలకు లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని, విజయం సాధిస్తామన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

నన్నే సస్పెండ్ చేస్తారా? మీ భరతం పడతా

- ఓటమికి ఉత్తమ్, కుంతియానే కారణం
- టికెట్లు అమ్ముకున్నా రంటూ ధ్వజం
- అలాంటి వాళ్లే సమీక్షించడం ఏంటీ
- పీసీసీ చీఫ్ నుంచి ఉత్తమ్‌ను తొలగించాలి
- సర్వే



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై పార్టీ సీనియర్‌నేత, కేంద్ర మాజీమంత్రి సర్వే సత్యనారాయణ ఘాటుగా స్పందించారు. తాను ఏఐసీసీ సభ్యుడినని, తనను సస్పండ్ చేసే అధికారం పీసీసీలో ఎవ్వరికీ లేదని తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. గతంతో కేంద్రమంత్రిగా వ్యవహరించానని, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీకి విధేయుడినని సర్వే అన్నారు. ఉత్తమ్, కుంతియా వల్లనే పార్టీ ఓడిపోయిందని, ఓటమికి కారణమైనవాళ్లే సమీక్ష చేయడ మేంటని ప్రశ్నించానని ఆయన పేర్కొన్నారు. అసలు కాంగ్రెస్ అధిష్టానం వీరికి సమీక్ష చెయ్యమని చెప్పలేదని, ఎన్నికల్లో పోటీ చెయ్యని వాళ్లు సమీక్ష సమావేశంలో ఉండటమేంటని ఆయన ప్రశ్నించారు. కొందరు కావాలనే తనపైకి రౌడీ ముకలను ఎగదోశారని, అందుకే వారికి గట్టిగా సమాధానం చెప్పానని సర్వే వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ్, కుంతియాలు టికెట్లు అమ్ముకున్నారని, టీఆర్ఎస్‌కు వారు కోవర్టులుగా పనిచేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని, రెండు రోజుల్లో వాటితో అధిష్టానం వద్ద ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నన్ను పార్టీ నుంచి సస్పండ్ చేసినవారిని విడిచిపెట్టేదిలేదని, వారి భరతం పడతానని, పదవులన్నీ ఊడపీకిస్తానని సర్వే హెచ్చరించారు. ఉత్తమ్, కుంతియాల వల్ల తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవదని అన్నారు. వాళ్ల అసమర్థతను ప్రశ్నిస్తే దాడులు చేయించడానికి గాంధీభవన్‌లో రౌడీలను పెట్టుకున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణాలు చెబుతుంటే మహేశ్ గౌడ్, బొల్లి కిషన్‌లతో ఉత్తమ్ తనపై దాడి చేయించినట్టు ఆరోపించారు. పార్టీలో కొందరు రౌడీ మూకలు ఉన్నారని.. ఒకరిద్దరు దద్దమ్మలు తనపై దాడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పార్టీ గెలుపుకు సలహాలు ఇస్తుంటే.. ఇది నచ్చనివారు తనపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. టీకాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో సోమవారం మరిన్ని వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. అర్హత లేని ఉత్తమ్‌కు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారని ఆయనను పదవి నుంచి వెంటనే తొలగించాలని అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.

ఓటరు ఆలోచన మారింది పార్టీ థింకింగ్ కూడా మారాలి : కాంగ్రెస్ నేత రాజనరసింహ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ లైన్ ఆఫ్ థింకింగ్ మార్చుకోవాలని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అభిప్రాయపడ్డారు. ఓటర్ల ఆలోచన విధానం పూర్తిగా మారిపోయిందని, దానికి అనుగుణంగా పార్టీ తీరు కూడా మారాలని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభావంపై గాంధీభవన్‌లో సమీక్షా సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. సమావేశంలో దామోదర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఓటమికి ప్రధానంగా మూడు, నాలుగు కారణాలున్నాయని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగంతో పాటు ఎన్నికల సంఘం తీరుపై అనేక అనుమానాలున్నాయని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం ఎక్కువగా ఉందని, ఈసీ నిర్ణయాలు కూడా టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకుపోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ప్రజాసమస్యలపై పోరాటం చేయ్యలేక పోయ్యామని దామోదర తెలియజేశారు. అభివృద్ధికి ఓట్లకు సంబంధంలేదని, చివరి ఇరవై రోజులు ఏం చేశామన్నదే ముఖ్యమన్నారు.

సీఎల్పీ నేతగా అవకాశం ఇవ్వాలి: జగ్గారెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సీఎల్పీ నేతగా అవకాశం ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కుంతియా, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరానని కాంగ్రెస్ ఎమెల్యే జగ్గారెడ్డి తెలిపారు. టీడీపీ పొత్తు వల్ల వైసీపీ శ్రేణులు.. టీఆర్ఎస్‌కి ఓటేశారని చెప్పారు. పొత్తుల వల్ల నష్టం జరుగలేదన్నారు. పొత్తులపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులు ఉండాల్సిందేనని జగ్గారెడ్డి తేల్చిచెప్పారు. లోక్‌సభ అభ్యర్థులను ఫిబ్రవరిలోనే ప్రకటించాలని, మెదక్ టికెట్ తన భార్య నిర్మలకు ఇస్తే గెలిపించుకుని వస్తానని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

సీఎం కేసీఆర్..పునరాలోచించాలి: రాజాసింగ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యేకు బాధ్యతలు అప్పగించడాన్ని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తప్పుబట్టారు. మజ్లిస్ ఎమ్మెల్యే ప్రొటెం స్పీకర్‌గా ఉన్న సమయంలో తాను అసెంబ్లీకి వెళ్లేది లేదని ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని సూచించారు. సీఎం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే తెలంగాణకు ఎంతో మంచిదన్నారు. హిందువులను అవమానించి, వందేమాతరం పలకని, భారత్ మాతాకీ జై అనని వాళ్ల పార్టీ ఎమ్మెల్యే, ప్రొటెం స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించడంపై రాజాసింగ్ మండిపడ్డారు. సీఎం కేసీఆర్ తన నిర్ణయాన్ని తను తీసుకున్నారు.. ఇప్పుడు నా నిర్ణయాన్ని నేను తీసుకున్నాను అన్నారు. రాజ్యాంగ నిపుణులతో మాట్లాడి తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని రాజాసింగ్ తెలియజేసారు.

పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటుదాం
మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పంచాయతీ ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం సాధించేలా చూడాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ ఉన్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కొనసాగు తున్నదని, ఆ బాధ్యత తాను తీసుకుంటానని ఆయనపేర్కొన్నారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో నిర్వహించిన టీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ తోడ్పాటు అందించారని, పంచాయతీ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటేలా చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. గోదావరి జలాలను ప్రజలకు అందించే ఉద్దేశంతో సీతారామ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.

పార్లమెంట్ సాక్షిగా చాటుతాం : ఉమ్మారెడ్డి



గుంటూరు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపహాస్యం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విమర్శించారు. చంద్రబాబుకు చట్టాల మీద నమ్మకం లేదని, ఆయనకు దమ్ము, ధైర్యం లేకనే వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసులో ఎన్ఐఏకు సహకరించడం లేదని మండిపడ్డారు. సోమవారం ఢిల్లీ వెళ్తున్నామని, అవినీతి చక్రవర్తి చంద్రబాబు పాల్పడిన రూ.ఆరు లక్షల 17వేల కోట్ల అవినీతి చిట్టాను పార్లమెంట్ సాక్షిగా వివరిస్తామని ఉమ్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. దర్యాప్తు కోసం ఎన్ఐఏ రంగంలోకి దిగగానే టీడీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగపరంగా ఉన్న ఏజెన్సీలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ, నిన్న (శనివారం) విశాఖపట్నం వచ్చిన ఎన్ఐఏ అధికారుల బృందానికి పోలీసులు సహరించకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో సీబీఐ, ఈడీ దర్యాప్తు సంస్థలను చంద్రబాబు అడుగుపెట్టనివ్వడం లేదని, కానీ, టీడీపీ నేతలు కిడారి సర్వేశ్వర్‌రావు, సోమ హత్య కేసులో మాత్రం ఎన్ఐఏ విచార జరపాలని చంద్రబాబు కోరుతున్నారని, ప్రభుత్వం వైఖరిని వైసీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

హోదా ఇచ్చే శక్తి జాతీయ పార్టీకే ఉంది



అనంతపురం, మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదా ఇచ్చే శక్తి ఒక్క జాతీయ పార్టీకే ఉందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘు వీరారెడ్డి చెప్పారు. కులాలను, మతాలను వాడుకునే రాజకీయ పార్టీలను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. మతాలను వాడుకో వడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. కోర్టులు కూడా సంయమనం పాటించాలని సూచించారు. దేవుడి ముందు వివాదాలు సృష్టించడం సరికాదని ఆయన హితవుపలికారు. హోదా ఎవరిస్తే వారికే మద్దతని ప్రతిపక్ష నేత జగన్ అనడం హాస్యాస్పదమన్నారు. అధికారం కోసం పాదయాత్రలు చేస్తే గుణపాఠం తప్పదని, అసెంబ్లీకి వెళ్తే ఎమ్మెల్యేలను కొంటారని జగన్ భయమని ఎన్.రఘువీరారెడ్డి ఎద్దేవాచేశారు.



7లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు

- రైతుల ఖాతాలోకి నేరుగా రూ.6291 కోట్ల చెల్లింపులు
- జిల్లా మేనేజర్ల సమీక్షా సమావేశంలో కమిషనర్ అకున్ సబర్వాల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈ ఏడాది ఖరీఫ్‌లో అంచనాలకు మించి తెలంగాణ చరిత్రలోనే అత్యధికంగా 7.25లక్షల మంది రైతుల నుంచి 37లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇందుకు సంబంధించి రూ.6,291 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ తెలిపారు. రానున్న రోజుల్లో కూడా తెలంగాణలో భారీ ఎత్తున ధాన్యం దిగుబడి అవుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కనీస మద్దతు ధర చెల్లింపులో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా ఇప్పటి నుండి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిల్లర్ల నుంచి సీఎంఆర్(కస్టం మిల్లింగ్ రైస్)ను త్వరితగతిన తీసుకోవాలని సూచించారు. ఆదివారం పౌరసరఫరాల భవన్‌లో సంస్థ జిల్లా మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లకు చెల్లించే బకాయిలు, ముఖ్యంగా మిల్లింగ్ ఛార్జీల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే బియ్యం (సీఎంఆర్) ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అధికారులు ఎవరైనా తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. సంస్థలో కింది నుంచి పై వరకు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మరింత సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. గోదాముల్లో నిరుపయోగంగా ఉన్న సరుకులను తక్షణమే టెండర్ ద్వారా విక్రయించాలని తెలిపారు. అలాగే బియ్యం నిల్వల కోసం తీసుకునే గోదాముల లీజ్ ధరల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కమిషనర్ అకున్ సబర్వాల్ తెలిపారు.

సిట్టింగ్‌లకే టీఆర్ఎస్ ఎంపీ టికెట్లు

- కరీంనగర్ నుంచి ఇప్పటికే వినోద్‌కు ఖరారు
- చేవెళ్ల,మల్కాజ్‌గిరి, పెద్దపల్లి నుంచి పోటీచేసేదెవరు?
- లోక్‌సభకు పోటీ చేసేందుకు గుత్తా విముఖత
- మెదక్, నల్గొండ నుంచి కేసీఆర్ పోటీ చేసే ఛాన్స్?!

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్నా పార్లమెంట్ ఎన్నికల్లో 16 స్థానాలు గెల్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న టీఆర్ఎస్ నాయకత్వం, అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 90 శాతానికిపైగా సిట్టింగ్‌లకు అవకాశాన్నిచ్చినట్లుగానే, లోక్‌సభ ఎన్నికల్లోను అదే ఫార్మూలాను పాటించనున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్‌ల్లో ఇద్దరు ఎంపీలు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీ తరుపున గెలిచి అనంతరం టీఆర్ఎస్‌లో చేరిన నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఈసారి పోటీకి నిరాసక్తత చూపుతున్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపు సిట్టింగ్‌లతోపాటు కొత్తగా నలుగురికి ఎంపీలుగా పోటీచేసే అవకాశం దక్కనుంది. ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లోక్‌సభ బరిలోకి దిగుతారన్న ఊహగహానాలు వినిపిస్తున్నాయి. ఆయన ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నదానిపై స్పష్టత లేకపోయినా, తొలుత కరీంనగర్ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కరీంనగర్ లోక్‌సభ స్థానానికి సిట్టింగ్ ఎంపీ వినోద్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని, టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల ప్రకటించడంతో, తాజాగా మెదక్ లోక్ సభ స్థానం నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని చర్చ జరుగుతుండగా, నల్లగొండ నుంచి బరిలోకి దిగే అవకాశాలు లేకపోలేదన్న ఊహగహానాలు వినిపిస్తున్నాయి.



సక్సెస్ ఫార్మూలాకు ఓకే: లోక్‌సభ ఎన్నికల్లోనూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనుసరించిన ఫార్మూలానే అనుసరించాలని టీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్‌లకే దాదాపుగా టికెట్లు ఖరారు చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పెద్దపల్లి, మల్కాజిగిరి, చేవెళ్లలో అభ్యర్థుల ఎంపిక పార్టీ నాయకత్వానికి క్లిష్టతరంగా మారనుందని అంటున్నారు. మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాల నుంచి పోటీ చేసేందుకు పార్టీ నేతలు పలువురు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఇక పెద్దపల్లి రిజర్వుడ్ స్థానం నుంచి కేసీఆర్ ఎవరికి అవకాశాన్ని కల్పిస్తారన్నది ఆసక్తిగా మారింది. పెద్దపల్లి ఎంపీగా ఉన్న బాల్క సుమన్ విజ్ఞప్తి మేరకు ఆయనకు చెన్నూరు అసెంబ్లీ టికెట్ కేటాయించగా, అక్కడ నుంచి ఆయన విజయం సాధించారు. దీంతో ఈసారి పెద్దపల్లి ఎంపీ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి ఎవర్ని పార్టీ నాయకత్వం బరిలోకి దించనుందనేది కూడా హాట్‌టాఫిక్‌గా మారింది. మల్కాజ్‌గిరి ఎంపీగా టీడీపీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరిన మల్లారెడ్డి, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ టీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. దీంతో ఈస్థానం నుంచి పోటీ చేసేందుకు పార్టీకి చెందిన పలువురు అగ్రనేతలు ఆసక్తి కనబరుస్తున్నారు. చేవెళ్ల స్థానం నుంచి ఎవర్ని బరిలోకి దించనున్నారన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఈస్థానం నుంచి మాజీమంత్రి మహేందర్‌రెడ్డిని బరిలోకి దించే అవకాశాలు లేకపోలేదన్న ప్రచారం పార్టీ వర్గాల్లో కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో 88 స్థానాల్లో టీఆర్ఎస్ విజయం సాధించడంతో, రాష్ట్రంలోని 14 పార్లమెంట్ స్థానాల్లో ఆ పార్టీకి సానుకూల వాతావరణం ఉన్నట్లు స్పష్టమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాల్లో కచ్చితంగా గెలిచే అవకాశాలున్నాయని టీఆర్ఎస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక రెండు స్థానాల్లో కొంత ఓటింగ్ శాతం తగ్గినా కూడా ఆ రెండు స్థానాల్లోను తామే గెలుస్తామన్న ధీమాను టీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

కస్తూర్బా గాంధీ వసతి గృహంలో 67 మంది విద్యార్థినులకు అస్వస్థత



చేవెళ్ల, మేజర్‌న్యూస్: కస్తూర్బాగాంధీ వసతి గృహంలో 67 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులకు ఆదివారం ఉదయం కడుపునొప్పి, వాంతులు మొదలయ్యాయి. విషయం గమనించిన ఉపాధ్యాయులు వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వసతి గృహం నిర్వాహకులు శనివారం రాత్రి విద్యార్థినులకు ఫ్రూట్ సలాడ్‌ను ఇచ్చారని, అది తాగిన కారణంగానే వారు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. 20 మంది విద్యార్థినులకు తీవ్రమైన విరేచనాలు కావడంతో వారిని మెరుగైన చికిత్స అందించడం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. మిగతా విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు.

ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు ఫుడ్ పాయిజనే కారణం కావొచ్చని, ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని చేవెళ్ల సీఐ గురవయ్య గౌడ్ తెలిపారు. ఈ వసతి గృహంలో మొత్తం 200 మంది విద్యార్థులు ఉంటున్నారు.

పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే అనుకూలం



- కేంద్రంపై కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు
- నరేంద్ర మోడీ ప్రభుత్వం నీతి, నిజాయతీలతో కొనసాగుతోంది
- అన్ని రాష్ట్రాలకు సహకరిస్తూ ముందుకు సాగుతోంది
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అధిక నిధులను మంజూరు చేస్తోంది
- నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వంపై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలు సత్యదూరమని మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం నీతి, నిజాయితీలతో కొనసాగుతుందని తెలిపారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో కలిసి మోదీ ముందుకు సాగుతున్నారన్నారు. బీజేపీయేతర ప్రభుత్వాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని కేంద్రంపై అహంకార పూరిత దోరణిలో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉంటాయని గ్రహించే మోదీ ప్రభుత్వంపై నింద వేయడం ద్వారా ఓటర్లను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వానికి పైసా ఇవ్వలేదనడం సరికాదని, రెండు లక్షల కోట్లను అనేక గ్రాంట్ల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. 11 సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల విద్యుత్ సరఫరాకు ఇతర, దక్షిణ పవర్‌గ్రిడ్లను అనుసంధానం చేయడానికి, యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు రూ. 50 వేల కోట్లను కేటాయించిందని స్పష్టం చేశారు. ఎన్టీపీసీ 4వేల మెగావాట్లు, మహబూబ్‌నగర్ లో వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో 24 గంటల కరెంట్.. కేంద్ర ప్రభుత్వ పుణ్యమేనన్నారు. రాష్ట్రంలో 2400 కిలోమీటర్లు జాతీయ రహదారులను 5600 కిలోమీటర్లకు కేంద్రం పెంచిందని, దీని కోసం రూ.60వేల కోట్లను ఖర్చు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఎయిమ్స్ ను ప్రకటించామని, రామగుండంలో ఎరువుల పరిశ్రమను తిరిగి తెరిపిస్తున్నామన్నారు. వరంగల్‌లో టెక్స్‌టైల్స్ పార్క్, కరీంనగర్–నిజామాబాద్ రైల్వే లైన్ లను పూర్తి చేసింది కేంద్రం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి 2.10 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్ల ప్రధాని సడక్ యోజన కింద రూ. 1700కోట్ల నిధులు వెనక్కి పోయె పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను మంజూరు చేయకపోవడం వల్లే కేంద్రం నుంచి రెండు వేల కోట్లు రాకుండా పోయాయన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్రం సిద్దంగా ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకుంటోందన్నారు. కేంద్రం నుంచి అత్యధిక నిధులను సాధించింది రాష్ట్ర ప్రభుత్వమేనని, రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన నిధులు, ప్రాజెక్టులు.. పథకాల పై ఈ బుక్‌ను ప్రింట్ చేసి గ్రామ గ్రామాన పంపిణీ చేస్తామన్నారు. శబరిమల విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని, సుప్రీంకోర్టు తీర్పును ఎవరూ వ్యతిరేకించడం లేదన్నారు. ప్రభుత్వమే బలవంతంగా ఇద్దరు మహిళలను ఆలయంలోకి పంపిందని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు ప్రభుత్వానికి ఎదురుదెబ్బలు తప్పవని హెచ్చరించారు. కమ్యూనిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడానికే శబరిమలలో హింసను ప్రేరేపిస్తున్నారని దత్తన్న ఆరోపించారు.

దేశంలో రాజకీయం, ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్నాయి



అమరావతి,సూర్యబ్యూరో: దేశంలో రాజకీయం, ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్నాయని లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదని, రాజకీయ ప్రయోజనాలు తప్ప పార్టీలకు ప్రజాప్రయోజనాలు పట్టడం లేదని విమర్శించారు. ప్రపంచంలోని 49 దేశాలతో పోలిస్తే, భారతదేశం చివరి 5 స్థానాల్లో ఒకటిగా ఉందని, మనకున్న అవకాశాలతో పోల్చుకుంటే మొదటి ఐదు స్థానాల్లో మన దేశం ఉండాలని అన్నారు. అవినీతి విపరీతంగా పెరిగిందని, లంచం లేకుండా ఒక్కపనీ అవ్వడం లేదని జేపీ విమర్శించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో పౌరసేవల చట్టం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే రాజకీయం కావాలని ఆకాంక్షించారు. నిజమైన ఫెడరలిజం దేశంలో రావాలని, ఫ్యూడల్ వ్యవస్థ నాశనం కావాలని కోరారు.

ఇకేబాణ సంస్థ కృషి అభినందనీయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అరుదైన పుష్పాలతో కళాకృతులను రూపొందించి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన ఇకేబాణ సంస్థ హైదరాబాద్ చాప్టర్‌ను తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం అభినందించారు. ఆదివారం ఇకేబాణ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఈ సంస్థకు ఎన్నో చాప్టర్ లు ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో ఈ సంస్థ సభ్యులు పాల్గొన్నారని వెల్లడించారు. ఇకేబాణ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం పుష్పాలను అందంగా అలంకరించి ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తుంటారని, అలాగే మన బతుకమ్మను కూడా పూలను అలంకరించి వేడుకలు నిర్వహించటం మన తెలంగాణ సాంస్కృతికి దగ్గరి సంబంధం ఉందని చెప్పారు. బతుకమ్మ పండుగను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుని వెళ్లడానికి ఇకేబాణ ఇంటర్నేషనల్ సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. ఈ లాంటి ఎగ్జిబిషన్ ఏర్పాటు వల్ల రాష్ట్రానికి గణనీయంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు అవకాశం ఉంటుందని బుర్రా వెంకటేశం తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులతో లాభం ఉండదు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులతో లాభం ఉండదని కాంగ్రెస్ నేత డీకే అరుణ చెప్పారు. ఆదివారంనాడు గండిపేటలోని తన ఫాంహౌజ్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై సమీక్షించుకునేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డీకే అరుణ ఆపార్టీ నేతలతో సమావేశమైయ్యారు. ఈ సమావేశాంలో భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డితో సహా పలువురు కీలక నేతలు హాజరైయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఎన్నికల్లో టీడీపీతో పొత్తు కేవలం కొన్ని జిల్లాల్లోనే ప్రభావం చూపిందని అన్నారు. అన్ని జిల్లాల్లో పొత్తు ఉపయోగం ఉండదని తాము ముందు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని ఆమె వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు పెట్టుకోకపోవడమే మంచిదని అభిప్రాయపడ్డారు. తాను లోక్‌సభకు పోటీచేసే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని అరుణ తెలిపారు. ఓడిపోవడానికి అనేక కారణాల్లో పొత్తు కూడా ప్రధానమన్నారు. టీఆర్ఎస్ ఒక్కొక్క నేతను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్‌ను ఓడించిందని, పాలమూరులో ఓటమిపై అనేక అనుమనాలున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, రాజగోపాల్ రెడ్డి, హరిప్రియానాయక్, హర్షవర్ధన్‌రెడ్డి, జానారెడ్డి, దామోదర రాజనరసింహ, సునీతా లక్ష్మారెడ్డి పొన్నాల తదితరులు హాజరైయ్యారు.

ఒకే గొడుగు కిందకు పలు మంత్రిత్వశాఖలు

- ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన సీఎం కేసీఆర్
- గత ప్రభుత్వ హయాంలో పలు శాఖల పునరేకీకరణ
- భావసారూప్యత కలిగిన శాఖలన్నీ ఒకే మంత్రికి అప్పగింత
- పరిమిత వనరుల సద్వినియోగానికే ఈ నిర్ణయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన శాఖల పునరేకీకరణను ఈసారి మరింత ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. ఇప్పటికే పాఠశాల, సాంకేతిక, ఉన్నత విద్యలను ఒకేచోటికి తెచ్చి వాటి బాధ్యతలను ఒకే మంత్రికి, ఒకే ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అప్పగించిన ఆయన, తాజాగా మరిన్ని శాఖలను ఒకే గోడుగు తీసుకువచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. వ్యవసాయం, ఉద్యానం, సహకారం, మార్కెటింగ్, సెరికల్చర్, పశుసం వర్ధక, పాడి, మత్స్య శాఖలు సారూప్య శాఖలే అయినా, గత ప్రభుత్వాల హయాంలో అన్నీ వేర్వేరుగానే ఉండేవి. సచివాలయ స్థాయిలో ప్రతి శాఖకూ విడివిడిగా కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఉండేవారు. వీటిలో కొన్ని శాఖల్లోని సిబ్బందికి పెద్దగా పని లేకపోవడం.. కొన్ని శాఖల్లోని సిబ్బందికి క్షణం తీరిక లేని పనులు ఉండడం జరిగేది. దీనికితోడు, సచివాలయ స్థాయిలో 32 శాఖలున్నాయి. ఇప్పుడు ఈ సారూప్య శాఖలన్నిటినీ విలీనం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. తద్వారా, గతంలో ముగ్గురు మంత్రులు నిర్వర్తించిన బాధ్యతలను ఇకపై ఒక్క మంత్రికే అప్పగించనున్నారు. అలాగే, పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్యం, ప్రభుత్వ రంగ సంస్థలు విడివిడిగా ఉన్నాయి. ఇక ముందు ఈ మూడు శాఖలూ ఒకే గూటికి చేరే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ పర్యాటక శాఖకు ఒక మంత్రి, యువజన సర్వీసులకు మరో మంత్రి ఉంగా, ఈసారి కేబినెట్‌లో ఒక్కరే ఉండనున్నారు. ఈ ప్రక్రియతో సారూప్య శాఖల మధ్య సమన్వయం మెరుగుపడటం తోపాటు వాటి బాధ్యతలు చూసే ఐఏఎస్ కొరత తీరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ చిన్న రాష్ట్రం కావడంతో ముఖ్య మంత్రితో కలిపి మంత్రివర్గంలో 18కి మించి ఉండడానికి వీల్లేదు. దీనికితోడు, ఐఏఎస్ సంఖ్య కూడా పరిమితమే. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ పాలనను ముం దుకు తీసుకెళ్లాలంటే శాఖల పునరేకీకరణే మార్గమని కేసీఆర్ భావిస్తున్నారు.

మళ్లీ పార్లమెంటరీ సెక్రటరీల నియామకం : ఈసారి పార్లమెంటరీ సెక్రటరీల నియామకం చేపట్టాలని సీఎం కేసీఆర్ యోచిస్తు న్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ప్రక్రియను ఈసారి ముందు కు తీసుకెళ్లాలని సంకల్పించారు. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌తోపాటు వివిధ రాష్ట్రాల్లో పార్లమెంటరీ కార్యదర్శులు వ్యవస్థ కొనసాగుతోందని, ఏ చట్టం ప్రకారం వారి ఎంపిక చేశారో సమాచారం సేకరించి, అధ్యయనం చేసి, దాని ప్రకారం రాష్ట్రంలో పార్లమెంట్ కార్యదర్శులను నియమించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మరో పోరుకు సిద్ధం

- 17న సహకార నోటిఫికేషన్
- ఫిబ్రవరి రెండో వారంలో పీఏసీఎస్ ఎన్నికలు
- అదే నెల 25 కల్లా డీసీసీబీ, టెస్కాబ్ ఎన్నికలు పూర్తి
- మొత్తం ప్యాక్స్ ఓటర్లు 20 లక్షల మంది



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం మరో ఎన్నికల పోరుకు సర్వం సిద్ధం చేస్తున్నది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సీఏసీఎస్) ఎన్నికలకు ఈ నెల 17న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు రాష్ట్ర సహకారశాఖ రంగం సిద్ధం చేసింది. పంచాయతీ ఎన్నికలు ముగియగానే ఫిబ్రవరి రెండో వారంలో ఒకే రోజున 906 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. అదే రోజున ఓట్ల లెక్కింపు కూడా చేపట్టి గెలుపొందిన కమిటీని ప్రకటించనున్నారు. ఆ వెంటనే తొమ్మిది డీసీసీబీలు, తొమ్మిది జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలతోపాటు టెస్కాబ్‌ల ఎన్నికలు పూర్తి చేయనున్నారు. ఈ ప్రక్రియంతా ఫిబ్రవరి 25కల్లా ముగించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకంటే ముందే ఎన్నికల ప్రక్రియ ముగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ముమ్మరం చేసింది. ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా కూడా తుది దశకు చేరుకుంది. రెండు జిల్లాలు మినహా మిగతా జిల్లాల నుంచి ఓటర్ల జాబితా ఎన్నికల అథారిటీకి అందింది. ఇందులో మొత్తం 18 లక్షల మందికిపైగా ఓటర్లు ఉన్నారు. మిగిలిన రెండు జిల్లాల నుంచి కూడా జాబితా వస్తే మొత్తం ఓటర్ల సంఖ్య 20 లక్షలకు చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు. సహకార సంఘంలో ఏడాది, అంతకంటే ఎక్కువ కాలం మెంబర్‌గా కొనసాగిన వారినే ఓటరుగా గుర్తించనున్నారు. పూర్తిస్థాయిలో అన్ని జిల్లాల నుంచి ఓటర్ల జాబితా రాష్ట్ర సహకారశాఖ రిజిస్ట్రార్ ఆమోదానికి పంపాల్సి ఉంటుంది. వాటన్నింటిపై రాష్ట్రస్థాయిలో సహకారశాఖ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించనుంది. ఆ తరువాత తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. రాష్ట్రంలో ఉన్న పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌చార్జీలు పాలక వర్గాలుగా కొనసాగుతున్నారు. వాస్తవానికి గతేడాది జనవరిలో కొన్ని, ఫిబ్రవరిలో కొన్ని పీఏసీఎస్‌లకు పదవీకాలం ముగిసింది. దీంతో ఫిబ్రవరి రెండోవారంలో ఎన్నిక లను నిర్వహించే సమయానికి పర్సన్ ఇన్‌చార్జీల పాలనకు సరిగ్గా ఏడాది పూర్తవుతుంది. మరోవైపు ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వ్యయాన్ని రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ నుంచి ఇవ్వనున్నారు. గతంలో ఎన్నికల అధికారి ప్రతిపాదనలు సమర్పించి సొసైటీ నుంచే ఖర్చు చేసే విధానం ఉండేది. అయితే అందులో లోటుపాట్లు, అవినీతి చోటుచేసుకుంటున్నందున ఇటీవల ఎన్నికల నిబంధనల్లో భాగంగా ఈ మేరకు సవరణ తీసుకువచ్చారు. 50 మంది కంటే తక్కువ ఓటర్లు ఉన్న సొసైటీలకు చేతులెత్తే పద్ధతిలో ఎన్నికలు నిర్వహించను న్నారు. అందులో భాగంగా భద్రాచలం పీఏసీఎస్‌కు చేతులెత్తే విధానంలోనే ఎన్నిక నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు : పీఏసీఎస్ ఎన్నికలకు 12 వేల బూత్‌లను ఏర్పాటు చేస్తున్నారు. బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం దాదావు 40 వేల మంది సిబ్బందిని వినియోగించనున్నారు. వివిధ శాఖల ఉద్యోగులు పీఏసీఎస్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్నారు.

CORRIGENDUM

Muthoot Finance
Muthoot Finance Ltd.
Gold Auction Notice

Registered Office: 2nd Floor,Muthoot Chambers, Banerji Road, Kochi - 682 018, Kerala, India., CIN:L65910KL1997PLC011300. Ph: +91484 2396478.2394712, Fax:+91 4842396506, mails@muthootgroup.com, www.muthootfinance.com

క్రింద తెలిపిన ముథూట్ ఫైనాన్స్ బ్రాంచిలలో, కొన్ని సాంకేతిక కారణాల వల్ల గోల్డ్ వేలం జరుగు తేదిలను తరువాతి తేదీలకు మార్చడం జరిగినది. మార్చబడిన తేదీలు మరియు వేలం జరుగు ప్రదేశములు క్రింద తెలుపబడ్డాయి.

ముందు తెలిపిన వేలం తేది :16.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :25.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, #9-3-139 First Floor Medak Road Near Rythu Bazar, Siddipet - Rythu Bazar, Medak, Telangana-502103 (Siddipet Taluk)
ముందు తెలిపిన వేలం తేది :19.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :28.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 3-8-102, 1St Floor Adj. Rtc Bus Stand Nh 9, Sadasivpet -(Ap), Medak, Telangana-502291 (Sadasivpet Taluk)
ముందు తెలిపిన వేలం తేది :21.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :01.03.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Bldg No: 2-1-9/1-8, 1St Floor, Central Mall,Zaheerabad-(Ap), Medak, Telangana-502220 (Zaheerabad Taluk)
ముందు తెలిపిన వేలం తేది :16.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :25.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Bldg.No: 3-9-124 & 125, Opp:Gangineni Theatre Autonagar, Ph No 08452-222699, Medak - Auto Nagar, Medak, Telangana-502110 (Medak Taluk)
ముందు తెలిపిన వేలం తేది :18.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :27.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, D.No-2-3-142, First Floor, Narayankhed - (Ap), Medak, Telangana-502286 (Narayankhed Taluk)
ముందు తెలిపిన వేలం తేది :18.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :27.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Door No. 5-65, Oppt: Police Station,Main Road Toopran, Toopran - (Ap), Medak, Telangana-502334 (Toopran Taluk)
ముందు తెలిపిన వేలం తేది :17.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :26.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, H.No 8-59 To 8-59/3 1St Floor, Bhagat Singh Road, Jogipet - (Ap), Medak, Telangana-502270 (Andole Taluk)
ముందు తెలిపిన వేలం తేది :08.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :16.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, H.No:1-10-199 &1-10-201 Near Apsrtc Bus Stand Metpally, Metpally-(Ap), Karim Nagar, Telangana-505301 (Metpally Taluk)
ముందు తెలిపిన వేలం తేది :17.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :26.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Ltdbuilding No.1, First Floor, Near Hanuman Temple, Mainroad, Narsapur, Medak Dist-502313,Narsapur -(Ap), Medak, Telangana-502313 (Narsapur Taluk)
ముందు తెలిపిన వేలం తేది :19.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :28.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Plot No.2, Nh9. 1St Floor, Adj. To Police Station, Pothireddypally X Road, Puthireddypalli-(Ap), Ranga Reddy, Telangana-502295 (Sangareddy Taluk)

For Muthoot Finance Ltd,
M/s. SSR & Co., Law Associates,
1-19-72/1/2,Rukminipuri Colony,
Behind Spencers, Ecil Post, Hyderabad – 62

Place : Nizambad
Date : 07-01-2019

CORRIGENDUM

Muthoot Finance
Muthoot Finance Ltd.
Gold Auction Notice

Registered Office: 2nd Floor,Muthoot Chambers, Banerji Road, Kochi - 682 018, Kerala, India., CIN:L65910KL1997PLC011300. Ph: +91484 2396478.2394712, Fax:+91 4842396506, mails@muthootgroup.com, www.muthootfinance.com

క్రింద తెలిపిన ముథూట్ ఫైనాన్స్ బ్రాంచిలలో, కొన్ని సాంకేతిక కారణాల వల్ల గోల్డ్ వేలం జరుగు తేదిలను తరువాతి తేదీలకు మార్చడం జరిగినది. మార్చబడిన తేదీలు మరియు వేలం జరుగు ప్రదేశములు క్రింద తెలుపబడ్డాయి.

ముందు తెలిపిన వేలం తేది :08.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :16.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, #3-11-482/1 Shiva Gnaga Colony Saroor Nagar Mandal, Hyderabad -Mansoorabad, Hyderabad Urban, Telangana-500074 (Hyderabad Taluk)
ముందు తెలిపిన వేలం తేది :11.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :20.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 1-10-197/4A 1St Floor Jawahar Nagar Colony Ashok Nagar X Roads, Hyderabad - Ashok Nagar, Hyderabad Urban, Telangana-500020 (Musheerabad Taluk)
ముందు తెలిపిన వేలం తేది :14.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :22.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 12-11-1558 Boudha Nagar Warasiguda, Warasiguda-Boudha Nagar, Hyderabad Urban, Telangana-500061 (Sithaphalmandi Taluk)
ముందు తెలిపిన వేలం తేది :16.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :25.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 1-80 First Floor Station Road, Medchal - (Ap), Ranga Reddy, Telangana-501401 (Medchal Taluk)
ముందు తెలిపిన వేలం తేది :07.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :15.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 1St Floor Survey No.199 Kanukula Yellareddy Complex Akbar Road Diamond Point, Hyderabad - Diamond Point, Hyderabad Urban, Telangana-500009 (Bowenpally Taluk)
ముందు తెలిపిన వేలం తేది :08.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :16.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 2/2/56-A B C & D Plotno.1A & 1, Amberpet, Hyderabad Urban, Telangana-500013 (Amberpet Taluk)
ముందు తెలిపిన వేలం తేది :15.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :23.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 3/10/52 First Floor Shivsakthi Comlextrimalgiri, Secunderabad-Trimulgherry, Ranga Reddy, Telangana-500015 (Trimulghery Taluk)
ముందు తెలిపిన వేలం తేది :10.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :19.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 4/188 First Floor Above Canara Bankgeetha Nagar, Hyderabad-Malkajgiri-Geetha Nagar, Ranga Reddy, Telangana-500047 (Malkajgiri Taluk)
ముందు తెలిపిన వేలం తేది :10.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :19.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, 5-12-315tFloor, Above More Super Market,Mangapuram Colony, Moula-Ali, 500040, Hyderabad-Moula Ali,Hyderabad Urban,Telangana-500040(Moulali Taluk)
ముందు తెలిపిన వేలం తేది :12.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :21.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Bldg No 50/A, Isnapur, Muthangi Village Patancheru (Man), Medak(Dist), Isnapur - X Road, Medak, Telangana-502300 (Patancheru Taluk)
ముందు తెలిపిన వేలం తేది :07.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :15.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Building No:1-10-171/1, 1St Floor, Bharathi Nagar, Temple Alwal, Secunderabad-Temple Alwal, Hyderabad Urban, Telangana-500010 (Alwal Taluk)
ముందు తెలిపిన వేలం తేది :17.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :26.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, D.No.16/18, Ground Floor, Adj.To Santhosh Theatre, Siddipet Road, Ramayampet-(Ap), Medak, Telangana-502101 (Ramayampet Taluk)
ముందు తెలిపిన వేలం తేది :16.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :25.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, D.No-10-7/2/2, Opp-St.Joseph Girls High School, Gajwel - (Ap), Medak, Telangana-502278 (Gajwel Taluk)
ముందు తెలిపిన వేలం తేది :09.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :18.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, H No 1-1-28/85/A Jaikishan Colony, Hyderabad-Kapara-Saketh Road, Ranga Reddy, Telangana-500062 (Kapra Taluk)
ముందు తెలిపిన వేలం తేది :18.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :27.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, P.No3415t Floor Annapurna Colny Mallapur, Hyderabad -Mallapur, Ranga Reddy, Telangana-500076 (Uppal Taluk)
ముందు తెలిపిన వేలం తేది :14.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :22.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం : Muthoot Finance Ltd, Plot No.2, Aoc Road, Laxmi Nagar, Picket, Secunderabad -Picket, Hyderabad Urban, Telangana-500026 (Secunderabad Taluk)
ముందు తెలిపిన వేలం తేది :09.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :18.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం :Muthoot Finance Ltd,Plot No: 55A,Dammaiguda,Keesara Mandal,Dammaiguda - (Te), Ranga Reddy, Telangana-500083 (Keesara Taluk)
ముందు తెలిపిన వేలం తేది :12.01.2019, 02.00 PM మార్చబడిన వేలం తేది :21.02.2019, 02.00 PM
వేలం జరుగు ప్రదేశం :Muthoot Finance Ltd, Ramachandrapuram Branch #23-35/11/C First Floor Ramachandra Reddy Nagar Colony Ramachandrapuram, Hyderabad-Ramachandrapuram, Medak, Telangana-502032 (Ramachandrapuram Taluk)
ముందు తెలిపిన వేలం తేది :15.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :23.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం :Muthoot Finance Ltd, Survey No- 217 & 218, Opp-Indian Bank, Chintal Sudharshan Reddy Nagar, Hyderabad Urban, Telangana-500054 (Quthbullapur Taluk)
ముందు తెలిపిన వేలం తేది :11.01.2019, 10.00 AM మార్చబడిన వేలం తేది :20.02.2019, 10.00 AM
వేలం జరుగు ప్రదేశం :Muthoot Finance Ltd, West Marredpally D.No:3-6-216&217, Shobana Estate, West Marredpally, Sec-Bad-26., Secunderabad - West Marredpally, Hyderabad Urban, Telangana-500026 (Marredpally Taluk)

For Muthoot Finance Ltd,
M/s. SSR & Co., Law Associates,
1-19-72/1/2,Rukminipuri Colony,
Behind Spencers, Ecil Post, Hyderabad – 62

Place : Secunderabad
Date : 07-01-2019

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 7, /జనవరి 2019
editpage@suryaa.com

వెలుతురు పిట్ట



కవి
మట్టిలో దాక్కున్న విత్తే
గుండె తడిసిందా
కొత్త మొక్కయి మొలుస్తాడు!
కవి
నివురు గప్పిన నిప్పే
ఎక్కడ కాలినా
ఇక్కడ చైతన్యమై విరుస్తాడు!
కవి
ఎక్కుపెట్టిన విల్లే
కష్ట జీవి కదనానికి
ఇరు వైపుల బాసటై నిలుస్తాడు!
కవి
అక్షర సైనికుడే
ఉక్కు పాదాల దాష్టీకానికి
అతనెప్పుడు విరుగుడే!

–కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

క్యాలరీలు కరగని క్యాలెండర్



ఏమీ తినకుండా గిర్రున తిరిగే తీరికలేని
క్యాలెండర్ క్యాలరీలు కరగటం లేదు.
ఎన్ని సంతోషాలు చూస్తుందో
ఎన్ని బాధలను భరించిందో
ఎన్ని అవమానాలను ,,
మరెన్నో పొగడ్తల ను
పొరమాలి చూసిందో ..
ఈ రంగుల కాగితం.
నేను అనుకొని విర్రవీగిన ఎందరి
పతనాలను తన తారీఖులలో
భద్రపరిచిందో.
మనదనుకొనే మంచితనవు
మానవత్వాలను
మౌన మునిలా ఎన్ని తిలకించినదో.
జాతి కీర్తి కిరీటాలను కనురెప్ప ఎత్తి ఎన్ని చేసిందో,
అభాగ్యుల ఆకలి కేకలు ఎన్నిటిని
కడుపులో దాచుకొన్నదో,
పండగలెన్నిటినో తీరిక లేకుండా జరుపుకుంటూ,
మన సెలవు దినాలలో కూడా
తాను సెలవుతీసుకోలేదు ఎందుకనో.
గుర్తొచ్చిన ప్రతి చిన్న విషయాన్ని
పదిలంగా తనపై దాచే మధ్య తరగతి
లెక్కల పట్టీలు,ఫోను నంబర్లు ఎన్నిటిని
దాచి పెట్టిందో ఈ కల్మషం ఎరుగని క్యాలెండర్.
అన్నీ మరచి కాల గమనాన్ని ముందుకు
నడిపే జగన్నాథ చక్రం ఈ క్యాలెండర్.

సింగంపల్లి శేష సాయి కుమార్, 8639635907

ఆడ శిశువును



అమ్మ కడుపులో నేను
ముద్దయినప్పుడు
ఎన్నో జన్మల వుణ్య
ఫలమనుకున్నాను

అమ్మ గర్భంలో వెచ్చని
ప్రేమ పంచినప్పుడు
ఎన్నో నోముల కలల
పంటనుకున్నాను

అమ్మ నవమాసాల నా
బరువు మోస్తున్నప్పుడు
విశ్వాన్ని గెలిచినంత
సంబరపడ్డాను.

నా రూపాన్ని మీరు చూడకుండానే
ఏ పాపం చేశానని నా గొంతులో
వడ్ల గింజ వేసి చంపుతున్నారు
నా మనస్తత్వం తెలియకుండానే
ఏ పశు తత్వంతో నన్ను చులకన
చేసి వీధిపాలు చేస్తున్నారు

కొత్త ప్రపంచము పరిచయం
కాకుండానే
ఏ మానవత్వంతో నన్ను
గర్భాశయం
నుంచి తొలగించి వేస్తున్నారు
అమ్మా .....

ఈ నేటి కలియుగానికి
రావాలని లేదమ్మా
ఏ పాపం తెలియని రక్త
మాంసముల మధ్య
నులివెచ్చగా ఉంటానమ్మా
బయట ప్రపంచం కన్నా ఈ
గర్భంలో వెచ్చగా ఉందమ్మ
ఇన్ని కుతంత్రాల మధ్య
నా బ్రతుకు భారమే కదా?

నవమాసాలు మోస్తున్న అమ్మ
నేను ఎలా రావాలో చెప్పమ్మా
రావాలని ఉన్న రాలేని ఓ ఆడ
శిశువైనా గర్భస్థ పిండాన్ని

కమ్మరి శ్రీనివాసచారి
9177324124

కొండి మల్లారెడ్డికి సాహిత్య పురస్కారం

అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ సమావేశం కరీంనగర్ ఫిలి మ్ భవన్ లో ఈ నెల 12న ఉదయం 10గంటలకు జర గనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి కొండి మల్లారెడ్డికి అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారం ప్రదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కందు కూరి అంజయ్య, మఖ్యాతిథిగా ఆచార్య జయధీర్ తిరుమల్ రావు, పురస్కార ప్రదాత ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, అతిథులుగా జూకంటి జగన్నాథం, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, నిజాం వేంకటేశం,పొట్లపల్లి వర్రప్రసాద్ రావు, సి. వి. కుమార్ పాల్గొంటారని, సాహితీ అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆద్యంతం వ్యంగ్య భరితం 'ఓ నావ'

కార్టూన్ అనేది అద్భుతమైన హాస్య ప్రక్రియ. గీత – రాత కలిసిన గొప్ప సమ్మేళనం. బావు కార్టూన్స్ చూసినప్పుడల్లా పడీ పడీ నవ్వి.. గుర్తొచ్చినప్పుడు మళ్లీ నవ్వి, పనిగట్టుకుని గుర్తు చేసుకుని ఇంకోసారి నవ్వి.. – ఓ గొప్ప జ్ఞాపకంలా దాచుకున్నాం. నవ్వించే కళ ఏదైనా గొప్పదే. అందులోనూ కార్టూన్ గొప్పాతి గొప్పది. 'ఓ నావ' (ఓం ప్రకాశ్ నారాయణ వడ్డి) కార్టూన్లూ అంతే. మనకు తెలిసిన, మనం చూసిన, మనం అనుభవించిన సంగతుల్ని మళ్లీ గుర్తు చేస్తుంటాయి ఆయన గీతలు, రాతలు.



వృత్తి రీత్యా పాత్రికేయుడైన ఆయనలో మంచి రచయిత కూడా ఉన్నాడన్న సంగతి 'మనసు తడి ఆరనీకు' అనే కథా సంకలనం చదివినప్పుడు తెలిసొచ్చింది. ఇప్పుడు 'ఓ నావ కార్ట్యూన్'లతో మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు వడ్డి ఓం ప్రకాష్ నారాయణ. అత్తా – కోడళ్ల చిరుబుర్రు లు, సినిమా వాళ్ల పాట్లు, నిరుద్యోగుల అగచాట్లు, చిలక జ్యోతిష్యాలు, సెల్ఫీ పైత్యాలు.. ఇలా నవ్వించడానికి ఏ చిన్న అవకాశాన్నీ వదల్లేదాయన. కాదేదీ కార్టూన్ కి అనర్హం కదా!!



ఆఖరికి తనబోటి కార్ట్యూనిస్టులపైనే జోకులు వేసుకు న్నారు.వృత్తి రీత్యా పాత్రికేయుడే కదా, అయినా సరే.. మీడియాపైనా కొన్ని విసుర్లు వేసుకున్నారు. సున్నితమైన వ్యంగ్యం, సుతిమెత్తని హాస్యం, దానికి తగిన గీత.. ఇవన్నీ ఓనావ కార్ట్యూన్లకు ప్రత్యేకత చేకూరుస్తాయి.

కార్ట్యూన్నీ, మరీ ముఖ్యంగా వ్యంగాన్ని ఇష్టపడేవాళ్లు ఓసారి కచ్చితంగా తిరగేయాల్సిన వుస్తకం ఇది. ఈమధ్యే విడుదలైంది.

ఓ మంచి వుస్తకాన్ని తీసుకొచ్చినందుకు పబ్లిషర్స్ కుఅభినందనలు.

హాస్య ప్రేమికులంతా కొని దాచుకొని.. జీవితం మీద బోరు కొట్టినప్పుడల్లా పేజీలు తిరగేసి.. మనసారా నవ్వుకుని రీఛార్జ్ అవ్వొచ్చు!

– ధీరజ్ అప్పాజీ, సూర్య



ఆశ



రేవును పరిచయం చేసే.....
ఉదయం పై నాకెపుడూ ఒక ఆశ...!
కొత్త ఆశలకు కాదు....
నాలోని పాత ఆశలకే ఆయువు పోస్తుందని...!
గడియ గడియ ఓ ఉత్కంఠ.....
కాలంతో మనసుపడే ఘర్షణల వులకింత....!

సందె చీకట్లు కమ్మే వరకూ...
నాలోని ఆశ చావదెందుకో....!
నిశి రాతిరి నన్ను చూసి నవ్వే వరకూ
గడచిన కాలం గురుతు రాదెందుకో...!
వడగాడ్పుల రేయిలో... వెన్నెల వేసవులవుతుంటే....
కొత్త రోజును పరిచయం చేసే తొలివేకువ కోసం
మళ్లీ ఆశల చివుళ్ళు.... నా ఎదలో....!!

శ్రీమతి శాంతి కృష్ణ 9502236670

చెమట పాట వినిపించిన
'మౌనం మాట్లాడిన వేళ'

ముందుగా వుస్తక రచయిత శ్రీ రామకృష్ణ గారికి హృదయపూర్వక శుభాభినందనలు రచయిత నిరుపేద కుటుంబం నుంచి రావడం వల్లే అనుకుంటా పల్లె జీవితా న్ని, కుటుంబ అనుబంధాలను, రైతు జీవితాలను, వర్త మాన సమాజాన్ని ఇంత హృద్యంగా అక్షరీకరించ గలిగా డు. జలగీతం,కాలచక్రం, నిష్క్రమించిన సూర్యుడు కవి తల్లో సమాజంలోని అంశాలను కళ్లకు కట్టినట్లు చూపిం చారు. కవికి అక్షరాల మీద చాలా చక్కని పట్టు ఉందని చెప్పవచ్చు. కవిహృదయం లోనుంచి అక్షరాలు నిప్పు కణికలై ఉద్భవించాయి. దేహం తొడిగిన అక్షరం అనే కవితలో కవి అక్షరానికున్న శక్తిని చూపించాడు.

అక్షరం అవమానాల ఆకలి కొలిమి లోంచి ఎగిసిపడ్డ నిప్పుకనికై జ్వలిస్తుంది

అని చెప్పడంలో అక్షరము ఏమి చేయగలదో స్పష్టంగా తెలుస్తోంది.

అణగారిన ఆశ్రీత వర్గాలను సైతం ప్రస్తావింప చేశాడు కవి. ముఖ్యంగా దళితుల కష్టాలను,వాటిని పరిష్కరించే ప్రయత్నం చేసిన మహనీయులను గుర్తు చేసుకుంటాడు కవి సామాజిక స్వప్నం అనే కవితలో అంబెద్కర్ ఆశయాలను గుర్తుచేసి

అణగారిన వర్గాలను చైతన్యం చేశాడు
అంటరాని వాడని అవమానాలకు గుర్తై తాగునీటి నుంచి నడిచే నేల వరకు
అడుగడుగునా నిషేధించబడిన
బడుగు జీవుల ఆశాజ్యోతి అంటాడు కవి.
అంటరానివాళ్ళ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ ను

అతనొక సామాజిక స్వప్నం అనడంలో అంటరానివాళ్ళ మీద ఉన్న ప్రేమ, ఆప్యాయతలు అర్థం అవుతాయి.



తన మాతృభాష అంటే కవికి అమితమైన ప్రాణం అని అమృతం నింవుకున్న అమ్మ భాష అనే కవితలో తెలుస్తుంది.

భాషంటే కేవలం అక్షరం కాదు
ఒక ఆలోచన ఒక సంస్కృతి
జాతికి వెలుగునిచ్చేది భాష
....అంటాడు.

ఈ వాక్యం చాలు కవికి తన భాష మీద ఎంతటి ప్రేమ ఉందో తెలుసుకోవచ్చు. ఈ విధంగా తన మాతృాఎభాష గొప్పదనాన్ని అక్షర బద్ధం చేశాడు కవి.

తను ఒక రైతుగా రైతుబిడ్డగా రైతు మీద ఎనలేని మక్కువ చూపించాడు ప్రస్తుతం కరువు కోరల్లో చిక్కుకున్న రైతు దీన స్థితిని చక్కని భావాలతో మన ముందుంచాడు

నిష్క్రమించిన సూర్యుడు అనే కవితలో రైతుపై చూపిన అభిమానం ఎనలేనిదని చెప్పవచ్చు.

దళారుల,దగాకోరుల దశావతారాల్ని
తన ఒంటరి దేహంపై మోసి మోసి అలసిపోయాడేమో పాపం
కర్షక సూర్యుడు నిష్క్రమించాడు..అంటూ కరువు నేలపై రైతు దీనస్థితిని వివరించి గుండెల్ని ఊటలు చేశాడు

రాయలసీమ అంటేనే నీటికి కట కట అని నీటి జాడే లేని మరో ఎడారి ప్రాంతంగా గుర్తింవు పొందిందన్నది నగ్న సత్యం

భగీరథ ప్రయత్నం అనే కవితా ఖండికలో...
మసిబారిన మా సీమ నేలపై
పాతాళ గంగను పైకి లాగిపొవా అని భగీరథుణ్ణి ప్రార్థించడంలో కవికి సీమ సమస్యల పట్ల ఉన్న అవగాహన చిత్తశుద్ధి ఎంతటిదో తెలుస్తుంది

జన్మనిచ్చి ,పెంచి ,పెద్ద చేసి తనను ఈ స్థాయికి తెచ్చిన తల్లిదండ్రులంటే కవికి అమిత అభిమానం.ఒక చిన్న ఆశ అనే కవితలో అమ్మ మీద అభిమానాన్ని కవిత రూపంలో చూపించాడు.

,తన రక్తమాంసాలతో నాకు రూపం ఇచ్చి
ప్రాణం పోసిన అమ్మ పాదాలను ఒక్కసారి
మనసారా ముద్దాడాలని ఉంది అని అమ్మ మీద ప్రేమను ప్రకటిస్తాడ

కవికి ఇల్లాలంటే ఎంతో ప్రేమో ఆమెలో సగం అనే కవితలో తన భావాన్ని కవిత రూపంలో రాశాడు .శివుడు తనలో సగం భార్యకిచ్చాడు. కానీ ఇక్కడ మన రామకృష్ణుడు నేనే ఆమె లో సగం అని చెప్పడంలో కవికి ఇల్లాలు మీద ప్రేమ, ఆప్యాయత అభిమానం స్పష్టంగా తెలుస్తుంది.

నా మనసు దిగులు పడితే
ఆమె కళ్ళు చినుకులై రాలుతాయి
ఆమె కళ్ళు వర్షిస్తే
నా మనసు మూగబోతుంది .....అనడంలో కవికి ఇల్లాలు అంటే ఎంత ప్రాణమో అర్థమవుతుంది.

ఏదిఏమైనా రచయిత కుటుంబం, సమాజం ,తన జీవిత కెరటాలలో పడిలేచిన సమస్యలు ,అనుభవాలను చక్కనైన భావాలతో మన ముందుంచాడు. కవి సురగౌని రామకృష్ణ గారు భవిష్యత్తులో ఇలాంటి కవితా సంపుటాలను మరెన్నో ఆవిష్కరించి మమ్మల్ని ఆనందింప చేయాలి.

విశ్లేషకులు : ఈడిగ నగేష్, హిందూపురం

పగిలిన భూమి సంగతి ఏమౌతుంది?

అతను జింకను వేటాడాడు చరిత్ర; అతని కత్తి వెయ్యి తలలు కోసిన వాసన; చరిత్ర. మహిళలను హింసించడం, అనుమానించడం అదొక పెద్ద చరిత్ర; అతని కిరీటానికి ఎన్ని వజ్రాలు వాడారో చరిత్ర; ఎంత భూమిని కబ్జా చేస్తే అశ్వమేధయాగ చరిత్ర; ఎన్ని సీతాకోకచిలుకల రెక్కలు విరిచాడు అది కూడా చరిత్రే; ఎందుకో అతనే చరిత్ర అయ్యాడు. ఆమె చరిత్రలో ఎక్కడ? ఎందుకు అక్షరాలు ఆమె చరిత్రను ఎక్కువగా లిఖించలేదు. మనిషి గతం చరిత్ర, మరి పగిలిన భూమి సంగతి ఏమౌతుంది? యుద్ధం జరిగింది చరిత్ర రాజులకి వశమైంది రణభూమిని తడిపిన వారి చరిత్ర ఎవరు లిఖించారు. శ్రీ శ్రీ అన్నట్టు ఏ దేశ చరిత్ర చదివిన ఏముంది ఒకడు మరొకడిని చంవుకోవడం తప్ప. చరిత్ర మంచి నేర్పాలి మరి మన రాష్ట్ర, దేశ చరిత్రలు రాసిన చరిత్రకారులు ఎవరికీ లొంగిపోయారు? ఎవరికీ దాసోహమయ్యారు? దేనికి సాగిలపడిపోయారు? ఇలా చరిత్ర అనే పదాన్ని విశ్లేసిస్తూ పోతే కాలాన్ని సమాధి చేసిన వారు గుర్తొస్తారు. మంచితనానికి రాలెత్తిన వారి నాలుకలు పాములుగా కనిపిస్తాయి. అందుకే చరిత్ర అంటే నాకు ఇష్టం ఉండదు. కాని శివారెడ్డి గారి అతను చరిత్ర వుస్తకంలోని చరిత్ర ఒక జాతికో, ఒక వర్గానికో అంటగట్టలేను ఈ చరిత్ర మనిషిది మాత్రమే కాదు మానవత్వానిది.

మీలో ఎవరైనా గాలిబుడిగ పగిలిన శబ్దం విన్నారా? లేదా తల్లి గర్భంలో మరణించిన శిశువు ఆఖరిగా చేసిన చప్పుడు విన్నారా? చినుకు నేల మీద పడగానే పగులుతుంది కనీసం దాని త్యాగాన్ని గుర్తించారా? ఒక గడియను ముందుకు నడపడానికి ఎన్ని చప్పుళ్ళు మరణిస్తున్నాయో మరెన్నిచప్పుళ్ళు జీవం పోసుకుంటున్నాయో మీలో ఎవరైనా గుర్తించారా? అవును చప్పుడు అనేది సాధారణమైనది కాదు అది ఒక తరం నుండి మరొక తరానికి గాలిని ప్రయా ణింప చేస్తుంది. చప్పుడిని వినడం కాదు కళ్ళను పెద్దవిగా చేసి చూడటానికి ప్రయత్నం చేసినప్పుడే మనిషిలో మానవత్వం పెల్లుబుకుతుంది. ఒకడేమో సముద్రానికి వల వేసి కళ్ళను అలలపై అతికిస్తాడు. మరొకడు భూమిలో చెమటను నాటి కళ్ళను మేఘాలకు వేలాడదీస్తాడు. శివారెడ్డి గారు అక్షరాన్ని ఎడారిలోకి పంపి మహా అడివిని నిర్మించారు. అప్పుడు అడివి నవ్వుతుంది. ఆ నవ్వు నుండి నాలుగు గింజలు రాలుతాయి. ఎక్కడెక్కడో ఉన్న కళ్ళ తాలూకు కడువులు అక్షర మెతుకులతో నిండుతాయి.

వుట్టడానికి సమయం కావాలా! అందులోనూ నక్షత్రాలతో, గ్రహాలతో కొలిచే సమయం కావాలనేవారు మతిస్థిమితం లేనివారే అయ్యుంటారు. సమయాన్ని కొలవడానికి గ్రహాలు, నక్షత్రాలు కాదు ఒక ఆకు రాలి మరో ఆకు చిగురించే సందర్భాన్నిఆధారంగా తీసుకొని సమయాన్ని కొలవండి. కడువులో శిశువు పై నుండి కిందికి తిరిగినప్పుడు ఆ తల్లి పడే ఒక అనుభూతితో సమయాన్ని కొలవండి. నది మలువులు మలువులుగా తిరుగుతూ దాహం తీర్చడానికి నాలు కపై పడినప్పుడు కలిగిన రసానుభూతితో కొలవండి. వుట్టక సమయానికి అస్థి త్వం లాంటిది. ఏదీ ఎక్కడ వుట్టకపోతే సమయం లేనట్టే. ఎక్కడో ఒక చోట ఎదో ఒకటి వుడుతూనే ఉండాలి. వుట్టుకతోనే సమయం కొలవబడుతుంది. దేనినైనా కొలవడానికి పరికరాలు అవసరంలేదు కన్నీరో! ఆ కన్నీరులో మెరిసే ఇంద్రధనస్సే సరిపోతుంది.


చెరువు అనే కవితలో రైతు గురించి రాసిన వ్యక్తీకరణ మనల్ని కట్టిపడేస్తుంది. అతని ముఖం నిండా చెరువులే అతను చెరువులను తవ్వుతూనే ఉంటాడు. చివరికి అతను ఒక పెద్ద చెరువైపోతాడు.ఇక్కడ అతని ముఖంలో మొదలైన కన్నీటిచెరువు నెమ్మది నెమ్మదిగా శరీర భాగాలను చేరుతుంది. చెరువులు అతని కోసమే తవ్వుకున్నాడా? కాదు కాదు నీకోసం, నాకోసం, మన కోసం,అందరి కోసం తవ్వి తవ్వి మట్టి లేస్తుంది.

అతను చెరువౌతాడు, పిడికెడు మట్టీ అవుతాడు, మట్టి అతనిని ఒకవైపుగా మింగుతుంది, మరోవైవు చెరువుగా మిగిలిపోతాడు. రైతు మట్టిలోనో, చెరువులోనో వూడిపోతాడు. అక్కడో సూర్యుడు మరణించిన ఛాయలు కనపడతాయి. ఆకు నుండి రాలిన ప్రాణం విలవిలలాడుతూ కనపడుతుంది. మట్టి రేణువులు విచ్ఛిన్నమౌతున్న దృశ్యం కాలానికి వేలాడుతుంది.

ఛీ..!ఛీ..! అదేమిటి అతను అసహ్యమైనది ఎదో తాగుతున్నాడు. అదిగో అలా చూడండి అతను దేనినో విప్పుతున్నాడు గమనించారా వాసన. ఎందుకలా చేస్తున్నాడు మతి పోయిందా! అతను అలా చేయకూడదు ఎంతమాత్రం చేయకూడదు వెంటనే ఆపేయాలి లేదంటే సమాజం బాగుపడిపోతుంది.

ఒక కవితలో శివారెడ్డి గారు నేను బర్రె పక్కలో పడుకోగలను దాని పొదుగులో తల దూర్చి నిద్రించగలను అంటారు. మనిషి క్రూరుడై మనకు ఉపయోగపడే వాటిని కూడా నిర్లక్ష్యం చేస్తాడు. అవసరానికి ఉపయోగించుకొని విసిరిపడేస్తాడు. ఇక్కడ ఒకరు ఇంకొకరి కోసం కాదు కాదు ఒక జీవి ఇంకో జీవి కోసమే ఉన్నామనేది సారంశము. అందమైన ఆకులపై పాకే పాములోని సౌందర్యాన్ని ఎవరు ఊహించగలరు? సీతాకోకచిలుకలనే నములుతున్న వారు పాము పడగలో లాలిత్యాన్ని ఎలా చూడగలరు? మనిషికి తోడుగా చెట్టు, మట్టి, మేఘం, ఆకాశం, వురుగు, లేకపోతే ఎలా? అవన్నీ ఉంటేనే మనిషికి ఆనందం, ధైర్యం, ఆప్యాయత అందుకే మనతో ఉన్నవాటిని ప్రేమించాలని చెప్పే అపూర్వ కవిత నేను బర్రె పక్కలో పడుకోగలను.

తపస్సు చేసుకోడానికి వారు అడివిలోకి ఎందుకు వెళతారో ఒక కవితలో ఇలా వివరించారు. వారికి సమయం కావాలి, వారితో వారు మాట్లాడుకునే స్థలం కావాలి, వారిని వారు తవ్వుకోడానికి అనువైన భూభాగం కావాలి. మోహాల మధ్య తిరిగితే తపస్సు ఎలా సాధ్యం అవుతుంది. ఒక చెట్టుతో స్నేహం చేస్తేనో, ఒక జలపాతంతో సహచర్యం చేస్తేనో తనలోని తనని వెతుక్కోవడం సాధ్యమౌతుంది.



మరో కవితలో ముసలి తనం గురించి చెవ్తూ ఎన్ని చొక్కాలు తొడిగినా చొక్కా మీద చొక్కా వేసుకున్నా ముసలితనం ఎలా పోతుంది. చల్లని గాలి ముసలితనాన్ని హత్య చేస్తూ ఉంటుంది. చర్య పూర్తీ కాదు మరణానికి ముందు వెనుకకి మధ్యలో ఉన్న సమయంలాగా క్షణాలు పీడిస్తాయి. ముసలితనం లో ముళ్ళ కంచెలు శరీరంపై నాటుతున్నవారిని ఏ చెప్పుతో కొట్టాలి, పండు ముసలిని కాటేస్తున్న వారిని ఏ ఖడ్గంతో పీకలు కోయాలి. వస్త్రం పాడైందని, మసిపట్టిందని విసిరేసినట్టు ముసలివాడిని విసిరేసిన వారిని ఏ ముల్లుతో గుచ్చాలి. ప్రపంచమూ, అందులో జయిస్తున్న మనిషి కావాల్సింది జుర్రు కుంటాడు అవసరం లేని దానిని ఊరవతల పడేస్తాడు.

వుస్తక శీర్షికతో ఉన్న కవితలోని వాక్యాలు చూడండి:

శాశ్వతంగా గాయపడ్డవాడు ఏం చేస్తాడు
చరిత్రను చక్కగా అర్థం చేసుకుంటాడు
రెండు మూడు తూలాల బంగారం తెచ్చి
దాన్నింత బూడిత చేసి మట్టిలో కలువుతాడు

శాశ్వతంగా తెలుసుకున్నవాడు మట్టిని ప్రేమిస్తాడు, మట్టే అన్నింటికన్నా విలువైనదని గ్రహిస్తాడు. అందరి కడువులు వెతికి వెతికి తిన్నారో లేదో పరిశీలిస్తాడు. అతనికి ప్రతిచోట పద్యం కనపడుతుంది, వినపడుతుంది. వురుగులు ఏమైనా ఉన్నాయేమోనని ప్రతిరోజు నిన్నటిని వలిచి చూసుకుంటాడు. అతడికి ఒక మొక్క దొరుకుతుంది దానిని నేడు నాటుతాడు. అప్పుడు అతనొక చరిత్ర అవుతాడు.అతని చరిత్ర మనం చదివితే మనిషిగా పూర్తి నిర్మాణం చెందుతాము. మంచితనమంటే ఏమిటని ఎవరో అడిగారు? మనిషితనానికి పర్యాయపదమే మంచితనం అంటాను. మనిషి పడుకోడానికి భూమి కావాలి అది ఎవరిదైతే ఏమిటి? తినడానికి కాస్త తిండి కావాలి తినేటప్పుడు అందరినీ పిలవడానికి హక్కులు, కులాలు, మతాలు అడ్డు ఎందుకు? నీది, నాదని వేరుచేసే వారికి ప్రణామములు. నువ్వు తక్కువ నేను ఎక్కువ అనే వారికి శతకోటి వందనాలు. బ్రతకడం మానేసిన వారికి జోహార్లు. ట్రేడ్ సెంటర్ లాగా విలువలు క్షణ క్షణానికి మారుతూ ఉంటాయి. గంట ముందు అవసరమున్నవారు మరో గంటలో అవసరం రాకపోవచ్చు. నీ ఖాతాలోనో, సంచిలోనో ఎదో ఒకటి నిండి ఉంటేనే విలువ. శరీరంలో భాగాలన్నీ ఊడిపోయిన నువ్వు ఎందుకు పనికొస్తావు? మూలన పరకలు పెట్టుకోవాలి బయట పడేయండి. అప్పటి నీ చేతులు కదిలేవి పనుల్ని చేసేవి ఇప్పుడు ఒణుకుడు చేతులు పట్టుకొని నడిపించే శక్తి మాకు లేదు ఇంట్లో మంచం కాలిగా లేదు మిద్దె పైనో, వరండాలోనో ఉండు లేదంటే వెళ్ళిపో. ఎవరైతే ఏమిటి అవసరం లేనివి పెట్టుకోడానికి ఇల్లు ఏమైనా శ్మశానమా.

ఏ అనుభూతి వెనుక ఒక స్థిరీకరణ ఉండదు. ఆనందం వెనుక చిన్నపాటి భయం ఉండవచ్చు భయం వెనుక కల్లోలం ఉండవచ్చు. స్థితి వెనుక నదులు పారుతూ ఉండవచ్చు లేదా సముద్రాలు ఉప్పొంగి వీవుపై ఉప్పు మరకలు వదిలి వెళ్ళవచ్చు. ఎవరో అన్నారు మన భుజాలపై ఇద్దరు ఉంటారని ఎదో పిచ్చిగీతలు రాస్తూ ఉంటారని. వారు ఎలాగో కనపడరు కనీసం వారి రాతలు కూడా కనపడవు సరే వారి సంగతి మనకెందుకు కానీ మన వెనుకున్నవారి సంగతి చూడాలి. అవును ప్రతివిషయంలోనూ ఎవరో ఒకరు మన వెనుక ఉంటారు. మట్టిని తవ్వుతూనో, సమయాన్ని నరుకుతూనో ఉంటారు. గతాన్ని తిరిగేస్తూ బుసలు కొడుతూ వీలైతే వర్తమానంలోనో, భవిష్యత్ లోనో విషం కక్కాలని ఎదురుచూస్తూ ఉంటారు. వారిని వెంటనే కనుక్కోండి మీ వెనుకే పాతిపెట్టండి మట్టిలోనో, నీటిలోనో కాదు గతంలో వూడ్చేయండి.

ఆమె అలానే ఉంటుంది. ఆరోజు అగ్గిలో దూకమంటే దూకేసింది ప్రశ్న లేదు; జూదంలో పెట్టినా ఆమె అలానే ఉంటుంది. ప్రశ్నఉన్నా ప్రతిఫలం లేకపోయింది. ఆమెలో అన్నీ ఉన్నాయి కానీ ఎవరో నోరు మూసేస్తున్నారు మరెవరో ఆమె ఊపిరిని లెక్కపెడుతున్నారు. ఆమె కనురెప్పలు ఎన్నిసార్లు కొట్టుకున్నాయో లెక్కించి మరి నిందలు మోవుతున్నారు. ఆమె కళ్ళకే కాదు శరీరానికి కూడా గంతలు కట్టారు. తరాలుగా ఆమె మెడలోనో, ముక్కుకో తాడు కట్టి లాగుతూనే ఉన్నారు. విడిపించుకోని వారు మరణించండి. విడిపించుకున్నావారికి శత కోటి వందనాలు, వేల వేల జేజేలు.

ఎవరైనా నిన్ను ఏదైనా ఎందుకు అడగాలి? అవసరాన్ని గుర్తించని నీవు అడగాలని కోరుకోవడంలో ఉన్న అంతర్యం ఏమిటి? ఏదైనా నిన్ను ఎవరు అడక్కముందే చేస్తేనే ఆనందం ఉంటుంది. అడగాలని కోరుకోవడంలో అహంకారముందని అర్థం చేసుకో. నాలుగు మెతుకులు లేక విలవిలలాడే వారునిన్ను ఏమనడగాలి? చీకటిని ధరించి తిరుగుతున్నవారు వెలుగు గురించి ఏమని మాట్లాడగలరు? మాట్లాడాలని ఎందుకు కోరుకుంటున్నావు? ఎవరు ఏదీ అడగకముందే చేసేవాడు మహాత్ముడు.ముఖం చూడకుండా కడువులు చూసేవాడికి పాదాభివందనాలు. అలాంటివారే చరిత్రలో నిలుస్తారు.

అతను చరిత్ర చదువుకుంటే మరో మనిషి తయారౌతాడు. అతను చరిత్ర వుస్తకంలో మనుషుల విలువల గురించి, వారి స్థితిగతుల గురించి, జీవన పరిణామం గురించి, వివరంగా కవిత్వం చేసి మన ముందు ఉంచారు. మన జీవిత సమస్యలకు పరిష్కారాలు, లేదా పరిష్కార మార్గాలు లభిస్తాయి. ఎవరో అన్నట్టు గుర్తు నీవు సమస్యలో ఉన్నావా? దానికి పరిష్కారం దొరకడం లేదా? ఒకసారి చుట్టూ పరిశీలిస్తే పరిష్కారం దొరుకుతుందని.

అతను చరిత్ర – 2005

అభిలాశ
7259511956



ఏటీఎంల సమస్యలను పరిష్కరించాలి: ఆర్‌బీఐని కోరిన పార్లమెంటరీ ప్యానెల్

న్యూఢిల్లీ: పనిచేయని ఏటీఎంల సమస్యలను పరిష్కరించి నగదు కొరత తీర్చాలని రిజర్వ్ బ్యాంక్‌ను పార్లమెంటరీ ప్యానెల్ కోరింది. అలాగే అవసరమైన సంఖ్యలో ఏటీఎంలను ఏర్పాటు చేయాలని కూడా తన నివేదికలో పేర్కొంది. స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్ నివేదికను గతవారం పార్లమెంట్ ముందు ఉంచారు. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం.. 2018 సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా 2,21,492 ఏటీఎంలు ఉన్నాయి. ఇందులో 1,43,844 ప్రభుత్వ రంగ బ్యాంకులవి కాగా.. 59,645 ప్రైవేట్ బ్యాంకులవి. ఇక 18,003 ఏటీఎంలు విదేశీ, చిన్న తరహా, పేమెంట్స్ బ్యాంకులవి ఉన్నాయి.

డిజిటల్ లావాదేవీలు ఇంకా ఎక్కడా విస్తృతం కానందున.. పనిచేయని ఏటీఎంల సమస్యను ఆర్‌బీఐ వెంటనే పరిష్కరించాలి. కొరత ఉన్న ప్రాంతాల్లో వాటిని నెలకొల్పాలి. నగదు కొరత సమస్య రాకుండా చేయాలి అని ఆ నివేదికలో స్టాండింగ్ కమిటీ పేర్కొంది. ఆర్‌బీఐ చేపట్టిన రీమానిటైజేషన్ డ్రైవ్.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నగదు సమస్యను పరిష్కరించలేకపోయిందని, అనేక ఏటీఎంలు మూసివేతకు దారితీసిందని ఈ కమిటీకి నేతృత్వం వహించిన కాంగ్రెస్ సీనియర్ నేత వీరప్ప మొయిలీ పేర్కొన్నారు. తగిన సంఖ్యలో ఏటీఎంలు లేకపోవడంపై ఈ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. పెద్దసంఖ్యలో జన్‌ధన్ ఖాతాలు తెరవడం, భారీ సంఖ్యలో డెబిట్ కార్డులు జారీ చేయడంతో.. నగదు డిమాండ్ పెరిగిందని కమిటీ తెలిపింది.

త్వరలోనే డేటా ప్రొటెక్షన్ చట్టం



● సైన్స్ కాంగ్రెస్‌లో కేంద్ర ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ● డ్రైవర్ రహిత సోలార్ పవర్ వాహనం ఆవిష్కృతం ● ప్రజల వ్యక్తిగత డేటాను కాపాడతాం ● గ్లోబల్ ఇన్నోవేషన్ సూచికలో ఇండియా ముందంజ ● 2015లో 81 నుంచి 60కి చేరిన ర్యాంక్ ● 1500 రెట్లు పెరిగిన యూపీఐ లావాదేవీలు ● డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్ అనుసంధానం ● స్పష్టం చేసిన కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్

జలంధర్: దేశ పౌరుల వ్యక్తిగత వివరాలు, సున్నితమైన డాటా పరిరక్షణకు, గూగుల్ ద్వారా విదేశాలు దుర్వినియోగం కాకుండా చూసేందుకు 'డాటా ప్రొటక్షన్ లా' తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని కేంద్ర న్యాయ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. 'ప్రజల వ్యక్తిగత, వృత్తిపరమైన కీలక డాటా పరిరక్షించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందుకు అనుగుణంగా చట్టం తేనున్నాం. తద్వారా సున్నితమైన డాటాను గూగుల్ ద్వారా విదేశాలు దుర్వినియోగం చేయకుండా అడ్డుకట్ట పడుతుంది. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి' అని మంత్రి చెప్పారు.

పంజాబ్‌లోని జలంధర్‌లో జరుగుతున్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్-2019ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ బదలాయింపుల్లో పెట్టుబడులను ఆకర్షించడంలో ఇండియా మూడో స్థానంలో ఉందని, ఇండియాలో శాస్త్ర సాంకేతికతను కొత్తవుంతలు తొక్కించేందుకు ఇదే మంచి తరుణమని అన్నారు. గ్లోబల్ ఇన్నొవేషన్ సూచీలో 2015లో 81గా ఉన్న భారత్ ర్యాంకు 2017లో 60కి చేరిందని చెప్పారు. సైంటిఫిక్ పబ్లికేషన్స్‌లో 6వ స్థానంలోనూ, పేటెంట్ ఫైలింగ్‌లో 10వ స్థానంలోనూ ఇండియా ఉందన్నారు. కమ్యూనికేషన్ టెక్నాలజీలో కొత్త ఆవిష్కరణల్లో గణనీయమైన కృషి జరుగుతోందని చెప్పారు. గత ఐదేళ్లలో డిజిటల్ పేమెంట్స్ ఎనిమిది రెట్లు పెరిగి రూ.2.070 కోట్లకు చేరిందని వివరించారు. ఆధార్ ఎనేబుల్ట్ పేమెంట్ సిస్టమ్ లావాదేవీల్లో 2048 శాతం వృద్ధి ఉండగా, గత 24 నెలల్లో యూపీఐలో లావాదేవీల వృద్ధి 1500 రెట్లు ఉన్నట్టు రవిశంకర్ ప్రసాద్ తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్ అనుసంధానం: వాహన చోదక అనుమతికి (డ్రైవింగ్ లైసెన్స్) త్వరలో ఆధార్‌ను అనుసంధానం చేయడాన్ని తప్పనిసరి చేస్తామని కేంద్ర ఐటీ, న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. దీనికి సంబంధించిన బిల్లు ప్రస్తుతం పార్లమెంటులో పెండింగ్‌లో ఉందని వివరించారు. పంజాబ్‌లోని ఫగ్వారాలో జరిగిన 106వ భారత సైన్స్ కాంగ్రెస్‌లో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఆధార్ దేశ ప్రజల జీవితాల్లో పెను మార్పు తీసుకొచ్చిందన్న ఆయన.. ప్రతి ఒక్కరి గుర్తింపునకూ ఇదే ప్రధానమని పునరుద్ఘాటించారు.


డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్‌ను అనుసంధానం చేసే ఆలోచన వెనుక ఉన్న ఉద్దేశాన్ని మంత్రి వివరించారు. ఓ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపి, రోడ్డు ప్రమాదం చేశాడనుకుందాం. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు చనిపోయారనుకుందాం. అప్పుడు అతని లైసెన్స్ రద్దు చేస్తారు. ఆధార్ అనుసంధానం లేకపోతే పక్క రాష్ట్రానికి వెళ్లి అతడు వేరే గుర్తింపుతో మరో లైసెన్స్ పొందగలుగుతాడు. అదే డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్ అనుసంధానమై ఉంటే అతడు మరో లైసెన్స్ పొందేందుకు వీలు పడదు. ఇది దేశంలో నాణ్యమైన ప్రమాణాలు నెలకొనేందుకు తోడ్పడుతుంది. అని వివరించారు.

ఆధార్ అనుసంధానం వల్ల నకిలీ డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు కావడమే కాకుండా.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి జరిమానాలను తప్పించుకొనే అవకాశం కష్టం కానుంది. దేశంలో 124 కోట్ల మంది ఆధార్ కలిగి ఉన్నారు. అయితే, డ్రైవింగ్ లైసెన్స్‌లను జారీ చేయడం ఏళ్ల తరబడి అసంఘటిత ప్రక్రియగానే ఉండిపోయింది. కొన్నేళ్లుగా ప్రక్రియంతా డిజిటల్‌వైపు మళ్లినా పరిస్థితి పూర్తిగా మారలేదు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అన్ని ప్రమాణాలు, సౌకర్యాలతో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలను నెలకొల్పనుంది. వీటి ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సులభ పద్ధతిలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ అయ్యే వెసులుబాటు ఉంటుంది. ఈ ప్రణాళిక దేశ వ్యాప్తంగా అందుబాటులోకి రానుంది. అని మంత్రి చెప్పారు.




కాగా, సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా వర్సిటీ విద్యార్థులు తయారు చేసిన డ్రైవర్ రహిత సోలార్ పవర్డ్ ఎలక్ట్రిక్ వాహనంలో కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ కాసేపు విశరించారు. వర్సిటీ క్యాంపస్‌లో ఇతర అధికారులతో పర్యటించిన ఆయన, ఈ వాహనం ఎంతో సౌలభ్యంగా ఉందని అన్నారు. వర్సిటీ చాన్స్‌లర్ అశోక్ మిట్టల్ మాట్లాడుతూ, ఈ వాహనం తమ విద్యార్థులు నూతన సాంకేతిక ఆవిష్కరణలో ముందున్నారని చెప్పేందుకు మరో ఉదాహరణని అన్నారు.

ప్రారంభమైన మహిళా సైన్స్ కాంగ్రెస్: 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా మహిళా సైన్స్ కాంగ్రెస్‌ను లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మృతి ఇరానీ మాట్లాడుతూ, సైన్స్ ప్రపంచంలో మహిళలు ఎన్నో తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నారని అన్నారు. పరిశోధన సంస్థల్లో మొత్తం 28 లక్షల మందిల పనిచేస్తుండగా, అందులో 14 శాతం మంది మాత్రమే స్త్రీలున్నారని గుర్తు చేసిన ఆమె, ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



'మెటల్ మాగ్నా' పేరిట లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఏర్పాటైన 55 అడుగుల ఎత్తయిన రోబోను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ. 25 టన్నుల ఉక్కుతో 2 నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు.

ఆధార్‌తో రూ. 90 వేల కోట్లు ఆదా



● ఓ గేమ్ చేంజర్‌లా పనిచేసింది ● సమర్థవంతంగా అమలులోకి తెచ్చాం ● ఇప్పటివరకూ 1,69,868 కోట్ల నగదు బదలీ ● పేదలకు మాత్రమే అందేలా చేయడం లక్ష్యం ● మిగిలిన డబ్బుతోనే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ● వెల్లడించిన ఆర్థిక శాఖమంత్రి అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ: ఆధార్ దేశ ముఖచిత్రంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. ఆధార్‌తో ఆదా అయిన డబ్బుతో ఆయ్ష్మాన్ భారత్ వంటి మూడు భారీ కార్యక్రమాలను చేపట్టే వెసులుబాటు కలిగిందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆధార్‌ను సమర్థంగా అమలు చేస్తే, గత యూపీఏ సర్కార్ దీని అమలును సరిగ్గా పర్యవేక్షించలేదన్నారు. ఆధార్ ప్రయోజనాల పేరుతో జైట్లీ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తూ సబ్సిడీల పంపిణీలో ఆధార్ వాడకంతో గత కొన్నేళ్లుగా రూ 90 వేల కోట్లు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఆధార్ వినియోగంతో భారత్ ఏటా రూ 77,000 కోట్లు ఆదా చేయవచ్చని వరల్డ్ బ్యాంక్ తన డిజిటల్ డివిడెండ్ నివేదికలో పొందుపరిచిందన్నారు. ఆధార్ ద్వారా ఇప్పటివరకూ రూ 1,69,868 కోట్ల సబ్సిడీ బదిలీ జరిగిందని చెప్పారు. ఆధార్ వినియోగంతో దళారుల ప్రమేయం లేకుండా నగదు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకి వెళుతోందన్నారు. భారత్‌లోనే ఈ వినూత్న టెక్నాలజీ అందుబాటులో ఉందన్నారు. ఆధార్ వాడకం ద్వారా ఆదా అవుతున్న మొత్తం పేదల సంక్షేమానికి చేరుతోందని చెప్పుకొచ్చారు. ఆదాయ పన్ను శాఖ ఇప్పటికే 21 కోట్ల పాన్‌కార్డు కలిగిన వారిని వారి ఆధార్ నెంబర్లతో అనుసంధానించిందన్నారు.


దేశంలో ఆధార్ ఒక గేమ్ ఛేంజర్ అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. ఆధార్ వల్ల ఎంతో లాభం జరుగుతోందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందుతున్నాయన్నారు. అనవసర వ్యయం తగ్గి తద్వారా మిగిలిన సొమ్ముతో ఆయుష్మాన్ భారత్‌లాంటి మూడు భారీ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు వీలవుతోందని అన్నారు. లక్షలమంది పేదలకు ఉచిత వైద్య సేవలందించే ఆయుష్మాన్ భారత్‌ను అలాగే ప్రారంభించామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ఆధార్‌ను విజయవంతంగా అమలు చేస్తే, గతంలో కాంగ్రెస్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయరాహిత్యంగా, ఇష్టంలేకుండా అమలు చేసిందని ఆరోపించారు. సబ్సిడీలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వడం ద్వారా గత మార్చి వరకూ ప్రభుత్వం రూ. 90 వేల కోట్లు ఆదా చేయగలిగిందన్నారు. వివిధ పేర్లతో పలు చోట్ల లబ్ది పొందుతున్నవారు, అనర్హులను తేలిగ్గా గుర్తించగలిగామన్నారు. ఆదా అయిన సొమ్ముతోనే మరింత సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదల ప్రజలకు రూ.5లక్షల ఆరోగ్యబీమా అందిస్తున్నామని తెలిపారు. ఆధార్ వల్ల మధ్యవర్తుల జోక్యం తగ్గిందని, దీంతో ప్రయోజనాలన్నీ నేరుగా లబ్దిదారుల ఖాతాలకే చేరుతున్నాయన్నారు. ఇలాంటి సాంకేతికతను కేవలం భారత్‌లో మాత్రమే అమలు చేస్తున్నామన్నారు. దాదావు 22.80కోట్లమంది పీఏహెచ్‌ఏఎల్, ఉజ్వల పథకం కింద వంట గ్యాస్ సబ్సిడీ అందుతోందన్నారు. అలాగే 58.24కోట్ల మంది రేషన్‌కార్డుదారులు ఆధార్ అనుసంధానమై ఉన్నారని, 10.33కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఏ లబ్దిదారులకు వేతనాలు వారి ఖాతాలోనే పడుతున్నాయని తెలిపారు.

ఐఏఎస్ అధికారిణి చంద్రకళ ఇంట్లో సీబీఐ సోదాలతో కలకలం



లక్నో: యూపీలో ఇసుక అక్రమ తవ్వకాల్లో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో తెలంగాణకు చెందిన ఐఏఎస్ అధికారిణి, ప్రస్తుతం యూపీలో ఉన్న భూక్యా చంద్రకళ ఇంట్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. అవినీతిపరుల పాలిట సింహస్వప్నంగా, తప్పు చేసే అధికారులను రోడ్డుపైనే నిలదీసే అధికారిణిగా పేరున్న ఆమె, సోషల్ మీడియాలోనూ ప్రాచుర్యం పొందారు. యూపీలోని బులంద్ షహర్, మధుర, హమీర్ పుర కలెక్టర్ (డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్) గా పనిచేస్తున్న వేళ ఇసుక కాంట్రాక్టుల్లో ఆమె అక్రమాలకు పాల్పడ్డట్టు ఇటీవల ఆరోపణలు రాగా, తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లిలోని ఆమె ఇల్లు, యూపీలో ఉంటున్న ఇల్లు సహా 14 చోట్ల దాడులు జరిగాయి. కాగా, యూపీలో అఖిలేష్ యాదవ్, మాయావతి పొత్తు పెట్టుకున్న నేపథ్యంలోనే గనుల అక్రమ తవ్వకాలంటూ కేంద్రం ప్రతీకార చర్యలకు దిగిందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

మరో నాలుగు సువిధ ప్రత్యేక సర్వీస్‌లు



హైదరాబాద్: సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనపు రైళ్లు నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగంగా సికింద్రాబాద్, విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం నుంచి నాలుగు సువిధ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 11వ తేదీన ఈ పూర్తి ఏసీ రైలు తొలి సర్వీస్ సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. ఆ రోజు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరునాడు 12కి విశాఖ నగరానికి చేరుకుంటుందని, అదే రోజు తిరుగు ప్రయాణం అవుతుందని సీపీఆర్ఓ సిహెచ్.రాకేష్ తెలిపారు. 13వ తేదీకి సికింద్రాబాద్‌కు తిరిగి చేరుతుందని తెలిపారు. అదే విధంగా 17వ తేదీన కాకినాడ నుంచి భీమవరం మీదుగా హైదరాబాద్ శివారు లింగంపల్లి వరకు, 20న మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్‌కు మరో రెండు సర్వీస్‌లు అందుబాటులో ఉంటాయి. ఈ నాలుగు రైళ్లు విజయవాడ మీదుగా ప్రయాణించవు. రాయనపాడు మీదుగా రాకపోకలు సాగిస్తాయని దక్షిణ మధ్య రైల్వే తన ప్రకటనలో పేర్కొంది.

టోల్‌ప్లాజా ఫాస్ట్‌ట్యాగ్‌లు ఇకపై పెట్రోల్ బంక్‌ల్లో

● ఆయిల్ పోయించుకున్నప్పుడే కొనుక్కోవచ్చు
● ఆటోమేటిక్ చెల్లింపులకు వీటితో అవకాశం



న్యూఢిల్లీ: జాతీయ రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారా...టోల్ ఫీజు చెల్లించేందుకు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తోందని బాధపడుతున్నారా? ఇకపై ఆ ఇబ్బంది ఉండదు. బంక్‌కు వెళ్లి పెట్రోల్ పోయించుకున్నప్పుడు మీరు దాటనున్న టోల్‌ప్లాజా ఫాస్ట్ ట్యాగ్‌ను కూడా కొనుక్కోవచ్చు. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఈ విక్రయాలకు సంబంధించి శనివారం ప్రభుత్వ రంగ చమురు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది.


ఇప్పటి వరకు అధీకృత బ్యాంకుల ఆధ్వర్యంలోనే వీటిని విక్రయిస్తున్నారు. తొలిదశలో వీటిని ఢిల్లీ, ఎన్‌సీఆర్ పరిధిలోని 50 పెట్రోల్ బంక్‌ల్లో విక్రయిస్తారు. కాలక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ బంక్‌లకు విస్తరిస్తారు. టోల్‌ప్లాజా వద్ద కాలహరణంపై వెల్లువెత్తిన విమర్శల నేపథ్యంలో హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ 2016 ఏప్రిల్ నుంచి ఫాస్ట్‌ట్యాగ్ పేరుతో ఎలక్ట్రానిక్ చెల్లింపుల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 450 టోల్‌ప్లాజాల వద్ద ఫాస్ట్‌ట్యాగ్ చెల్లింపుల విధానం అమల్లో ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్యాగ్-జీఎస్‌టీని కలిపి దేశంలోని అన్ని టోల్‌ప్లాజాల వద్ద అనుమతించే ఏర్పాటు చేయడంతో వీటి అవసరం బాగా పెరిగింది. దీంతో ఇవి వినియోగదారులకు సులభంగా అందుబాటులోకి తేవడానికి పెట్రోల్ బంకుల్లో కూడా విక్రయించాలని నిర్ణయించారు. అదేసమయంలో ఐఎంహెచ్‌సీఎల్ మైఫాస్ట్‌ట్యాగ్, ఐహెచ్‌ఎంసీఎల్ పీఓఎస్ పేరుతో రెండు మొబైల్ అప్లికేషన్లను కూడా ఈ కంపెనీ అందుబాటులోకి తెస్తోంది. ఈ యాప్స్ అందుబాటులోకి వస్తే వినియోగదారులు ఫాస్ట్‌ట్యాగ్‌లను తమ బ్యాంకు ఖాతాలతో అనుసంధానించుకుని యూపీఐ ప్లాట్‌ఫాం ద్వారా ఎప్పటికప్పుడు రీఛార్జి చేసుకోవచ్చు.

రైల్వే ప్రయాణికులపై ఆంక్షలు

న్యూఢిల్లీ: రైల్వే స్టేషన్లలో భద్రతను కట్టుదిట్టం చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. విమానాశ్రయాల్లో మాదిరిగా రైల్వే స్టేషన్లలో కూడా భద్రతా తనిఖీలు చేయబోతోంది. దీంతో ప్రయాణికులు తమ తమ రైళ్ళ కోసం నిర్దేశిత సమయం కన్నా కాస్త ముందుగా స్టేషన్లకు చేరుకోవలసి ఉంటుంది. తనిఖీల అనంతరం రైలు వద్దకు చేరుకుని, ప్రయాణించవచ్చు. విమాన ప్రయాణికులు విమానం రాకకు సంబంధించి ప్రకటిత సమయానికి కొద్ది గంటల ముందు విమానాశ్రయాలకు చేరుకోవలసి ఉంటుంది. ఈ పద్ధతినే రైల్వే స్టేషన్లకు కూడా వర్తింపజేయాలని భారతీయ రైల్వే శాఖ కృాఎషి చేస్తోంది. రైల్వే రక్షణ దళం డైరెక్టర్ జనరల్ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రైలు రైల్వే స్టేషన్‌కు చేరుకునే ప్రకటిత సమయానికి 15 నుంచి 20 నిమిషాల ముందు ప్రయాణికులు ఆ స్టేషన్‌కు చేరుకోవాలి. ఈ సమయంలో భద్రతాపరమైన తనిఖీలు పూర్తి చేస్తారు. తనిఖీల అనంతరం ప్రయాణికులు తమ రైలు ఎక్కి, ప్రయాణించవచ్చు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, కర్ణాటకలోని హుబ్లీ రైల్వే స్టేషన్లలో అత్యాధునిక భద్రతాపరమైన తనిఖీ యంత్రాంగాలను ఏర్పాటు చేశారు. మరో 202 రైల్వే స్టేషన్లలో ఈ విధానం అమలుకు ప్రణాళికలు రచించారు. రైల్వే స్టేషన్లలో కొన్ని ప్రాంతాలను మూసివేసి, సరిహద్దు గోడలు నిర్మించడంతోపాటు తెరిచి ఉన్నచోట ఆర్‌పీఎఫ్ సిబ్బంది కాపలాతో రక్షణ పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే విమానాశ్రయాలకు వెళ్ళే ప్రయాణికులు విమానాల రాకకు నిర్దేశించిన సమయం కన్నా రెండు లేదా మూడు గంటలు ముందుగా వెళ్ళవలసి ఉంటుంది. కానీ రైల్వే స్టేషన్లకు మాత్రం రైలు రాకకు నిర్దేశించిన సమయం కన్నా 15 నుంచి 20 నిమిషాల ముందుగా వెళ్ళాలి. కొంతమంది ప్రయాణికులు తమ ప్రయాణ సమయం కన్నా చాలా ముందుగా రైల్వే స్టేషన్లకు చేరుకుని ప్లాట్‌ఫామ్ వద్ద పడిగాపులు కాస్తుంటారు. దీంతో ఆ సమయంలో ప్రయాణించాల్సిన వారికి అక్కడ అసౌకర్యంగా ఉంటుంది. అందువల్ల విమానాశ్రయాల్లో మాదిరి ఇక నుంచి రైల్వే స్టేషన్లలో కూడా ఆంక్షలు విధించనున్నారు.

పన్ను వసూళ్లు పెంచండి

● అధికారులు కృషి చేస్తే వసూళ్లు పెరుగుతాయి ● ఆదేశించిన ప్రత్యక్ష పన్నుల బోర్డు ● వసూళ్ల వృద్ధి మందగించిందని ఆగ్రహం ● ఇప్పటికే 1.1 శాతం పన్ను వసూళ్ల లోటు



న్యూఢిల్లీ: ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెంచేందుకు అధికారులు గట్టిగా కృషి చేయాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) సూచించింది. వసూళ్ల వృద్ధిరేటు మందగించిందని లక్షిత సర్వేలు, ఉద్దేశ పూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడుతున్న వారిపై కోర్టు కేసులు వేయాలని ఆదేశించింది. ఐటీ శాఖలోని ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్లకు సీబీడీటీ ఛైర్మన్ సుశీల్ చంద్ర ఈ మేరకు లేఖ రాశారు. ఆర్థిక ఏడాది ముగిసేందుకు మరో మూడు నెలల సమయమే ఉందని అధికారులు వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రాంతీయ శాఖల వసూళ్ల సరళిని గమనిస్తే గతేడాది సాధించిన 15.6 శాతం వృద్ధికి 1.1 శాతం లోటుతో ఉన్నాం. చాలా ప్రాంతాల్లో ప్రతికూల వృద్ధి కనిపిస్తోంది. ఇది చాలా తీవ్రమైన అంశం. రికవరీ చేసేందుకు అధికారులు నడుం బిగించాలి. 2018, డిసెంబర్‌కు లక్షిత పన్ను వసూళ్ల శాతం 14.6 కాగా ప్రస్తుతం వృద్ధి 13.6 శాతంగా ఉంది. స్థూల వసూళ్లలో వృద్ధి 14.1 శాతంతో మెరుగ్గానే ఉన్నా బడ్జెట్‌లో అంచనా వేసిన రూ.11,50,000 కోట్లకు తక్కువే. పన్ను వసూళ్లు ఊపందుకొనేందుకు స్వాధీనం చేసుకున్న ఆస్తులు వేలం వేయడం, ఉద్దేశ పూర్వక ఎగవేతదారులపై కోర్టు కేసులు పెట్టడంపై అధికారులు దృష్టి సారించాలి. ఇతర వ్యూహాలు అమలు చేయాలి అని సుశీల్ చంద్ర లేఖలో ప్రస్తావించారు.

ట్యాక్స్ ఎగ్గొట్టినప్పుడు ఎవరిపైనైనా దాడులు తప్పవు: కుమారస్వామి



బెంగళూరు: కర్ణాటకలో సినీ నటులు, నిర్మాతల ఇళ్లపై జరుగుతున్న ఆదాయపు పన్ను శాఖ దాడులపై ముఖ్యమంత్రి కుమారస్వామి స్పందించారు. దాడులు రాజకీయ ప్రేరేపితం కాదని పేర్కొన్నారు. నటుల ఇళ్లపై జరుగుతున్న దాడులు రాజకీయ ప్రేరేపితం కాదు. అధికారులు వారి విధుల్లో భాగంగానే సోదాలు చేస్తున్నారు అని సీఎం స్పష్టం చేశారు. ఐటీ దాడులు ప్రతీ చోట జరుగుతున్నాయని, ట్యాక్స్ ఎగ్గొట్టినప్పుడు దాడులు జరుగుతుంటాయని అన్నారు. నటులు, నిర్మాతలైనంత మాత్రాన వారిని ప్రత్యేకంగా పరిగణించాల్సిన పనిలేదని, ఎవరైనా సరే చట్టాన్ని పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి జి.పరమేశ్వర మాట్లాడుతూ.. దాడులు రాజకీయ ప్రేరేపితం కాకుంటే, అందులో వివక్ష లేకుంటే తమకొచ్చిన అభ్యంతరం ఏమీ లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. నటులు శివరాజ్‌కుమార్, పునీత్ రాజ్‌కుమార్, సుదీప్, యశ్ ఇళ్లతోపాటు నిర్మాతలు సీఆర్ మనోహర్, రాక్‌లైన్ వెంకటేశ్, విజయ్ కిరిగందూర్ ఇళ్లపై ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. దాడులు ఇక్కడితో ఆగిపోలేదని, కొనసాగే అవకాశం ఉన్నట్టు అధికారులు చూచాయగా తెలిపారు.

విద్యార్థినులను వ్యభిచారులుగా మార్చిన కేసులో 17 మంది నేరస్థులేనన్న కడలూర్ కోర్టు

కడలూరు : తమిళనాడులో పాఠశాల విద్యార్థినులను మాయమాటలతో వ్యభిచార కూపం లోకి దింపిన కేసులో ఓ మత బోధకుడితో పాటు 16 మంది నేరస్థులేనని తమిళనాడులోని కడ లూరు మహిళా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వారికి శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని న్యాయ మూర్తి వెల్లడించారు. పూర్వపరాల్లోకి వెళితే, 2014 సంవత్సరంలో కడలూరు ప్రభుత్వ పాఠశా లలో 7, 8 తరగతి చదివే ఇద్దరు అమ్మాయిలు స్నేహితులు. వీరు పాఠశాలకు సమీపం లోని ఓ చిన్న షాపుకు వెళ్లి టిఫిన్లు, ఇతర తినుబండారాలు కొనుక్కుంటుండేవారు. దీంతో తన బండారం బయటపడుతుందన్న భయంతో బాలికను ఇంటిలోనే నిర్బంధించి, తొలుత ఆనందరాజ్‌తో, ఆపై తన స్నేహితులైన మోహన్ రాజ్, మదివాసన్‌లతో అత్యాచారం చేయించింది. ఆపై బాలిక తీవ్ర అస్వస్థతకు గురి కాగా, ఆమె 8వ తరగతి స్నేహితురాలిని పిలిపించింది. ఆ పాపపైనా పదే పదే అత్యాచారం చేయించి, ఇద్దరినీ రహస్యంగా వృద్ధాచలంలోని వ్యభిచార బ్రోకర్ కళకు అప్పగించింది. ఆమె, దిట్టకు డికి చెందిన మత బోధకుడు అరుల్ దాస్‌కు వారిని అప్పగించగా, అందరూ కలిసి విల్లుపురం, కడలూర్ జిల్లాల్లోని పలు లాడ్జీలు, అద్దె ఇళ్లకు తిప్పుతూ వ్యభిచారం చేయించారు. చివరకు వడలూర్‌లో ఉంటున్న సతీష్ కుమార్, తమిళరసిలకు వారిని అమ్మేయగా, ఒక రోజు బాలికలు తప్పించుకుని దిట్టకుడి పోలీ సుల వద్దకు చేరి, తాము పడ్డ వేదనను వివరించారు. దీంతో పోలీ సులు రంగంలోకి దిగి, నిందితు ల్లో ఇద్దరు మినహా 17 మందిని అరెస్ట్ చేశారు. కేసు విచా రణ అల స్యం అవుతోందని మద్రాస్ హైకోర్టులో విద్యార్థి నుల తర ఫున రిట్ దాఖలు కాగా, ఈ కేసును సీబీసీ ఐడీకి అప్పగిస్తూ, 2016 జూలై 4న హైకోర్టు నిర్ణయం తీసు కుం ది. ఆపై మొత్తం 19 మందిపై కడలూరు మహిళా కోర్టు లో చార్జ్ షీట్ దాఖలైంది. బాధిత విద్యార్థినులు కోర్టుకు హాజరై 17 మందినీ గుర్తించారు. ఆపై విద్యార్థినులకు పరిహారంగా రూ. 2 లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చిన కోర్టు, విచారణను పూర్తి చేసి, మత బోధకుడు అరుల్ దాస్ సహా 17 మంది నేరస్థులేనని తేల్చింది.



నేటి నుంచి పంచాయితీ పోరు షురూ..!

- మొదటి విడత నామినేషన్లు దాఖలు
- తొలి విడత 4,480 పంచాయతీల్లో ప్రక్రియ ప్రారంభం



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధిః నేటి నుంచి రాష్ట్రంలో పంచాయతీ పోరు షురూ కానుంది. మొదటి విడతలో 4,480 గ్రామ పంచాయతీలు, 39,832 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారు లు నేడు ఎన్నికల నోటీసులు జారీ చేయనున్నారు. దీంతో తొలి విడత నామినేషన్ల ప్రారంభం కానుంది. తర్వాత రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈ నెల 9 వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్లు స్వీకరించను న్నారు. 10న సాయంత్రం 5 వరకు నామినేషన్ల పరిశీలించనున్నారు. ఆ తర్వాత అర్హులైన అభ్యర్థుల జాబితాలను ప్రకటించను న్నారు. 11న సాయంత్రం 5వరకు నామినేషన్లపై అప్పీళ్లను స్వీకరించి, 12న వాటిని పరిష్కరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు 13న మధ్యాహ్నం 3 గంటలకు ముగియనుంది. ఆ తర్వాత బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. 21న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు తొలి విడత పోలింగ్ జరగనుంది.

అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి అప్పటికప్పుడు ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నికలు జరపనున్నారు. తొలి విడతలో 39 రెవెన్యూ డివిజన్లు, 197మండలాల పరిధిలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

స్నేహితురాలిని పెళ్లాడేందుకు

పది లక్షలతో యువతి లింగమార్పిడి




- మూడు నెలల కాపురం తరువాత వద్దు పొమ్మన్న భార్య
- హర్యానాలో ఘటన
- నిరుడు అక్టోబర్‌లో వివాహం
- చట్టపరంగా ముందుకు వెళతామన్న యువకుడి కుటుంబ సభ్యులు

చండీగఢ్ : చిన్నప్పుడు కలసి చదువుకున్న స్నేహితురాలిని పెళ్లాడేందుకు 21 ఏళ్ల యువతి లింగమార్పిడి చేయించుకుని పురుషుడిగా మారింది. మూడు నెలల కాపురం తరువాత భర్తకు షాకిచ్చిందా భార్య. తాను అతడితో కలసి ఉండేది లేదని తేల్చిచెప్పడంతో ఏమి చేయాలో తెలియని ఆ భర్త పోలీసులను ఆశ్రయించాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఢిల్లీలోని ఓ ఆలయంలో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. తాజాగా భర్తగా మారిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. తన భార్యను ఆమె తల్లిదండ్రులు ఇంటిలో బంధించారని, తనను కలిసేందుకు అనుమతించడం లేదని ఫిర్యాదు చేశాడు. తాము చదువుకున్నప్పుడే ప్రేమలో పడ్డామని, అప్పుడే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు. అయితే, స్వలింగ వివాహానికి పెద్దలు నిరాకరించారని పేర్కొన్నాడు. తమ పెళ్లికి పెద్దలు నిరాకరించడంతో లింగమార్పిడి చేయించుకోవాలని వారిలో ఒకరు నిర్ణయించుకున్నట్టు యువకుడిగా మారిన వ్యక్తి కుటుంబ సభ్యులు తెలిపారు. ఏడాది క్రితం ఢిల్లీలో పది లక్షల రూపాయల ఖర్చుతో లింగమార్పిడి చేయించుకున్నాడని, ఇందు కోసం తెలిసిన వారి వద్ద డబ్బులు అప్పు తెచ్చామని తెలిపారు. లింగ మార్పిడి అనంతరం గత ఏడాది అక్టోబర్‌లో ఢిల్లీలోని ఓ ఆలయంలో వివాహం చేసుకున్నట్టు వివరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే, ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. తాను అతడితో ఉండాలనుకోవడం లేదని భార్య చెప్పడంతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. ఇద్దరూ మేజర్లేనని పేర్కొన్న ఎస్పీ స్మితి చౌదరీ వారికి నిర్ణయం తీసుకునే హక్కు ఉందని అన్నారు. తమ వివాహానికి సంబంధించిన ఫోటోలను భర్త తమకు చూపించినట్టు చెప్పారు. అయితే, భార్య ఇప్పుడు అతడితో ఉండేందుకు అంగీకరించడం లేదని, తల్లిదండ్రులతోనే ఉంటానని చెబుతోందని ఎస్పీ వివరించారు. ఆమె మేజర్ కావడంతో నిర్ణయం తీసుకునే హక్కు ఆమెకు ఉందని పేర్కొన్నారు.

ఈ కేసును మూసివేయడం తప్ప మరో మార్గం లేదని పోలీసులు తెలిపారు. అయితే, ఇద్దరినీ కలిపేందుకు తాము చట్టపరంగా ముందుకు వెళతామని యువకుడి కుటుంబ సభ్యులు తెలిపారు.


అమెరికాలోని మిషిగాన్‌లో

తెలంగాణ వాసిపై కాల్పులు



మిషిగన్ : అమెరికాలోని మిషిగాన్‌లో తెలంగాణ వాసిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబాబాద్‌కు చెందిన పూస సాయికృష్ణపై దుండగులు కాల్పులు జరిపారు. ఓ రెస్టారెంట్‌లో పార్శిల్ తీసుకుని బయటకు వస్తుండగా అతనిపై దుండగులు కాల్పులు జరిపారు. అతని వద్ద ఉన్న డబ్బు, గుర్తింపు కార్డులు సహా కారును అపహరించుకుపోయారు. ఈ కాల్పుల్లో సాయికృష్ణ కుడిచేతికి బుల్లెట్ గాయమైంది. కాగా, మిషిగాన్‌లోని లోరెన్స్ టెక్ యూనివర్శిటీలో ఎంఎస్ చదువుతున్నాడు.

కుంభమేళాలో పాల్గొనే భక్తులకు ఇన్సూరెన్స్



అలహాబాద్ : కుంభమేళాలో పాల్గొ నే భక్తులకు ఇన్సూరెన్స్ కవరేజ్ ఇవ్వా లని యోచిస్తున్నట్లు ఉత్తర్ ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య వెల్లడించారు. ఈ నెల 15 నుంచి ప్రయాగ్ రాజ్ వద్ద మొదలయ్యే 49 రోజుల ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించామని శని వారం వెల్లడించారు. ప్రపంచంలో నే అత్యధిక మంది భక్తులు హాజరయ్యే వేడుకగా ఈ కుంభమేళా గుర్తింపు పొందింది. 'కుంభమేళాకు హాజరయ్యే భక్తులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనే ఆలోచనలో ఉన్నాం. నేను ప్రయాగ్ రాజ్‌లో ఎన్నో కుంభమేళాలను చూశాను. ఈ సన్నద్ధతపై పూర్తి స్థాయి ధీమాగా ఉన్నాను. ఒక్కరికి చిన్న గాయం కూడా కాదని నా నమ్మకం. అందరూ వారి కుటుంబాలతో సహ హాజరు కావాలి. 192 దేశాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తారు. వారి కోసం 1.20 లక్షల టాయిలెట్లు సిద్ధం చేశాం. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 4,300 కోట్ల బడ్జెట్ కేటాయించింది' అని వెల్లడించారు. ఈ మేళా సందర్భంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలిపారు.

ఆ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్ నాథ్, ఇతర నాయకులకు ఆహ్వానం పంపామని ఓ ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

పామును పోలిన లెగ్గింగ్స్ ధరించిన భార్య పొరబడి చావబాదిన భర్త



మెల్‌బోర్న్ : ఫ్యాషన్ వెర్రి తలలు వేస్తే ఏమవుతుందో చెప్పేందుకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ. ఆస్ట్రేలి యాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఏమి జరిగిందంటే... దుస్తులు కొనేందు కు షాపింగ్‌కు వెళ్లిన ఓ యువతి అక్కడ పాము డిజైన్లతో కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన లెగ్గింగ్స్‌ను చూసి మనసు పారేసుకుంది. వెరైటీగా ఉండ డంతో ఓ జత కొనుగోలు చేసింది. భర్తను ఆట పట్టించేందుకు రాత్రి వాటిని ధరించి నిద్రపోయింది. అయితే, రాత్రి ఎందుకో ఆమె గదిలోకి వెళ్లిన భర్తకు బెడ్‌పై రెండు పాములు కదలాడుతున్నట్టు కనిపించింది. పరిశీలించి చూసి పాములే అనుకుని భయపడ్డాడు. వెంటనే చప్పుడు చేయకుండా ఇంటిలో ఉన్న బేస్‌బాల్ బ్యాట్ అందుకుని బలంగా కొట్టాడు. బ్యాట్ దెబ్బకు ఆమె కెవ్వు మంటూ కేకలు వేసింది. అయితే, ఆమె కూడా పాములను చూసి భయప డిందనుకుని మరో దెబ్బ వేశాడు. ఈసారి బాధతో విలవిల్లాడుతూ అవి పాము లు కావని, తన కాళ్లని చెప్పడంతో భర్తకు విషయం బోధపడింది. బ్యాట్ దెబ్బల కు తాళలేక కన్నీరు పెట్టుకున్న ఆమెను వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. ఆమె కాళ్లకు స్కాన్ చేసిన వైద్యులు ఎముకలు విరిగినట్టు తేల్చారు.

నటి నికిత ఆకస్మిక మృతి



భువనేశ్వర్ : బుల్లి తెర నటిగా విశేష ప్రేక్షక ఆదరణ చూరగొన్న నికిత (30) శనివారం ఆకస్మికంగా కన్ను మూశారు. ప్రమాదవశాత్తు ఆమె జారి పడడంతో తలకు బలమైన గాయం తగిలింది. దీంతో హుటాహుటిని ఆమెను కటక్ మహ నగరంలో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చలన చిత్రాలు, బుల్లి తెర ధారావాహికల్లో ఆమె నటన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. ఏసీపీ నికితగా ఆమె పాత్రలో జీవించి అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సాధించారు. 100 పైబడి ఆల్బమ్స్‌లో ఆమె నటించారు. 'అఖి ఖొల్లిబాకు డొరొ లగ్గుచి' చిత్రంతో ఆమె నట జీవితానికి శ్రీకారం చుట్టారు. 'గూండా', 'చోరీ చోరీ మొన్నొ చోరీ' వంటి ఒడియా చలన చిత్రాల్లో ఆమె నటించారు. నికిత ఆకస్మిక మరణంతో ఓలీవుడ్, బుల్లి తెర రంగాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. 'గూండా' చలన చిత్రం ఆమె చివరి సినిమాగా మిగిలింది. నటుడు లిపన్ సాహుతో 2 ఏళ్ల కిందట ఆమెకు వివాహం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

కొడుకు కోసం చంద్రబాబు డ్రామా



అడగలేదని చెప్పారు. రాష్ట్రం పంపే ప్రతి బిల్లుకు నిధులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో శాంతి భద్రతలు సరిగా లేవని, కాకినాడలో బిజెపి మహిళా కార్యకర్తపై సీఎం దురుసుగా ప్రవర్తించారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రధాని దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ప్రధాని కేరళలో కూడా పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. నాయకులు ఎప్పుడైతే సహనం కోల్పోయి ఎదుటి వారిపై దాడులకు దిగుతారో అప్పుడే వారిలో ఓటమి భయం పట్టుకున్నట్లని వ్యాఖ్యానించారు. దాడులకు పార్టీ శ్రేణులు భయపడాల్సిన పని లేదని, దేశం కోసం నిస్వార్థంగా పని చేసే కార్యకర్తలు బిజెపి సొంతమని మోడీ అన్నారు.

కేరళలో పర్యటించనున్న ప్రధాని మోడీ : ప్రధాని నరేంద్ర మోడీ కేరళలో పర్యటించనున్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ అధి నాయకత్వం కదులుతోంది. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కేరళలో పర్యటించి, బహిరంగ సభల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నెల 15న కొల్లాం వేదికగా జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర నిధులతో నిర్మించిన కొల్లాం బైపాస్ రహదారిని ఆయన ప్రారంభిస్తారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఆ తరువాత 27న మరోసారి త్రిస్సూర్ వేదికగా భారతీయ జనతా యువ మోర్చా కార్యక్రమంలోనూ ప్రధాని మోడీ పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరో పక్క ఫిబ్రవరిలో అమిత్ షా కేరళలో వివిధ బహిరంగ సభల్లో పాల్గొంటారని సమాచారం. రాష్ట్రంలో మోడీ, అమిత్ షా పర్యటనలతో బిజెపి కార్యకర్తల్లో నూతనోత్తేజం వస్తుందని, శబరిమల అంశంలోనూ పార్టీ వర్గాలు చురుగ్గా పాల్గొంటాయని భావిస్తున్నారు.

తమిళనాడులో ఘోర ప్రమాదం :10 మంది దుర్మరణం



చేసుకుంది. స్థానిక సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఖాజీపేట, రెడ్డిపల్లి, మంతూరు, చింతకుంట గ్రామాలకు చెందిన 15 మంది అయ్యప్ప మాలలు వేసుకుని శబరిమలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో తమిళనాడులోని పుద్దుకోట్టై గ్రామం వద్ద కంటైనర్ లారీనీ డీకొంది. దీంతో వాహనంలో ప్రయాణిస్తున్న 10 మంది అయ్యప్పస్వాములు అక్కడికక్కడే మృతి చెందగా మిగతా వారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. మిగతా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ఉందని సీఐ పేర్కోన్నారు. మృతి చెందిన వారిలో మంతూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్, నరేష్, శ్యామ్, క్రిష్ణ (రెడ్డిపల్లి), సాయి(చింతకుంట), అంజనేయులు(చింతకుంట), ఖాజీపేటకు చెందిన నాగరాజు, కుమార్, నరేష్, వాహన డ్రైవర్ శ్యామ్‌లు ఉండగా తీవ్రగాయాలైన బాధితులు శ్రీశైలం, రాజు, భూమాగౌడ్, వెంకటేశ్, రమేష్‌లు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే : విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి తమిళనాడులో జరిగిన సంఘటన బాధతో కూడుకుందని, మనసు నిబ్బరం చేసుకోని ఉండాలని ఓదార్పునిచ్చారు. ప్రభుత్వం ద్వారా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మృత దేహాలను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు మురళిధర్‌యాదవ్, రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ సీఐ సైదులులు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో తమిళనాడుకు వెళ్లినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విషాదకరమైన సంఘటన చోటుచేసుకోవడం పట్ల ఎమ్మెల్యే కంటతడి పెట్టారు.

సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి : తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లాకు చెందిన 10మంది మృతి చెందడంపట్ల సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై సీఎం ఆరా తీశారు. క్షతగాత్రులకు సరియైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

అయ్యప్ప భక్తుల మృతిపై హరీష్ దిగ్భ్రాంతి : తమిళనాడులోని పుదుకొట్టైలో జరిగిన అయ్యప్ప భక్తుల ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 10 మంది మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం ప్రకటించారు. పుదుకొట్టై కలెక్టర్ గణేశ్ తో ఫోన్ లో మాట్లాడిన హరీశ్ రావు, క్షత గాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్దేశించారు. మృత దేహాలు స్వస్థలాలకు చేరేలా ఏర్పాట్లు చేయాలని పుదుకొట్టై కలెక్టర్ ను కోరారు. మెదక్ జిల్లా నర్సాపూర్, హత్నూర్ మండలాల పరిధిలోని మంతూర్, కాజీపేట, హాజీపూర్ గ్రామాలకు చెందిన 10 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమని, భక్తులు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని హరీశ్ రావు సూచించారు.

బాబు అవినీతి చక్రవర్తి



కొనసాగింది. మాణిక్యపురం మీదుగా ఇచ్ఛాపురం మండలంలోకి పాదయాత్ర ప్రవేశి స్తుంది. పాదయాత్రలో పెద్దఎత్తున జనం అర్జీలతో జగనన్నకు కలిసారు. మహిళా నాయకులు కూడా జగన్ యాత్రలో పాల్గొని అడుగులో అడుగు వేసారు. యువతలు పాదయాత్రలో పాల్గొంటూ సన్నాయి మేళాలు ద్వారా ఆహ్వానం పలికారు. దారిపొడవు నా పెద్దఎత్తున వై.యస్.జగన్‌కు ఘనస్వాగతం లభించింది. మరో రెండు రోజుల్లో పాదయాత్రఇచ్ఛాపురంలో ముగయనుంది. ఇప్పటికే పాదయాత్ర ముగింపు కార్యక్రమ పనుల్లో ఇచ్ఛాపురం నాయకులు నిమగ్నమయ్యారు. జిల్లాకు చెందిన నేతలు కూడా అక్కడే తిష్ఠ వేసారు. మాజీ మన్త్రులు, ధర్మానప్రసాదరావు, తమ్మినేని సీతారాం,మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నాయకత్వంలో కేడర్‌అంతా ఇచ్ఛాపురానికిచేరుకుంది. సుదీర్ఘ చర్త్రి నమోదుచేసిన ప్రజా సంకల్పయాత్రకు ఇచ్ఛాపురంలో ఈనెల 9వతేదీన ముగయనుంది. రాష్ట్ర నలుమూలలనుంచి ఈ ముగింపు కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ కేడర్ హాజరవుతుంది. జిల్లాలో ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ప్రజా సంకల్పయాత్రపూర్తిచేసింది. పకడ్బందీ ఏర్పాట్లు ఆఖరి ఘట్టానికి వైసీపీనేతలు చురుకుగా అడుగులు వేస్తున్నారు.

గిన్నిస్ పోలవరం

సాధించబోతోంది. చైనాలోని త్రీగార్జెస్ ప్రాజెక్టు కాంక్రీట్ పనుల రికార్డును 'పోలవరం' ఇప్పటికే అధిగమించింది. తాజాగా దుబాయ్‌లోని అబ్దుల్ వాహిద్ బిన్ షబీబ్ , రాల్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన 21,580 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులను అధిగమించేందుకు నవయుగ ఇంజనీరింగ్స్ సిద్ధమైంది. ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఈ అపూర్వ ఘట్టానికి శ్రీకారం చుట్టనున్నారు. అప్పటినుంచి సోమవారం ఉదయం ఆరు గంటల లోపు 28,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను వేయడాన్ని లక్ష్యంగా పెట్టుకొన్నారు. అదే జరిగితే 'నవ యుగ' మరో ప్రపంచ రికార్డును ఛేదించినట్టే. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రతినిధి రిషినాథ్ బందం శుక్రవారం సాయన్త్రమే పోలవరం చేరుకొంది. స్వతన్త్రంగా వచ్చిన సివిల్ ఇంనీరింగ్ ప్రతినిధులు, జాతీయ మీడియా సంస్థలు, స్థానిక మీడియా సంస్థలతో ఈ ప్రాంతం సందడిగ మారింది. ఈ అద్భుత క్షణాల కోసం ఉత్సుకతతో వీరంతా ఎదురు చూస్తున్నాయి. వీరందరి కోసం ప్రాజెక్టు స్థలంలో తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేశారు. ప్రపంచ రికార్డు నమోదులో భాగంగా గిన్నిస్ బందం కాంక్రీటు ప్రతి గంటకు ఎంత వేస్తున్నారనేది పరిగణనలోకి తీసుకొంటుంది. ఆ వివరాలను ఎప్పటికప్పుడు టెలి వీడియోల ద్వారా లండన్‌లోని కేంద్ర కార్యాలయానికి చేరవేస్తుంది. కాంక్రీటు వేసే దశ్యాలను ప్రతి 15 నిమిషాలకు ఒకసారి రికార్డు చేస్తారు. ఈ బందంలోని ఎనిమిదిమంది న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. కాంక్రీటుకు కావల్సిన ముడి పదార్థాలు, భారీ యంత్రాలు సిద్ధం అయ్యాయి. ప్రస్తుతం పోలవరం వద్ద 10 బ్లాచింగ్ యూనిట్లు ఉన్నాయి. ఈ బ్లాచింగ్ పాయింట్ ద్వారా ఒక గంటకు 1560 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు సిద్ధం చేయొచ్చు. ఇలా సిద్ధమైన కాంక్రీటును స్పిల్ చానల్‌కు తరలించడానికి 70 ట్రాన్సిక్ మిల్లర్లు, 20 ఎడిటర్లు, 20 డంపర్లు, 5 టెలిబెల్టులను సిద్ధం చేశారు. స్పిల్ చానల్‌లో సుమారు 350 బ్లాకుల్లో కాంక్రీటు వేయడానికి ఏర్పాట్లు చేశారు. శనివారం సాయన్త్రం నాటికి 320 బ్లాకుల్ని రెడీ చేశారు. ఈ బ్లాకుల్లో కాంక్రీట్‌ను నింపేందుకు 2 లక్షల బస్తాల సిమెంట్, 40 క్యూబిక్ మీటర్‌ల మెటల్, 2 లక్షల క్యూబిక్ మీటర్‌ల మేర ఇసుకను సిద్ధం చేసినట్టు ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్ వివరించారు. ఈ కాంక్రీటులో కలపడానికి 200 టన్నుల యార్డ్ మిక్చరు కూడా ఉందన్నారు. ప్రతీ క్యూబిక్ మీటరుకు 4 కేజీలు చొప్పున ఈ యార్డ్ మిక్చరు కలపనున్నారు.

వడి వడిగా అడుగులు: పోలవరం సాగు నీటి ప్రాజెక్టు పూర్తయితే, 38.78 లక్షల ఎకరాలకు సాగునీరు 540 గ్రామాలకు చెందిన 28.5లక్షల మందికి తాగునీరు అందనున్నది. అదేవిధంగా 960 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి కానున్నది. పోలవరం సాగు నీటి ప్రాజెక్టులో అత్యంత కీలకమైన స్పిల్‌వే కుడి ఫ్లాంక్ 1128.4 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి 48 రేడియల్ గేట్లు అమర్చుతారు. 16 మీటర్ల వెడల్పు, 20.84 మీటర్ల ఎత్తు కలిగిన ఈ రేడియల్ గేట్లు హైడ్రాలిక్ విధానంలో పనిచేస్తాయి. అదేవిధంగా 1000 మీటర్ల వెడల్పు 2920 మీటర్ల పొడవు కలిగిన స్పిల్ చానల్ ద్వారా 50 లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు బయటకొస్తాయి. మొత్తం కాంక్రీట్ 36.79 లక్షల క్యూబిక్ మీటర్ల మేర వేయాలి. ఇందులో ఇప్పటికే 21.48 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేశారు. పోలవరం పని స్థలంలోనే కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఏబీ పాండ్యా అధ్యక్షతన డ్యామ్ డిజైన్ రివ్యూ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. డ్యామ్ డిజైన్ రివ్యూ కమిటీ సమావేశంలో గ్యాప్ 1, గ్యాప్ 3కు సంబంధించిన డిజైన్లను సమీక్షించారు.

నవయుగ ఇంజనీరింగ్స్ మైలురాళ్లు: 2018 జూన్ 10, 11 తేదీలలో స్పిల్‌వే, స్పిల్ చానల్ కోసం 11,158 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేశారు. 2018 నవంబరు 25-26 తేదీల్లో స్పిల్‌వే, స్పిల్ చానల్ కోసం 11,298 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేశారు. 2018 డిసెంబరు 15-16 తేదీల్లో స్పిల్‌వే, స్పిల్ చానల్ కోసం 16,368 క్యూబిక్ మీటర్ల మేర కాంక్రీట్ వేశారు. మొత్తంగా 2018లో 12 నెలల కాలంలో 16,64,397 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేశారు.

మొదటి పేజీ తరువాయి

మోడీ విఫలుడు

వల్లే మూడేళ్లలో రూ.44వేల కోట్ల లాభం వచ్చిందన్నారు. బీజేపీ-కోడికత్తి పార్టీ రెండూ ఒక్కటేనని చంద్రబాబు ఆరోపించారు. రాఫెల్‌లో భారీ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. మోదీ, కేసీఆర్, జగన్ ఏపీపై పడ్డారని ఆయన మండిపడ్డారు. కేంద్రం ఏపీకి సాయం చేయదని, మనం ఏదైనా చేద్దామంటే ఇక్కడి పార్టీలు అడ్డుపడుతున్నాయన్నారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళ్దామనుకుంటే అడ్డుపడ్డారని, గుజరాత్‌ను ఏపీ దాటి పోతోందని మోదీకి భయం పట్టుకుందని చంద్రబాబు అన్నారు.

పుష్పక విమానాలు మళ్లీ వస్తాయి : పునాదిపాడులో మంచి వాతావరణం ఉందని, ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్, వైద్య శిబిరాలు, వెటర్నరీ క్యాంపులు అన్ని బాగున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. జిల్లాకు ఎలక్ట్రికల్ వాహనాలు వచ్చాయని అన్నారు. ఇటీవల కియా మోటారు కారు చూశానని, అందులో ప్రయాణం చాలా బాగుందన్నారు. రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నాయని, వాటిని ఏ విధంగా కాపాడుకోవాలోనని ఆలోచిస్తున్నామన్నారు. విభజనతో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చంద్రబాబు అన్నారు. విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టు ఉందని, అప్పటి ప్రధాని హామీ మేరకు తెలంగాణలో ముంపుకు గురవుతున్న ఏడు మండలాలు ఏపీకి ఇవ్వాలని, లేకపోతే పోలవరం ప్రాజెక్టుకు అడ్డంకులు వస్తాయని మోదీతో అన్నానని, ఆ ఏడు మండలాలు ఇస్తేనే ఏపీ సీఎంగా ప్రమాణం చేస్తానని, లేకపోతే చేయనని గట్టిగా చెప్పానని.. ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ రోజు ఏడు మండలాలు రాకపోతే ఇవాళ పోలవరం కట్టేవాళ్లం కాదని ఆయన అన్నారు.




మాయల ఫకీరును సైతం మాయం చేయగల ఘనుడు మోడీ : మంత్రి జవహర్

విజయవాడ, సూర్య బ్యూరో : అధికారమే పరమావధిగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, తెలుగు ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకోవాలని చూస్తున్నారు. రాష్ట్రంలో అడుగు పెట్టే ధైర్యంలేక వీడియో కాన్ఫరెన్సుల పేరుతో తెలుగు ప్రజలను వంచించే కుట్రలకు తెరలేపారని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ దేశంలోని వ్యవస్థలన్నీ నాశనం చేశారు. మతిలేని నిర్ణయాలు తీసుకుంటూ మేకిన్ ఇండియా అంటున్నారన్నారు. వెన్ను దన్నుగా ఉంటామని వెన్నుపోటు పొడిచారన్నారు. అచ్చేదిన్ అంటూ 130కోట్ల ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. దేశాన్ని పీడించడమే బీజేపీ సిద్ధాంతం అనే స్థితికి తీసుకొచ్చారన్నారు. మాయల ఫకీరు సైతం సిగ్గుపడేలా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. దేశానికి చేసిందేమీ లేక, నిలదీసిన తెలుగువారిపై కక్షగట్టి వ్యవహరిస్తున్నారన్నారు. జీరోతో మొదలైన రాష్ట్రాన్ని నాలుగున్నరేళ్లలో దేశంలోనే టాప్ అనేలా మార్చిన చంద్రబాబుపై విమర్శలు చేస్తూ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. పగలూ రాత్రి కష్టబడి నిర్మించుకుంటున్న నవ్యాంధ్రపై అన్ని విషయాల్లో కొర్రీలు పెడుతూ విషం చిమ్ముతున్నారన్నారు. లోకేశ్ తన శాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారన్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. అలాంటి వారిపై విమర్శలు చేసి సాధించేదేమీ లేదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రధాని స్థాయి వ్యక్తి రాష్ట్ర హక్కులపై పచ్చి అబద్దాలు మాట్లాడుతుంటే, కనీసం నోరెత్తలేని దౌర్భాగ్య స్థితిలో జగన్ ఉన్నారన్నారు. వైసీపీ కరపత్రిక నిజం అన్నదే విస్మరించిందన్నారు. ప్రభుత్వంపై, తెలుగుదేశం పార్టీపై విషం చిమ్మడమే ధ్యేయం అన్నట్లు అభూతకల్పనలు సష్టిస్తోందన్నారు. సొంత జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చీకటి మిత్రుడు మోడీ నీళ్లు చల్లితే, భాధ్యతగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

సీమ ప్రగతికి సరికొత్త 'రన్వే'


- ఓర్వకల్లు విమానాశ్రయం, రాయలసీమకు జీవనాడి
- రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ, అంతర్జాతీయ వైమానిక అనుసంధానతను పెంచాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- రేపు ఓర్వకల్లు (కర్నూలు) విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న సీఎం
- 18 నెలల్లో రూ.110 కోట్లతో 1010 ఎకరాల్లో ఎయిర్ పోర్ట్ అభివృద్ధి: అజయ్ జైన్



విజయవాడ, సూర్య బ్యూరో : విమానయానరంగంలో పెట్టుబడులకు 2022 నాటి కల్లా ఆంధ్ర ప్రదేశ్ తొలి గమ్యస్థానంగా మారనుందని , ఇందుకోసం పెద్ద ఎత్తున ప్రపంచ శ్రేణి మౌలికసదుపాయాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. తద్వారా రాష్ట్రంలో 2022 కల్లా గణనీయమైన ఆర్థికాభివద్ధితో పాటు ఉద్యోగాల కల్పన, ప్రజలకు ఆదాయం సమకూరనుందని పేర్కొన్నారు. వనరులు సమద్ధిగా ఉన్న రాయలసీమ ప్రాంతం, విమానాశ్రయాలను అభివద్ధి చేయడం ద్వారా పరిశ్రమలు, ఆర్థికాభివద్ధికి గమ్య స్థానంగా మారడం ఖాయమని సీఎం స్పష్టం చేశారు. ఓర్వకల్లు (కర్నూలు) విమానాశ్రయ ప్రారంభాన్ని ఆ దిశగా వేస్తున్న భారీ ముందడుగుగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. చంద్రబాబు ఈ నెల 8న ఓర్వకల్లు (కర్నూలు) విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. విమానయాన రంగంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా 2022కల్లా రాష్ట్రం నుంచి ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ గమ్యస్థానాలకు నమ్మకమైన, నిరాటంకమైన వైమానిక అనుసంధానతను పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. వెనకబడిన రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాల్లో పెద్దఎత్తున ఆర్థికవద్ధి, ఉపాధి కల్పనలో విమానయానరంగానిది కీలకపాత్ర అన్నారు. "విమానాశ్రయాలు అభివద్ధి కేంద్రాలుగా పనిచేస్తాయి. రాష్ట్రం మొత్తం ఎయిర్ కనెక్టివిటీని పెంచడం ద్వారా తయారీ, పర్యాటకం, వ్యాపారాలు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు వద్ధి చెందుతాయి. ఫలితంగా విమానాశ్రయ సమీప ప్రాంతాలు గణనీయంగా వద్ధి చెందుతాయి" అని సీఎం చెప్పారు. "విమానయాన రంగం ఆర్థికవద్ధి ఫలితాలు సమాజంలోని అన్నివర్గాలకు ప్రత్యేకించి నిరుపేదలకు కూడా దక్కాలి. ఇదే నాలక్ష్యం"అని చంద్రబాబు స్పష్టంచేశారు. రాయలసీమ జిల్లాలను ఆధునిక, అభివద్ధి చెందిన ప్రాంతాలుగా మార్చడంలో ఓర్వకల్లు(కర్నూలు) విమానాశ్రయం కీలక ప్రాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. "ఓర్వకల్లు విమానాశ్రయం రాయలసీమకు జీవనాడిగా మారుతుంది. ఈ ప్రాంతంలో విలువైన ఖనిజాలు, ఇతర సహజ వనరులు పుష్కలంగా ఉండడంతో కచ్చితంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంది. ఈ విమానాశ్రయం వల్ల భవిష్యత్తులో విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లడానికి కర్నూలు వాసులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిపోతుంది" అని చంద్రబాబు తెలిపారు. విజయనగరం జిల్లా భోగాపురంలో, నెల్లూరు జిల్లా దగదర్తిలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలను అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కుప్పంలో చిన్న విమానాశ్రయం అభివద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వివిధ జిల్లా కేంద్రాల్లో హెలీప్యాడ్లను అభివద్ధి చేయనున్నట్లు వివరించారు. రాయలసీమ ప్రాంత అభివద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. "రాయలసీమను ఆర్థికాభివద్ధి కేంద్రంగా మార్చడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తునాను. అనంతపురంలో కియా మోటార్స్ కార్ల తయారీని ప్రారంభించింది. ప్రతిష్ఠాత్మక కడప ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేశాం. కర్నూలులో మెగా విత్తన పార్కును ఏర్పాటు చేస్తున్నాం. సీమ ప్రాంతం నుంచి కరవును పారద్రోలే లక్ష్యంతో పనిచేస్తున్నాం.ఇప్పటికే పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పని ప్రారంభించాము, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తాం. ఇటీవల గోరకల్లు రిజర్వాయర్ను పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశాం. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా కష్ణా నీటిని రాయలసీమకు మళ్లించనున్నాం. సాగునీటి కొరతను అధిగమించేందుకు కష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేయనున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఓర్వకల్లు(కర్నూలు) విమానాశ్రయం గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు అని.. 1010 ఎకరాల్లో రూ.110 కోట్ల వ్యయంతో ప్రభుత్వం దీన్ని రికార్డు స్థాయిలో 18 నెలల్లోనే పూర్తి చేసిందని ఇంధన శాఖ, ఐఅండ్ఐ, ఏపీసీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు. ఈ విమానాశ్రయం 3సీ కేటగిరీలో ఉందని, ఏటీఆర్-72, బాంబార్డియర్ క్యూ-400 వంటి భారీ కార్గో విమానాలను కూడా నిర్వహించే సామర్థ్యం ఉందని తెలిపారు. 2000 మీటర్ల రన్వే ఉందని, విమానాల పార్కింగ్కు 4 యాప్రాన్లు ఉన్నాయని వివరించారు.



జగన్‌పై మండిపడ్డ మంత్రి లోకేష్



తిరుపతి, సూర్య ప్రతినిధి : ప్రతిపక్ష నేత జగన్‌పై మంత్రి లోకేష్ మండిపడ్డారు. 420, 840 కలిసి తమ అవినీతి పత్రిక డైరెక్షన్‌లో జగన్-కసాయి దొంగలు అనే పుస్తకం వేశారని ఆయన తెలిపారు. మహామేత హయాంలో జలగన్న దోచుకున్న లక్ష కోట్ల అవినీతి సామ్రాజ్యం వ్యాపారాల్లో వచ్చిన లాభం, వడ్డీలు లెక్కేసుకొని పుస్తకం వేశారని లోకేష్ దుయ్యబట్టారు. రాష్ట్ర బడ్జెట్ కంటే ఎక్కువ అవినీతి జరిగిందని అంటున్న జలగన్న, కేర్ ఆఫ్ అడ్రెస్ త్వరలో పిచ్చాసుపత్రి కాబోతోందని లోకేష్ ఆరోపించారు.

వైఫల్యాలపై వీధి నాటకాలు ప్రదర్శిస్తాం



సినీ నటుడు పృథ్వీ

విశాఖపట్నం, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను సామాన్య ప్రజలకు తెలిసేలా త్వరలో వీధి నాట కాల ప్రదర్శనలు చేపడతామని సినీ నటుడు, వైసీపీ నేత పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు వస్తున్న ఆదరణ మరే నేతకు చూడలేదన్నారు. పాదయాత్ర ముగిసిన తర్వాత వీధి నాటకాల ప్రదర్శనలు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, చంద్రబాబు చేసిన అక్రమాలు ప్రజలకు తెలియజేస్తూ, ఏ రకంగా మోసం చేశారో వివరిస్తామని చెప్పారు. చంద్రబాబుకు మహిళలు అంటే గౌరవం, నిబద్ధత లేదని విమర్శించారు. ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఏ విధంగా క్లీన్ స్వీప్ అయిందో, రాబోయే ఎన్నికల్లో ఏపీలో వైసీపీ క్లీన్ స్వీప్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఏ హామీని నెరవేర్చలేదు-సినీనటుడు కృష్ణుడు: గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని సినీ నటుడు, వైసీపీ నేత కృష్ణుడు ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ప్రపంచంలో మరే నాయకుడు చేయని పాదయాత్ర వైఎస్ జగన్ చేస్తున్నారని ప్రశంసించారు. త్వరలోనే వీధి నాటకాల ప్రదర్శన ద్వారా ప్రచారం చేపడతామన్నారు. తమతో పాటు సినీ నటుడు పోసాని కృష్ణ మురళి, అరుణ్ కుమార్, ఇతర మహిళా నటులు పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్ర విభజన అన్యాయంగా జరిగింది



- ప్రభుత్వ పథకాలు అమలు పారదర్శకత ఉండాలి
- పరుగెత్తే నీటిని నడిపించేలా, నడిచే నీటిని నిలబెట్టేలా ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారు
- కష్టాలు, ఇబ్బందులు ఉన్నా సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధిస్తున్నాం

మంత్రి నారా లోకేష్

సత్యవేడు, సూర్య ప్రతినిధి : 2014లో రాష్ట్ర విభజన అన్యాయంగా జరిగింది, ముఖ్యమంత్రి అనుభవంతో నేడు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా జరగని రీతిలో మన రాష్ట్రంలో జరుగుతున్నాయని రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖమంత్రి నారాలోకేష అన్నారు. ఆదివారం మధ్యాహ్నం సత్యవేడు నియోజకవర్గము పిచ్చాటూరు మండల కేంద్రంలో పిచ్చాటూరు పంచాయితీ జన్మభూమి మావూరు కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతిని వెలిగించి, మాతెలుగుతల్లి ప్రార్థన గీతం అనంతరం సభలో ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలు అమలు పారదర్శకత ఉండాలని నూటికి వంద శాతం ప్రజలు సంతప్తిగా ఉండాలని ముఖ్యమంత్రి ఫోన్లో మీతో మాట్లాడుతుంటారు, మీరు చెప్పే స్పందన మాకు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారని నిరంతరం ప్రజాసంక్షేమమే ఆయన ఆశయం అని అన్నారు.రాజధాని లేని, లోటు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పడింది, అయినా ఇచ్చిన మాట మేరకు దేశంలో రాష్ట్రం చేయని రైతు రుణమాఫీ 24 వేల కోట్లు చేశారని అన్నారు. 2014లో 200 రూ పింఛన్లు ఉమ్మడి రాష్ట్రంలో 50 లక్షల మందికి ఇస్తుంటే దాన్ని 1000 రూపాయలకు పెంచి నవ్యాంధ్ర లో 54 లక్షల మందికి పారదర్శకంగా బయోమెట్రిక్ ద్వారా ఇస్తున్నామని అన్నారు.ద్వాక్రా మహిళలకు పాసుపుకుంకుమ పేరుతో రూ.10 వేలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి దే నాని అన్నారు.పోలవరం విభజన చట్టంలో జాతీయప్రాజెక్టు అని ఉంటే 2014లో 10 శాతం పూర్తి అయితే నేడు 68 శాతం పూర్తి చేసి రూ 10 వేలకోట్లు ఖర్చు చేస్తే కేంద్ర ఇంకా రూ.3500 కోట్లుఇవ్వలేదు. నదుల అనుసంధానంతో పట్టుసీమ చేపట్టి కష్ణాడెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం కష్ణాజలాలను రాయలసీమ జిల్లాలకు వాడుకుంటున్నాం అని అన్నారు. సోమవారంను పోలవరంగా మార్చి హోదా కోసం 30 సార్లు పోలవరం పర్యటించారు. ముఖ్యమంత్రి అనేక సార్లు ఢిల్లీ వెళ్లారు, స్పందనలేదు అన్నారు. రాష్ట్రములో నీటికొరత తీర్చడానికి 62 ప్రాజెక్టులు చేపట్టి 17 పూర్తి చేసాం, గోదావరి, కష్ణా జలాల పవిత్ర సంఘం మాదిరి జిల్లా కు మహాసంఘమం రానున్నది అన్నారు. పరిగెత్తే నీటిని నడిపించేలా, నడిచే నీటిని నిలబెట్టేలా ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రూ.5500 కోట్లు వెచ్చించి 22 వేల కీమీ సిసిరోడ్లు వేసామని అన్నారు. పట్టణాల అభివద్ధికి దీటుగా గ్రామాల్లో ఎల్.ఈ.డి.లు, అంగన్ వాడీలు, నీరు చెట్టు, పంటకుంటలు, ఇంటింటి చెత్త సేకరణ చేపడుతున్నామని అన్నారు.కేంద్రం ప్రత్యేక ప్యాకేజి, ప్రత్యేక హోదా అడిగితే కేంద్రం కక్ష సాధింపు చేస్తున్నారు అన్నారు.


ఆస్తుల పంపిణీ...

సి.జె.ఎఫ్..భూములు 133.62 ఎకరాలు 233 మందికి మంత్రి చేతుల మీదుగా రైతులకు పంపిణీ జరిగింది. కరూరు 29, ముడియురు42, నిర్వాయి 162 మంది మండల రైతులకు లబ్ది కలిగింది. పిచ్చాటూరు పంచాయతీలో ఎన్టీయార్ గహాల పట్టాలు 2017-18 సం.2, 2018-19 సం.3 తో పాటు 2019'-'20 గాను మంజూరు పత్రాలు 8 మందికి పత్రాలు పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్దిదారులకు పంపిణీ జరిగింది.

ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు...

రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం, రూ.33 లక్షలతో నిర్మించిన మండల మహిళా సమాఖ్య భవనం, రూ.53 లక్షలతో నిర్మించిన సిడిపివో కార్యాలయ భవనం, 15.3 కిలోమీటర్లు 468 లక్షలతో నిర్మించిన మండల సిసి రోడ్లును ప్రారంభించారు. ప్రారంభోత్సవాలతో పాటు మండలంలో 5.51 కిలోమీటర్ల బి టి, సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. మంత్రి ప్రసంగానికి ముందు లైవ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రసంగం వీక్షించారు. ముఖ్యమంత్రి వివరిస్తూ విభజన పద్ధతిగా జరగలేదు, పోలవరం చట్టంలో పెట్టారు. ముంపు మండలాల తెలంగాణా నుండి మార్చుమని కోరి నేడు అడ్డంకులు లేకుండా డబ్బులు ఇవ్వకున్నా పనులు చేస్తున్నామని అన్నారు. నదుల అనుసంధానంతో రాయలసీమ కు నీళ్లు ఇవ్వవలుగుతున్నాము. అభివద్ధి సంక్షేమ రెండూ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న, జెసి 2 చంద్రమౌళి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు


ఒక్కపైసా అయినా కేటాయించారా



వైసీపీ నేత బాలశౌరి

విజయవాడ, మేజర్‌న్యూస్:కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో పోలవరం ప్రాజెక్టు కడుతూ, తానే దానిని కడుతున్నాని చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ మచలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్త వల్లభనేని బాలశౌరి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతి సోమవారం పోలవరానికి వెళ్లి హడావుడి చేసి తానే ఆ ప్రాజెక్టును కడుతున్నట్లు బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. దివంగనేత వైఎస్సార్‌పై నమ్మకంతో పోలవరం ప్రాజెక్టుకు రైతులు భూములు ఇచ్చారన్నారు. వైఎస్సార్ హయంలో ఆరువేల కోట్లు ఖర్చు చేసి పోలవరం కాలువలు తవ్విస్తే, ఇప్పుడు చంద్రబాబు వచ్చి మోటార్లు పెట్టి స్విచ్ ఆన్ చేసి అదే పట్టిసీమ అంటున్నారని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదికి చంద్రబాబు నాయుడు వంగి వంగి నమస్కారాలు పెట్టి పోలవరాన్ని లాక్కున్నారని ఆరోపించారు. కోర్టు ఈ కేసును ఎన్ఐఏకి ఇస్తే గుమ్మడికాయల దొంగ ఎవరంటే చంద్రబాబు అన్నట్లుగా ఉంది నేటి పరిస్థితి ఉందన్నారు. పరిటాల రవి హత్య కేసును సీబీఐకి ఇవ్వాలని టీడీపీ డిమాండ్ చేస్తే 24 గంటల్లో సీబీఐ దర్యాప్తునకు అప్పజెప్పిన ఘనత వైఎస్సార్‌దని ప్రశంసించారు. ఏ తప్పు చేయలేదు కాబట్టే వైఎస్సార్ అలా చేశారన్నారు. టీడీపీ తప్పు చేయలదేని భావిస్తే ఎన్ఐఏ విచారణకు అంగీకరించాలన్నారు.

చంద్రబాబును కలిసిన నటుడు అలీ




అమరావతి,సూర్యబ్యూరో: సీఎం చంద్రబాబును నటుడు అలీ కలిశారు. చంద్రబాబుతో అలీ ఏకాంతంగా అరగంట పాటు సమావేశమయ్యారు. చంద్రబాబుతో భేటీ అనంతరం జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కలవబోతున్నారు. ఇటీవల అలీ వైసీపీలో చేరుతున్నట్టు వార్తలు గుప్పుమన్నాయి. ఇప్పుడు అలీ, చంద్రబాబును కలవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. అలీ వైసీపీ కండువా కప్పుకోబోతున్నారని విస్తృతంగా ప్రచారం జరిగింది గత నెల 28న విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్, అలీ కలుసుకోవడంతో అప్పటి నుంచి అలీ వైసీపీకి వెళ్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ వ్యాఖ్యలను నిజం చేస్తూ అలీ వైసీపీ తీర్థం పుచ్చుకోబోతున్నారని ఆయన సన్నిహితులు చెప్పారు.

ఓటుకు చేటు తెస్తున్న నోటు : ఎ.పి.ఎడిటర్స్ అసోసియేషన్



విజయవాడ, సూర్య బ్యూరో : ఎన్నికల్లో ధన ప్రభావం తగ్గకపోతే దేశ ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని ఎ.పి.ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.ఆర్. కృష్ణంరాజు అన్నారు. ఓట్ల కొనుగోలు, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చడానికి ఆయన నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ 2004లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో 30 శాతం మంది కోటీశ్వరులు కాగా వారి సంఖ్య 2014 నాటికి 82 శాతానికి పెరిగిందన్నారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్.) అంచనా ప్రకారం 2014 లోక్‌సభ , అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలు అనధికారికంగా సుమారు 35వేల కోట్ల రూపాయలు వ్యయం చేశాయని 2009 ఎన్నికలతో పోల్చితే ఇది 20వేల కోట్ల రూపాయలు ఎక్కువన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ అనధికార వ్యయం 50వేల కోట్ల రూపాయలు దాటే అవకాశం ఉందని ఆయన అంటూ దీనిలో ఎక్కువ భాగం ఓట్ల కొనుగోలుకు వెచ్చించబోతున్నారన్నారు. ప్రపంచంలో మరే దేశంలోనూ ఓట్ల కొనుగోలుకు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం లేదన్నారు. రాజకీయాల్లోకి వస్తున్న ధనవంతుల విజయావకాశాలు సాధారణ అభ్యర్థుల కన్నా 20 రెట్లు ఎక్కువగా ఉన్నాయని ఎ.డి.ఆర్. తెలియజేసిందని ఆయన అంటూ ధన ప్రభావం కారణంగా చట్ట సభల్లో మేధావులు, ప్రజాసంఘాల నాయకులు ప్రవేశించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎన్.వి.ప్రసాదబాబు, అశోక్ కుమార్, సైకం భాస్కరరావు, డాక్టర్ దుగ్గరాజు శ్రీనివాస్, పొక్కులూరి సుబ్బారావు, తుర్లపాటి నాగభూషణం, చేకూరి సత్యనారాయణ రాజు, వలివర్తి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఏ విచారణపై భయమెందుకు



వైసీపీ నేత అనంత వెంకట్రామిరెడ్డి

అనంతపురం, మేజర్‌న్యూస్:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన హత్యాయత్నం వెనుక సీఎం చంద్రబాబు నాయుడు హస్తం ఉందని మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్రకు మద్దతుగా సంఘీభావ యాత్ర చేపట్టిన ఆయన ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు అప్పగిస్తే చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఈ కేసు నుంచి తప్పించుకోవడానికే చంద్రబాబు ఎన్ఐఏ విచారణకు సహకరించలేదని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబు ఎన్ఐఏ విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ఓ చారిత్రాత్మక ఘట్టమని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఏ నాయకుడు ఇంత సుదీర్ఘ పాదయాత్ర చేపట్టలేదని తెలిపారు. వైఎస్ జగన్‌తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఎలక్ట్రానిక్స్‌రంగంలో ఏపి నంబర్ 1గా ఉండాలి

మంత్రి నారా లోకేష్



చిత్తూరు, సూర్య ప్రతినిధి : శ్రీ సిటీలోని ఫాక్స్ కాన్ మొబైల్ తయారీ కంపెనీని మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2015లో ఫాక్స్ కాన్ కంపెనీ కార్యకలాపాలు ప్రారంభం. ఇప్పటి వరకూ 7.5 కోట్ల మొబైల్ ఫోన్లు తయారు చేసిన ఫాక్స్ కాన్ 15 వేల మంది మహిళలకి ఒకే చోట ఉద్యోగాలు. ఎలక్ట్రానిక్స్ తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ 1గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీకి రావడం రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి వచ్చిన మీ అందరితో మాట్లాడటం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2014 రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి సారి కొంతమంది పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రం గురించి వివరించి పెట్టుబడులు పెట్టాలి అని ఆహ్వానించానన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకం ఉంచి ఫాక్స్‌కాన్ సంస్థ మొదట పెట్టుబడి పెట్టిందన్నారు. ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు యుద్ధ ప్రాతిపదికన అనుమతులు కేటాయిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యంరావాలి అప్పుడే దేశం అభివద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ పని చేస్తున్న 15 వేల మందిలో ఎక్కువ శాతం వారికి ఇదే మొదటి ఉద్యోగం. కష్ట పడి పనిచేస్తే మీకు అద్భుతమైన అవకాశాలు వస్తాయన్నారు. రాబోయే 20 ఏళ్లలో మన దేశంలో ట్రిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ వినియోగం ఉండబోతుందన్నారు. అందులో 50 శాతం ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్ లో తయారు అయ్యేలా కంపెనీలు తీసుకురావాలి అని టార్గెట్‌గా పెట్టుకున్నామన్నారు. కేవలం అసెంబ్లింగ్ మాత్రమే కాదు పూర్తి స్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ ఆంధ్రప్రదేశ్ లో జరిగేలా ఎకో సిస్టమ్ అభివద్ధి చేస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో విడిభాగాల తయారీ కంపెనీలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. విడి భాగాల తయారీ కంపెనీలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ కి రాబోతున్నాయి. తిరుపతి సిలికాన్ సిటీగా మారబోతుందన్నారు. ఒక్క తిరుపతిలోనే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీలో 85 శాతం మంది ఉద్యోగులు మహిళలే. త్వరలోనే ఫాక్స్ కాన్ కంపెనీ విస్తరణ కూడా జరగబోతుందన్నారు. 30 శాతం అధికంగా ప్రొడక్షన్ పెంచబోతున్నారన్నారు. 2014కి ముందు ఒక్క మొబైల్ ఫోన్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో తయారు కాలేదన్నారు. కానీ ఇప్పుడు దేశంలో తయారు అవుతున్న 10 ఫోన్లలో 3 ఫోన్లు మన రాష్ట్రంలో తయారు అవుతున్నాయన్నారు. ఒక్క మొబైల్స్ మాత్రమే కాకుండా, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ కూడా ఆంధ్రప్రదేశ్‌లో జరిగేలా కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కి తీసుకొస్తున్నామన్నారు. శ్రీ సిటీ యాజమాన్యం కంపెనీలు వేగంగా ఏర్పాటు చేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఫాక్స్ కాన్ సంస్థ ఏర్పాటుకి వంద రోజుల్లోనే ఫెసిలిటీ సిద్ధం చేసిన ఘనత శ్రీ సిటీ యాజమాన్యానికి దక్కుతుందన్నారు.

శ్రీ నగరాల ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపకార వేతనం పంపిణీ

చైర్మన్ కొరగంజి జగన్



విజయవాడ, సూర్య బ్యూరో : శ్రీ నగరాల ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఛైర్మన్ కొరగంజి జగన్ ఆధ్వర్యంలో 116 మంది నగరాల కులస్తులకు (బిసి) ఒక్కొక్కరికి 800 చొప్పున ఉపకారవేతనం అందించారు. విద్యార్థినీ విద్యార్థులకు 96 మందికి ఇంటర్ నుండి పిజి వరకు ఉపకారవేతనం 2,500 నుండి 5 వేలు చొప్పున 3 లక్షల 30 వేలు పంపిణీ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మెరిట్ సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా 5 వేలు అందించారు. ఈ సందర్భంగా కొరగంజి జగన్ మాట్లాడుతూ నగరాల కులస్తులు ఏ స్థాయిలో వున్నాగానీ ఉన్నత విద్యలో సొసైటీ తరపు ఆర్థిక సాయం అందిస్తామని ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకుని తల్లిదండ్రులు నగరాల కులస్తుల ప్రతిష్టను ఉన్నతస్థాయి శిఖరాలకు చేరేలా ఎదగాలని కొరగంజి జగన్ ఆకాంక్షించారు. ఉపకార వేతనాలతోపాటు పుస్తకాలు, పెన్నుల కిట్ పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వే లాది మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. వె ల్ఫేర్ సొసైటీకి సంబంధం లేకుండా వ్యక్తిగతంగా పేద విద్యార్థులకు కొరగంజిట్రస్ట్ ద్వారా ముగ్గురికి ఆర్థిక సాయం, ఎన్నో సాంఘిక సంక్షేమ, సేవా కార్యక్రమాలు, పేదలకు కొరగంజి క్యాంటీన్ వాహనం ద్వారా ఆహారపథకాన్ని అందించామని తెలిపారు. 1100000 రూపాయలు విరాళాలు అందించిన దాతలందరికీ సంస్థ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్.రామకృష్ణ, సహాయ కార్యదర్శి రాంపిళ్ళ వరప్రసాద్, ఉపాధ్యక్షులు బంకా వెంకటరామారావు, కోశాధికారి బంకా హనుమంతరావు, చొక్కర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఏజెన్సీలో పెరిగిన చలి తీవ్రత



విశాఖపట్నం,సూర్యబ్యూరో: విశాఖ ఏజెన్సీలో చలితీవ్రత పెరిగింది. రోజు రోజుకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు విశాఖ ఏజెన్సీలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు చేశారు. మినుములూరులో 6, పాడేరులో 8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పాడేరులో దట్టంగా పొగమంచు కమ్మేసింది. దీంతో ఉదయం, రాత్రిసమయాలలో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు.

కేంద్ర సహకారంపై ముఖా ముఖికి సిద్ధమా..!


- చంద్రబాబుకు సోము వీర్రాజు సవాల్
- అన్ని రాష్ట్రాల కంటే ఏపి అభివృద్ధికి నిధుల వరద

కర్నూలు, (ఎమ్మిగనూరు) , మేజర్ న్యూస్ : నాలుగున్నారేళ్లుగా రాష్ట్రానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ని వేల కోట్లు అభివృద్ధికి అందించిందో లెక్కలతో తెల్చి చెప్పకుందాం.. ప్రజా కోర్టులో ముఖా ముఖిగా కూర్చుద్దాం.. ముఖ్యమంత్రి సిద్దంగా ఉంటే తన విసిరిన సవాన్‌ను స్వీకరించి ముఖా ముఖి నిర్వహించుకునేందుకు సన్నదం కావాలని భాజాపా జాతీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు సవాల్ విసిరారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో కర్నూలు పార్లమెంట్ 7 నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలతో ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన విడియోకాన్ఫిరేన్స్‌కు ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏపిని విభజించి నాశనం చేసన సోనియాతో జత కట్టి కాంగ్రెస్‌తో కాపురం చేయడం రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. రెండు ఏకరాల్లో ఉన్న చంద్రబాబు 2 లక్షల కోట్లకు ఎలా అధిపతి అయ్యారంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి 7.60 లక్షల ఇళ్లు అందిస్తే కేవలం 1.50 లక్షల ఇళ్లను నిర్మించి చేతులు దులుపుకున్న చంద్ర బాబు కాదా అని దుయ్యబట్టారు. ఏ రాష్ట్రానికి ఇవ్వని నిధులు ఏపి రాష్ట్రా నికి ఇచ్చామన్నారు. ఎల్ఇడి బల్బుల నుండి తిరుపతి, విశాఖ, కాకినాడ పట్టణాలను స్మార్ట్ సిటీగా రూపొందిస్తున్న ఘనత చంద్రబాబు దేనన్నారు.లోకేష్ బాబును ముఖ్యమంత్రి గా చేసేందుకు చంద్రబాబు నాయుడు తహతహలాడుతూ నక్క అనందబాబులాంటి గుంట నక్కలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రైతులకు సోలార్, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కు తుందన్నారు. రాష్ట్రంలో లా అండ్ అర్డర్ ను తొక్కేసి భాజాపా నాయకులను గృహా నిర్భదం చేయడం, దాడులు చేయించ డం, భాజాపా ము ఖ్య నేతల ఇళ్ల పై రాళ్లు రువ్వించడం లాంటి నీచరాజకీ యాలు చంద్రబాబుకే దగదన్నారు .ఈ సమావేశంలో భాజాపా నాయకులు కపిలేశ్వరయ్య, మురహరి రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దేశంలో దుష్ట రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు

- పని చేయరు, పని చేయమంటే కేసులతో బెదరిస్తున్నారు
- ప్రశాంతమైన రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెంచుతున్నారు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :దేశంలో దుష్ట రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. 'జన్మభూమి– మా ఊరు' ఐదో రోజు నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సీఎం ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ నేతలు పనిచేయరని, పనిచేయమంటే కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. అఖిలేష్, మాయావతి పొత్తు పెట్టుకున్నారన్నారు. మరుసటి రోజే సిబిఐ కేసులు పెట్టారు. బిఎస్ పి,ఎస్ పి నేతలపై దాడులు చేయిస్తున్నారన్నారు. పద్ధతిలేని రాజకీయాలను చేస్తున్నారన్నారు. కేరళలో మత విద్వేషాలు రెచ్చగొట్టారన్నారు. బాంబులు, దాడులు, అల్లర్లు సష్టిస్తున్నారన్నారు. ప్రశాంతమైన రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెంచుతున్నారన్నారు. నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఏపికి నిధులు ఇవ్వడం లేదు. ఏపి ప్రజల హక్కులను కాలరాస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి నేతలు పనిచేయరు. పని చేయమంటే కేసులతో బెదిరిస్తున్నారన్నారు. లాలూచి రాజకీయాలను చేస్తున్నారు. వీటన్నింటినీ అధిగమించి పనులు చేస్తున్నామన్నారు. ధర్మం మన వైపే ఉందన్నారు. అందుకే అన్నీ సానుకూల ఫలితాలు. జాతీయంగా, అంతర్జాతీయంగా అవార్డులు వస్తున్నాయన్నారు. ఆదివారం కూడా జన్మభూమిలో ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. ఇది నిజంగా స్ఫూర్తిదాయక సమయం. తిత్లి తుపాన్ బాధితుల సేవల్లో ఇదే స్ఫూర్తి కనబరిచారన్నారు. ఇబ్బందిగా కాకుండా సేవా దక్పథంతో పాల్గొంటున్నారన్నారు. సంక్రాంతి పండుగకు మరోరోజు అదనంగా సెలవు ఇస్తామన్నారు. 4వ రోజున ప్రజల భాగస్వామ్యం బాగా పెరిగిందన్నారు. మండల కేంద్రాల్లో 7,18,000మంది, గ్రామాల్లో 25,46,000 మంది పాల్గొన్నారన్నారు. మొత్తం 32,64,000మంది పాల్గొన్నారన్నారు. దాదాపు 5లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 40వేల మంది ఫాకల్టీ హాజరయ్యారన్నారు. 1,31,408 ఫిర్యాదులు వచ్చాయన్నారు. తొలిరోజు 20లక్షల మంది పాల్గొన్నారన్నారు. 4వ రోజు 30లక్షల మంది పాల్గొన్నారన్నారు. రోజురోజుకూ ప్రజల నుంచి స్పందన పెరుగుతోందన్నారు. వైద్య శిబిరాలకు,వెటర్నరీ క్యాంపులకు మంచి స్పందన ఉందన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. ప్రజల్లో ఉత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో పరిష్కారం, సమర్ధ పర్యవేక్షణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో అమెరికా, చైనా, ఇండియాలదే అగ్రస్థానం. ప్రపంచ స్థాయిలో తొలిరెండు స్థానాల్లో మనం ఉంటామన్నారు. సమాజ హితం కోసం మనం పనిచేస్తున్నామన్నారు. ప్రపంచానికే నమూనాగా రాష్ట్రాన్ని చేస్తున్నామన్నారు. పరిశ్రమలు,సేవారంగాన్ని అభివద్ధి చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రముఖులంతా రాష్ట్రానికి వస్తున్నారు. ప్రపంచం దష్టి ఆంధ్రప్రదేశ్ పైనే ఉందన్నారు. దేశానికే మార్గదర్శకంగా ఉన్నామన్నారు. గ్రామ సభల్లో పశుగ్రాస కొరత,తాగునీటి కొరతపై చర్చించాలన్నారు. పరిష్కార మార్గాలు అక్కడికక్కడే అన్వేషించాలన్నారు. అంతర్జాతీయ ప్రముఖులంతా రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ప్రపంచం దష్టి ఏపీపైనే ఉందని, దేశానికి మార్గదర్శకంగా ఉన్నామని చెప్పారు.

ఢిల్లీ వెళ్లనున్న సీఎం చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్లను న్నారని సీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ పర్యటనలో టీడీపీ ఎంపీలతో సమావేశం కానున్నారు. కేంద్రంతో పోరాటంపై ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేస్తారు. ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు, పోలవరం, వెనుకబడిన జిల్లాల నిధులపై ఎంపీలతో బాబు చర్చించనున్నారు.

పిఠాపురంలో 9న మంత్రి లోకేష్ పర్యటన



కాకినాడ, సూర్య ప్రతినిధి : రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 1.30గంటలకు పిఠాపురం నియోజకవర్గంలో మంత్రి లోకేష్ రూ.35 కోట్ల వ్యయంతో నిర్మించిన పిఠాపురం సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని, పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఉప్పాడ సెంటర్ వద్ద జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సభ ఏర్పాట్లను పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పరిశీలించారు.


పేదల జీవితాలకు చంద్రన్న పథకాలు భరోసా

- కష్టకాలంలో కూడా ఆగని నవ్యాంధ్ర అభివృద్ధి
- కరవు రహిత రాష్ట్రమే చంద్రన్న ధ్యేయం
- ప్రాజెక్టు నిర్మాణాల పూర్తికి ప్రత్యేక చర్యలు
- లాభసాటి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- జముకుల దిన్నెలో మంత్రి శిద్ధాకు ప్రజలు బ్రహ్మారథం
- ప్రత్యేక హారతులతో నిరాజనం పలికిన మహిళలు
- రూ 4 కోట్లతో గ్రామంలో అభివృద్ధిపనులు
- జముకుల దిన్నె గ్రామంలో జన్మభూమి సభలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు



దర్శి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఆదివారం దర్శి మండలంలోని జముకుల దిన్నే గ్రామంలో జరిగిన జన్మ భూమి మావూరు కార్యక్రమానికి రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో ఆర్ధిక లోటు ఉన్నప్పటికీ 24 వేల కోట్ల రూపాయలతో రైతులకు రుణమాఫీ అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్టాన్ని కరువు రహిత రాష్ట్రాముగా తయారు చేయాలనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానం చేపట్టారన్నారు. రాష్ట్రంలో గోదావరి నది ని పట్టిసీమ ద్వారా కష్ణానదికి అనుసంధానం చేశారన్నారు. కష్ణానదిని పెన్నానదికి అనుసంధానం చేయడానికి నకిరేకల్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షకోట్ల రూపాయలు అవినీతి చేశారన్నారు. ప్రతిపక్ష నేత 40 వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి ప్రతి శుక్రవారం సి.బి.ఐ .కోర్ట్ చుట్టూ తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ఆ అభివద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు ఆదరించాలన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జూన్ నాటికి సాగునీరు, త్రాగునీరు అందించడానికి ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వేగవంతం గా పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని 3 వేల కోట్ల రూపాయలతో అభివ ద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శిలో 30 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూలు ను ఏర్పాటు చేశామన్నారు. 2 కోట్ల రూపాయల తో పార్క్ ను ఏర్పాటు చేశామన్నారు. దర్శిలో సిమెంటు రోడ్డులు, సెంట్రల్ లైటింగు, ఫైర్ స్టేషన్, మినీ స్టేడియం, వంటివి అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.కురిచేడు లో30 కోట్ల రూపాయల తో సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దొనకొండ ప్రాంతం రాబోయే రోజుల్లో వేగవంతం గా అభివద్ధి చెందుతుదని ఆయన అన్నారు. దొనకొండలో 280 చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో పరిశ్రమలు స్థాపించడానికి శంఖుస్థాపన కార్యక్రమం చేశామన్నారు. రాజంపల్లి నుండి శ్రీరాంపురం వరకు 3 కోట్ల రూపాయలతో బి.టి రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. జముకుల దిన్నే గ్రామంలో 74 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డులు ఏర్పాటు చేశామన్నారు. 70 లక్షల రూపాయలతో మెటల్ రోడ్డులు, 10 లక్షల రూపాయలతో సైడ్ల కాలువలు ఏర్పాటు చేశామన్నారు. ఇంకను గ్రామంలో మిగిలిన సిమెంటు రోడ్డులు పూర్తి చేయడానికి 20 లక్షలు, పాఠశాల ప్రహరిగొడ నిర్మాణం కోసం10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి 25 మందికి పట్టాదారు పాస్ వుస్తకాలను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారవుశెట్టి పాపారావు, కనీస వేతనాలు అమలు బోర్డ్ డైరెక్టర్ శోభారాణి,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సూరే చిన్న సుబ్బారావు, ఎంపీపీ వూసల సంజీవయ్య, వైస్ ఎంపీపీ మారం శ్రీనివాస్ రెడ్డి,దర్శి మండల పార్టీ అధ్యక్షుడు నారవుశెట్టి పిచ్చ య్య, దర్శి మాజీ ఎంపీపీ ఫణిదవు వెంకట్రామయ్య, మాజీ సర్పంచిసుబ్బారావు, గొర్రె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు : సిపిఐ



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఈ నెల 8, 9 తేదీలలో 2 రోజులపాటు చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దారుణంగా క్షీణించిందన్నారు. దీని దుష్ప్రభావం కార్మికవర్గంపై పెద్ద ఎత్తున పడుతోంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 4 లేబర్ కోడ్లుగా మారుస్తోంది. కనీస వేతనాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మార్చడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం కార్మికవర్గానికే కాక దేశంలోని రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు కూడా నష్టం కలిగించే విధానాలను అవలంబిస్తోందన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆత్మహత్యలు చేసుకొనే దుస్థితి నెలకొందన్నారు. దేశ ప్రజలకు నష్టం కలిగించేలా పెద్ద నోట్లరద్దు, జీఎస్టీ, ప్రభుత్వ రంగ బ్యాంకులను నాశనం చేసేలా ఎఫ్ఆర్‌డిఐ చట్టం తదితర విధానాలను అవలంబిస్తోందన్నారు. సిపిఎస్ ను కొనసాగిస్తున్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నది. ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయుటలో భాగంగా 15మంది కోటేశ్వరులకు 4.50లక్షల కోట్లు బ్యాంకు రుణాలను ఎత్తివేసిందన్నారు. కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలు చేయాలన్నారు. ఈ సమ్మెను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ పిలువునిస్తున్నదన్నారు

శ్రీవారి ట్రస్టుల్లోకి రూ.204 కోట్లు



తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమలేశుడి పేరిట సేవా కార్యక్రమాలు చేపట్టే వివిధ ట్రస్టుల్లోకి గత ఏడాది కాలంలో (2018లో) రూ.204.65 కోట్లు విరాళాలు చేరాయి. ఇందులో ఒక్క అన్నప్రసాదం ట్రస్టుకే రూ.99 కోట్లు చేకూరడం విశేషం. 2017లో లభించిన విరాళాలతో పోలిస్తే గత ఏడాదిలో రూ.27 కోట్లు అధికంగా వచ్చాయి. ట్రస్టుల వారీగా పరిశీలిస్తే 2018 జనవరి నుంచి డిసెంబరు వరకు ఎస్వీ అన్నప్రసాదం టస్టుకు రూ.99.38 కోట్లు విరాళంగా లభించింది. అలాగే బాలాజీ ఆరోగ్య వరప్రసాదనికి రూ.39.97 కోట్లు, బర్డ్‌కు రూ.13.41 కోట్లు, ఎస్వీ గోసంరక్షణకు రూ.14.66 కోట్లు, ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు రూ.12.78 కోట్లు, ఎస్వీ సర్వశ్రేయ నిధికి రూ.7.53 కోట్లు, ఎస్వీ విద్యాదానానికి రూ.8.36 కోట్లు, ఎస్వీ వేదపరిరక్షణకు రూ.5.44 కోట్లు, శ్రీనివాస శంకరనేత్రాలయకు రూ.2.14 కోట్లు, హేరిటేజ్ అండ్ల ప్రిజర్వేషన్‌కు రూ.98 లక్షలు అందాయి.

కష్టపడి పనిచేస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతాం

- పిల్లలకు ఎంతో స్ఫూర్తి నిచ్చిన సత్యార్థి
- సృజనాత్మకతతో కూడిన పరిశోధనలను ప్రోత్సయిస్తాం
- ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :జీవితంలో కష్టపడి, ఇష్టపడి పనిచేస్తే ఉన్నత స్థానాలకు ఏదుగుతారని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉద్భోదించారు. ఆదివారం అత్కూరులోని స్వర్ణ భారత్‌ట్రస్ట్ ఆవరణలో జరిగిన మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఉపరాష్ట్రపతి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ కష్టపడి పనిచేసి రాష్ట్రపతి కాగలిగారని. మోడి శక్తివంతమైన భారత దేశానికి ప్రధానమంత్రి కాగలిగారని, కైలాశ్ సత్యార్థి నోబెల్‌శాంతి బహుమతి పొందగలిగారని, సతీశ్‌రెడ్డి పిన్నవయస్సులోనే డిఆర్‌డివో ఛైర్మన్ స్థాయికి ఎదగగలిగారని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే అత్యంత సమర్ధవంతంగా పని చేస్తున్నట్రస్ట్ లలో ఒకటిగా స్వర్ణ భారత్‌ట్రస్ట్ పని చెయ్యడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఇబ్బందులు ఉన్న సేవ ఆగకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ రోజు కార్యక్రమంలో పాల్గొననని, ఈట్రస్ట్ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానన్నారు. కష్టపడి, ఇష్ట పడి పని చేస్తే ఏదైనా సాధించగలమని, మనకిచ్చిన పని మనం చేసుకుంటూ ముందుకు వెళితే దేశానికి సేవ చేసినట్లే అని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరోగ్య భారత్, స్వచ్ఛ భారత్ సాధన ద్వారా భారతదేశం శక్తి వంతం అవుతుందని అందుకు అందరు కష్టపడి పని చేయాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో ఎవరి పని వారు చేయడం దేశ భక్తి అని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని సేవ సంతప్తిని ఇస్తుందని అన్నారు. జన్మభూమి కోసం తప్పనిసరి ఖర్చు చేయాలన్నారు. కన్న తల్లీని, జన్మభూమిని, మాతభాషను మరువరాదన్నారు. సమాజానికి సేవ చేయాలనే చిన్న ఆశయంతో స్వర్ణ భారత్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, నేడు అది ఎంతో వద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. యువత అవకాశాలను అందివుచ్చుకోవాలని విదేశాలకు వెళ్ళండి అక్కడ సంపాదించండి తిరిగి మాతదేశానికీ వచ్చి సేవచేయండి. అన్నారు. బాలల హక్కులకోసం పనిచేస్తున్న కైలాష్ సత్యార్థి దేశానికి గర్వకారణమని, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని అన్నారు. 18 వేల మంది బాల కార్మికులను బాని సత్వం నుండి విముక్తి చేసిన మహావ్యక్తి అని వెంకయ్యనాయుడు కొనియాడారు. దేశంలో అత్యంత ప్రతిభ కలిగిన జి.సతీష్‌రెడ్డి డిఆర్‌డి ఓ ఛైర్మన్‌గా అతి పిన్న వయస్సులో చేరుకున్నారని, త్వరలోనే అబ్దుల్ కలాం స్థాయికి చేరుతారని తాను చెప్పినా మాట నిజం అవుతుందని అన్నారు.రక్షణ రంగానికి సంభందించిన వస్తువులను ఇతర దేశాలకు మన దేశం ఎగుమతి చేసే స్థాయికి రావాలనేది నా కోరిక అని. దానిని సురేష్ రెడ్డి నెరవేరుస్తాడని వెంకయ్యఅన్నారు. ప్రతి ఒక్కరూ వారికి చెందిన రంగాలలో నైపుణ్యం అభివద్ధి కార్యక్ర మాలలో భాగస్వామ్యం కావాలి. స్వామి వివేకానంద చెప్పిన మాటలను పేర్కొం టూ మనం ఏదో మహాత్ కార్యం కోసం పుట్టామని అనుకోవాలని తెలిపారన్నారు.

పిల్లలకు ఎంతో స్ఫూర్తి నిచ్చిన సత్యార్థి:కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ ఇది గొప్ప అవకాశం, ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా భావిస్తున్నాను. సమాజంలో మార్పు రావాలనే దక్పథం మీలో నాకు కనిపించింది, ఇది నాకు మరింతగా స్ఫూర్తి కలుగ చేసింది. ఎమ్.వెంకయ్య నాయుడును ఒక రాజకీయ నాయకులుగా చూసాను, ఇక్కడ వారి పిల్లల గ్రామీణ ప్రాంతాల్లో యువతకుట్రస్ట్ ద్వారా ప్రోత్సహకం ఇవ్వడం జరుగుతోంది. మానవత్వం, కరుణా మూర్తి భవించిన మహిళగా దీప వెంకట్‌ట్రస్ట్ నిర్వహణ కోసం కషి చేస్తున్నారు. చూ స్తున్న సమస్యలకు పరిష్కారం చూపేట్రాస్ట్ పనిచేస్తోంది. మా తండ్రి పోలీస్‌గా పని చేసే వారు. మా నాన్న కోరిక మేరకు మా తల్లి నన్ను ఇంజనీర్ చదివిం చారు. బాల కార్మిక వ్యవస్థ, బానిస వ్యవస్థను నిర్మూలించేందుకు పనిచేస్తు న్నారు. మన దేశ మహానుభావులైన స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, నెహ్రూ, శివాజీ, రాణాప్రతాప్, అశోకుడు, వంటి ఎందరో మహానుభావుల డీఎ న్ఏ నాలో ఉంది. వారి స్ఫూర్తితో ఉద్యమిద్దాం. స్వర్ణ భారత్ మిషన్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలని కైలాష్ సత్యార్థి పిలువు ఇచ్చారు.

సజనాత్మకతతో కూడిన పరిశోధనలను ప్రోత్సయిస్తాంసతీశ్ రెడ్డి:డిఆర్‌డిఓ ఛైర్మన్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం రక్షణరంగంలో స్వయం సమద్ధిసాధన దిశగా రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందుకు నిదర్శనంగా సూపర్ సోనిక్ క్షిపణి బ్రమోస్ స్థాయి క్షిపణులు కలిగి ఉన్నఏకైక దేశం మనదన్నారు. ఎయిర్ క్రాఫ్ట్ తయారవుతున్న ఆరు దేశాలలో మన దేశం ఒకటన్నారు. శాటిలైట్ వ్యవస్థ అనుసంధానం(లింక్), ఎలుకల నిర్మూలనకు చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించిన వారు ఇక్కడి వారే అన్నారు. భూమిలో కేబుల్స్‌ను ఎలుకలు కొరికివేస్తున్నాయని దీని నివారణకై ఆధునిక, సాంకేతిక కూడిన కేబుల్స్ తయారీకి అమెరికాలో ఎలుకల నివారణ కోసం వారు ఉపయోగిస్తున పరిజ్ఞానాన్ని తమకు ఇవాల్సిందిగా కోరామని మీ దేశానికి చెందిన వారే రూపొందించడం జరిగిందని చిరునామా నాకు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురి అయ్యనన్నారు. నోబెల్ శాంతి పురస్కారగ్రహీత కైలాష్ సత్యార్థి, సుశీలా సత్యార్థిలను ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు సత్కరించారు. డిఆర్‌డిఓ ఛైర్మన్ జి.సతీష్ రెడ్డిని స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు సన్మానించారు.

అలరించిన సాంస్కతిక కార్యక్రమాలు:స్వర్ణ భారత్‌ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన వందే మాతరం, గంగా ప్రక్షాళన, యోగా నత్య రూపకాలపై ఆహుతుల ప్రశంసలు కురిపించారు. ఏలూరు నత్యాంజలి కళానికేతన్ ఆధ్వర్యంలో గోదాదేవి–రంగానాధుల కళ్యాణ నత్యరూపకం, అత్యంత కన్నుల పండుగగా ప్రదర్శించారు. అదేవిధంగా హైదరాబాద్ కళా కష్ణ బందంచే ఆంధ్రానాట్యం అధ్భుతంగా ప్రదర్శించారు.

జాతీయ రైస్ మిల్లర్స్ ఫెడరేషన్ ఆత్మీయ సన్మానం:భారత ఉపరాష్ట్రపతి ఏం.వెంకయ్య నాయుడును జాతీయ రైస్‌మిల్లర్స్ ఫెడరేషన్ అధ్య క్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరిం చారు. దేశంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన రైస్ మిల్లర్స్ సంఘాల ప్రతిని ,దులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి వుల్లారా వు, ఎంపీ కంభంపాటి హరిబాబు, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, సుశీల సత్యార్థి, స్వర్ణభారత్‌ట్రస్ట్ విజయవాడ చాప్టర్ ప్రతినిధులు ప్రభాకర్, ప్రసాద్,ట్రస్టీలు అశోక్, విశ్వనాధం, బసవతారకం కాన్సర్ ఆసుపత్రిట్రస్టీలు రాజేంద్రప్రసాద్, రవికుమార్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు



అమరావతి, సూర్య బ్యూరో : ఆర్టీసీలో కారుణ్య నియామకాల భర్తీకి యాజమాన్యం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆర్‌ఎంలకు ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 1998 నుంచి వివిధ కారణాలతో పోస్టింగులు నిలిచిన 1,065 మందికి ఈ నిర్ణయంతో న్యాయం జరుగుతుందని వివరించారు. అర్హతల ఆధారంగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్‌లుగా పోస్టింగ్‌లు ఇచ్చేలా ఈనెల 18లో వు అభ్యర్థుల నుంచి విల్లింగ్ తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

మెట్టూరు జన్మభూమి రసాభాస

అధికారులను నిలదీసిన నిర్వాసితులు

గ్రామస్థుల దాటికి తట్టుకోలేక అధికారులు పలాయనం


(మేజర్ న్యూస్ కొత్తూరు) మండలంలోని మెట్టూరు పంచాయితీ నిర్వాశితుల కాలనీ బిట్ 2 లో ఆదివారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమం రసాబసగా మారింది. మెట్టూరు బిట్ 2కు చెందిన నిర్వాశితులు అధికారుల పై తిరుగుబాటుచేసారు. జన్మభూమి ప్రతిజ్ఞచదువుతుండగా అధికారులపై ప్రజలు ప్రశ్నల పరంపరతో తిరుగుబాటుచేసారు. రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి ప్రభుత్వం చేసిందని అధికారులు చెబుతున్నారు గానీ, నిర్వాశితులుకోసం ఏంచేసారని అధికారులను నిలదీసి ప్రశ్నించారు. నిర్వాశిత కాలనీలో గత ఏడాదినుంచి తాగునీరు లేక అల్లాడిపోతున్నా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని వారు ప్రశ్నించారు. నిర్వాశితులందరూ కలిసి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం క్రింద ఇళ్లు నిర్మించుకున్న వాటికి నేటి వరకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని వారు ఆందోళన వ్యక్తంచేసారు. తిత్లీ తుఫాన్‌కు అపారనష్టం వాటిల్లిన పరిహారం చెల్లింపులో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని వారు నిలదీసి ప్రశ్నించారు. ఈ సమస్యపై తహశీల్దార్ ఎం.సావిత్రిపై ఒక్కసారిగా గ్రామస్థులు తిరుగుబాటుచేయడంతో ఆమె ఎటువంటి సమాధానం చెప్పలేక ఉండిపోయారు. ఇంకా చాలా మంది బాధితులకు పరిహారం అందలేని వారు దుయ్యిబట్టారు. ప్రజలు వేసిన ప్రశ్నల పరంపరకు అధికారులు ఏమిచేయలేక ఒక దశలో నిసహాయం వ్యక్తంచేసారు. సభకు హాజరైన మాజీ సర్పంచ్ బర్రి గోవిందరావు, గ్రామస్థుల మధ్య వాదోపవాదాలు జరుగగా చివరకు ఒక దశలో ఉద్రుక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఇరువర్గాల మధ్యకొట్లాట పరిస్థితులకు దారితీయడంతో చివరికి అధికారులు పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఏఎస్సై మస్తాన్ ఆధ్వర్యంలో స్పెషల్‌పార్టీ రావడంతో పరిస్థితిని చక్కదిద్దారు. గ్రామస్థుల దాటికి అధికారులు భయభ్రాంతులై జన్మభూమి సభ నిర్వహించకుండా బయటకు వెళ్లిపోయారు.

అంబేద్కర్ ఆశయ సాధనే ఎఐమ్ లక్ష్యం

- ఎఐఎమ్ జోనల్ ఇన్‌-చార్జి సాకేటి విజయ్ కుమార్
- నవయుగ అంబేద్కర్ పివి సునీల్ కుమార్
- ఎఐఎమ్‌శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ తైక్వాండో శ్రీను
- రాజాం హరిజన వీధిలో లో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



(మేజర్ న్యూస్ శ్రీకాకుళం అర్బన్/ రాజాం) రాజ్యాంగ నిర్మాత, దళితుల హక్కులప్రదాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా క షి చేసే సంస్థ అంబేద్కర్స్ ఇండియా మిషన్(ఎఐమ్) అని శ్రీకాకుళం,విశాఖపట్నం జిల్లా లకు ఎఐమ్‌జోనల్ ఇన్ చార్జి సాకేటి విజయ్ కుమార్ అన్నారు, రాజాం హరిజన వీధిలో లో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆదివారం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ త్కెక్వాండో శ్రీను తో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన సభలో సాకేటి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ, దేశ చరిత్రలో అంబేద్కర్ ప్రా అమోఘమైనదన్నారు. అణగారిన, దళితుల హక్కుల కోసం ఆనాడే పోరాడిన ముందుచూపు, విజన్ ఉన్న వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన క షి ఫలితంగానే అత్యంత వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు సంప్రాప్తించాయన్నారు. దళితుల హక్కులను కాపాడుకోవడంతో పాటు వారి పై జరుగుతున్న దాడులకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఎఐమ్ పనిచేస్తుందన్నారు.రాష్ట్ర జనాభాలో 16 శాతం మంది మాలలు ఉన్నారని,తామేమి ఇతరులకు వ్యతిరేకం కాదని జాతి సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు.తమ ప్రజల యొక్క ఆలోచనలను ప్రభుత్వాలకు ,రాజకీయ పార్టీలకు తెలియజేయాలన్న సంకల్పంతో జిల్లాలో ఎఐమ్ మహా సభలను నిర్వహిస్తున్నామన్నారు,దళిత వాడలను గ్రామ పంచాయితీలుగా చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ల అన్నారు.రాష్ట్రంలోని 1000కి పైగా జనభా కలిగిన 3వేల పంచాయితీలు ఉన్నాయని వాటన్నింటిని ప్రత్యేక పంచాయితీలుగా చేయాలని డిమాండ్ల చేసారు.దళితుల గ్రామాలలో పాలనను వారికే అప్పగించి ఆర్థికంగా సామాజికంగా ఆ వర్గాల వారు అభివ ద్ధి చెందేలా చూడాలని ప్రభుత్వాలను కోరారు.సామాజిక సమానత్వం సాధించేందుకు దోహదపడేలా చర్యలు చేపట్టాలన్నారు.మతం మారినంత మాత్రాన పరిస్థితులు మారవని ,సామాజిక రుగ్మతలు వెంటాడుతునే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐమ్ నాయకులు రికార్డ్ ఎమ్మార్వో డి రామప్పడు, పాండ్రంకి శ్రీను, బత్తిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ఊపిరి ఊదిన త్రినేత్రులు

'కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న నినాదంతో ముందుకు సాగుతున్న బీజేపీకి గత ఏడాది చివరలో జరిగిన ఐదు రాష్ట్రాల ఫలితాలు నిరాశనే మిగిలిస్తే, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు ఇవి కాస్త భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలలో విజయం సాధించి రానున్న సార్వత్రిక ఎన్నికల విజయాలకు నాందిగా భావిస్తోంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో బిజెపి శ్రేణులను దీటుగా ఎదుర్కొని ముందుండి నడిపించడంలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్లుగా ఉన్న అశోక్ గెహ్లట్, కమలనాథ్, భూపేష్ బగుల తమదైన ముద్రవేసుకున్నారు. అటు పార్టీ శ్రేణులలో సరికొత్త ఉత్సాహం తీసుకువస్తూనే మరోవైపు పార్టీ గెలుపుకు కావాల్సిన వ్యూహరచనలూ చేసారు. ముఖ్యంగా రైతాంగానికి ఇచ్చిన రుణాలను మాఫీ చేసేలా ఇచ్చిన హామీ పార్టీ అధికారం అందుకునేందుకు అవకాశాలను మరిన్ని అందిం చిందనే చెప్పాలి. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు సరికొత్త ఊపిరులూది విజయతీరాల వైపు నడిపించిన ఈ ముగ్గురు నేతలనూ ముఖ్యమంత్రి పదవులు అందుకుని రుణమాఫీ చేసారు.

రాజస్థాన్ 12వ ముఖ్యమంత్రిగా అశోక్ గెహ్లట్ ప్రమాణస్వీకారం చేసారు. ఆతనికి తోడుగా నిలచేందుకు యువకెరటం సచిన్ పైలట్ డిప్యూటీ సీఎంగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. ఇటీవల రాజసాన్‌లో మొత్తం 200 స్థానాలకు గాను 199 స్థానాలకు ఎన్నికలు జంగాయి. రాజస్థాన్ తమ సంస్థానాధీశంగా భావించి పాలన చేసిన బిజెపి నేత వసుంధరా రాజె ప్రభుత్వాన్ని సాగనంపేలా అక్కడి ప్రజలు తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 99 స్థానాల్లో, దాని మిత్రపక్షమైన ఆర్ఎల్డీ పార్టీ ఒక చోట గెలుపొందటంతో. దీంతో కాంగ్రెస్ కూటమి 100స్థానాలతో మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. ఇక్కడ బీజేపీకి 73, బీఎస్పీకి 6 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు మెజార్టీ దక్కడంతో పాటు ఆరు స్థానాలు గెలిచిన బీఎస్పీ కూడా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడంతో కాంగ్రెస్ బలం 106 సీట్లకు పెరిగి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం దక్కింది. తొలుత కాంగ్రెస్‌లో సీఎం సీటుపై కుస్తీ పెరిగినా చివరికి అశోక్ గెహ్లట్ వైపే అధిష్టానం మొగ్గుచూపింది.

అశోక్ గెహ్లట్ గురించి వివరాలలోకి వెళితే అశోక్ గెహ్లట్ ఇప్పటికి (67) రెండుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు మొదటి సారి 1-12-1998 నుంచి 8-12-2003 వనరే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యయతలు స్వీకరించి అనేక పథకాలు చేపట్టారు. వీటిలో అసాధారణ కరువు నిర్వహణ వ్యవస్థ, విద్యుత్ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగాల సృష్టి, పారిశ్రామిక మరియు పర్యాటక రంగాలకు ప్రోత్సాహం, ఆర్థిక నిర్వహణ మరియు మంచి పాలన అందించడంలో విజయవంతమయ్యింది అయితే ఆ ఏడాది అంటే 2003లో, రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (విధాన సభ) ఎన్నికల్లో గెహ్లట్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పరాజయం ఎదురు కాక తప్పలేదు, ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వసుంధరా రాజె సింధియా ఈ ఎన్నికల్లో తమ పార్టీకి విజయం సాధించిపెట్టడంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు ఆమెనే వరించారుయి.

అయితే గెహ్లట్ చేసిన సేవ్ వాటర్, సేవ్ ఎలక్ట్రిసిటీ, ఎడ్యుకేట్ ఆల్ (నీటిని పొదుపు, విద్యుత్ పొదుపు, అందరినీ విద్యావంతులు చేయండి). నినాదాలు దాదాపు దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శగా నిలచాయి. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా గెహ్లట్ రెండోసారి డిసెంబరు 13, 2008న అలాగే 17 డిశంబ్ర్ 2018న మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించా రు.గెహ్లట్ తనను ఎల్లప్పుడూ ప్రభుత్వ నిధులు మరియు సంపదకు ధర్మకర్తగా పరిగణిం చుకు న్నారు. ఆయన ప్రజా పద్దుల కమిటీ (లోక్‌సభ) లో 1980 నుంచి 1982 వరకు సభ్యుడిగా ఉన్నారు. ఆయన కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన సంప్రదింపుల కమిటీ (10వ లోక్‌సభ) సభ్యుడిగా కూడా వ్యవహరించారు. రైల్వేలకు సంబంధించిన స్థాయీ సంఘం (10వ మరియు 11వ లోక్‌సభ)లో సభ్యుడిగా పనిచేయడంతోపాటు, విదేశీ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ (11వ లోక్‌సభ) సభ్యుడిగా కూడా ఉన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన రైతుల రుణమాఫీ చేయటం తొలిసారి సంతకం ఆ ఫైల్‌పై పెట్టడం విశేషం.



తొమ్మిదిసార్లు లోక్‌సభకు చింద్వారా నుంచి ఎన్నికైన కమలనాథ్ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎంపిక కావడం, ముఖ్యమంత్రిగా పదవీస్వీకార ప్రమాణం చేయడం చకచకా జరిగిపోయాయి. నాడు ప్రధాని ఇందిరాగాంధీతో అత్యంత సన్నిహితుడిగా కమలనాథ్ మెసిలారు. కమలనాథ్ తన మూడో కుమారిడిగా ఇందిరాగాంధీ 1979లో ప్రకటించిన విషయం గమనార్హం.

16వ లోక్‌సభలో అత్యంత సీనియర్ సభ్యుడిగా ఉన్న కమలనాథ్ మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకభూమిక పోషించారు. 2003 నుంచి అధికార పీఠాన్ని అంటిపెట్టుకుని ఉన్న బీజేపీని గద్దె దించడంలోనూ, అలాగే కాంగ్రెస్ పార్టీకి మెజారిటీని సాధించడంతో పాటు ఇతర పార్టీల మద్దతును సమకూర్చడంలోనూ కమలనాథ్ గురుతర భూమిక పోషించారు. ఎన్నికలకు సరిగ్గా ఆరు నెలల ముందు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రజలలో మంచి పట్టున్న శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఎదురొడ్డి నిలిచారు. కమలనాథ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యూహాత్మక రీతి లోనే ప్రచారం సాగించి అంతిమంగా విజయాన్ని సంతరించుకోగలిగారు. 230 స్థానాలు కలిగిన ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్కు 114 సీట్లున్నాయి. సమాజ్వాది పార్టీ, బీఎస్పీ, నలుగురు ఇండిపెండెంట్లతో కలిసి కాంగ్రెస్ బలం 121కు పెరిగింది. బీజేపీ బలం 109 సీట్లు కావడం గమనార్హం. దీంతో అత్యంత చాణిక్యంగా కాంగ్రెస్ తిరిగి అధికార పగ్గాలు చేపట్టేలా చూడటంతోనూ కమలనాథ్ కీలక భూమిక పోషించారు.

గతంలో యూపీఏ హయాంలో కేంద్రమంత్రిగా పనిచేశారు. యూపీఏ ప్రభుత్వం సజావుగా సాగడానికి ప్రధానశక్తిగా వ్యవహారించారు. అయితే ఆయన్ను వివాదాలు సైతం వెంటాడాయి. 70వ దశకంలో కాంగ్రెస్‌తో పాటు నాటి కేంద్రప్రభుత్వంలో కీలకవ్యక్తిగా వ్యవహారించిన కమల్‌నాథ్ అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని, దేశ రహస్యాలను అగ్రరాజ్యానికి చేరవేశాడని వికిలీక్స్ 1976లో ప్రచురించిన కథనం అప్పట్లో సంచలనం కలిగించింది.

అలాగే యూపీఏ సర్కారుపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా గండాన్ని గట్టెక్కించడానికి కమల్‌నాథ్ కొందరు ఎంపీలకు లంచాలిచ్చి మద్ధతు కూడగట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే కేంద్రమంత్రిగా కమల్‌నాథ్ కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.



పర్యావరణ ట్రిబ్యునల్ ఏర్పాటు, పర్యావరణ మదింపును ప్రవేశపెట్టడం, పర్యావరణ బ్రిగేడ్‌ల ఏర్పాటుతో పాటు నూతన జౌళి విధానం తెచ్చారు. పత్తి ఎగుమతి భారీగా పెరిగాయి, పరిశ్రమల మంత్రిగా 7 ఏడు రెట్లు ఎఫ్‌డీఐలు పెంచేలా చేశారు.విదేశీ వాణిజ్య విధానాన్ని తెచ్చి ఎగుమతుల పెంపు, భారీగా ఉపాధి కల్పనకు దోహదపడ్డారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాలు వంటి పటిష్టమైన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడంలో కమల్‌నాథ్ ప్రయివేటు, ప్రభుత్వ భాగస్వామ్యం పేరుతో పిపిపి నమూనాను సమర్థించారు. భారతదేశ మెట్రో కార్యకలా పాల లో అమలు చేసిన పిపిపి మోడళ్లతో ఆయన విజయం సాధించారు. 1984 నవంబర్ లో ఢిల్లీలో సిక్కుల ఊచకోత కేసులో 2000లో వాజ్పేయి ప్రభుత్వం సుప్రీంకోర్టులో మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో నానావతి కమిటీ నియమించింది. ఈ అల్లర్లను దర్యాప్తు చేసిన కమిషన్ కమలనాథ్‌పై వచ్చిన ఆరోపణలు సాక్ష్యం లేదని ఆరోపణలు కొట్టేసింది. రాజకీ యాలతోనే కాక పారిశ్రామిక వేత్తగా, వ్యవసాయదారుడిగా, సామాజికవేత్తగా సేవలందించారు. అలాగే ఇండియాస్ ఎన్విరాన్‌మెంటల్ కనసర్న్, ఇండియాస్ సెంచరీ భారత్ కీ శతాబ్ధి వంటి పేరుతో పుస్తకాలు కూడా రాశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన కొన్ని గంటల్లోనే రైతుల రుణమాఫీ ఫైలుపై కమలనాథ్ తొలి సంతకం చేశారు. రెండు లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తొలిసంతకం ఈఫైలుపైనే జరగడం గమనార్హం.

ఛత్తీస్‌గఢ్‌లో 15ఏండ్లుగా విపక్షంలో కూర్చున్న కాంగ్రెస్‌ను.. అధికారంలోకి తీసుకువచ్చిన ఆ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేశ్ బఘేల్.. ముఖ్యమంత్రిగా సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆ పదవికోసం నలుగురు సీనియర్ నాయకులు పోటీపడినప్పటికీ, భూపేశ్‌నే ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఇటీవల జరిగిన ఛత్తీస్‌గఢ్‌లోఅసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 90 స్థానాలకుగాను 68స్థానాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. దశాబ్దమున్నర తర్వాత అధికారంలోకి వస్తుండటంతో ముఖ్యమంత్రి పీఠంపై చాలామంది రాష్ట్ర నేతలు ఆశలు పెట్టుకున్నా


నువ్వు చదువు మానెయ్.. కానీ పెద్దయ్యాక ముఖ్యమంత్రి అవ్వాలి అని నందు కుమార్ అన్నారట. ఇందుకు భూపేశ్ కూడా క్షణం కూడా ఆలోచించకుండా ఒప్పుకొన్నారు. సరిగ్గా 37 ఏళ్ల తర్వాత భూపేశ్ తన తండ్రికి ఇచ్చిన మాటను నిజం చేసి చూపించారు. ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల రుణాలు మాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్లుగానే సీఎంగా బాధ్యతలు స్వీకరించిన కొద్దిగంటల్లోనే భూపేశ్ రుణాలు మాఫీ చేశారు.

నిజానికి అజిత్ జోగి వెళ్లిపోయిన తర్వాత... కాంగ్రెస్ నాయకత్వం అంతా ఒక నిద్రావస్థలోకి వెళ్లిపోయింది. ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌ను దూకుడుగా విమర్శించే నాయకుడే లేకుండాపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ నాయకత్వం బీజేపీ బీ-టీమ్‌గా ప్రచారం జరిగింది. అలాంటి దశలో భూపేశ్ పగ్గాలు చేపట్టారు. మాస్‌లీడర్ కావడం, ఆయన దూకుడు తత్వం.. తొందర్లోనే పార్టీకి కొత్తశక్తినిచ్చింది. ఏ చిన్న అంశం దొరికినా.. ఆయన జనంలోకి చొచ్చుకొస్తాడని, వారి తరఫున రోడ్డెక్కి పోరాడుతాడని ఆయనలా పిలుస్తుంటారు. రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ పని అయిపోయిందని అంతా అనుకుంటున్నవేళ.. ఆ పార్టీ ఫీనిక్స్ పక్షిలా మళ్లీ జీవం పోసుకోవడానికి భూపేశ్ దూకుడే కారణం. ముఖ్యనేతలందరూ పార్టీకి రాజీనామా చేశారు. అలాంటి స్థితిలో.. భూపేశ్ కాంగ్రెస్ సారథ్య బాధ్యతలు చేపట్టారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పునర్‌నిర్మించుకుంటూ వచ్చారు. ఫలితంగా ఐదేండ్ల వ్యవధిలోనే కాంగ్రెస్ లేచి నిలబడింది.ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేసిన అనేక కేసుల్లో కాంగ్రెస్ విజయం సాధించగలిగింది. మాటల వేడి పెంచి, జనంలోకి దూసుకెళ్లగలిగింది. తాజా ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపించి. అతిపెద్ద పార్టీగా అవతరించింది.


చాలాకాలం తర్వాత ఛత్తీస్గడ్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్‌లో సిఎం పదవికోసం సీనియర్లు పోటీ పడ్డారు. సీఎం పదవిపై ఉత్కంఠకు తెరదించుతూ తామ్రధ్వజ్ సాహును ఎంపిక చేస్తున్నట్టు చెప్పగానే, సీఎం రేసులో ఉన్న బఘేల్, సింగ్ దేవ్‌లు తిరుగుబాటు చేశారు. దీంతో రంగంలోకి దిగిన సోనియా, ప్రియాంకా గాంధీ.. తామ్రధ్వజ్‌ను పక్కనబెట్టాల్సి వచ్చింది.

అసలు కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావటంతో కుర్మి వర్గానికి చెందిన బఘేల్‌కు ప్రజల్లో సానుభూతి ఉండటం కలసి వచ్చింది. కేవలం ప్రజలలో పలుకుబడి మాత్రమే కాకుండా ధనిక వర్గాల మద్దతు కూడా పుష్కలంగా ఉండటంతో పాటు హస్తినలో ఆయనకు సంబంధించిన నాయకులు లాబీయింగ్ బాగామ నే పని చేసింది. ఇదే సమయంలో రాజ్‌పుత్ వర్గానికి చెందిన సింగ్‌దేవ్ సైతం, తనదైన శైలిలో పావులు కదిపి రెండున్నరేళ్లు సీఎం అవకాశాన్ని పొందారు.. ఇక్కడ రాజీ ఫార్ములాను అనుసరించారు. పార్టీలోని ఇద్దరు సీనియర్ నేతలు భూపేశ్ బఘేల్, టీపీ సింగ్దేవ్లకు చెరో రెండున్నరేళ్లు సీఎం పదవిని ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించింది.

గతంలో 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన దిగ్విజయ్ ప్రభుత్వంలో మంత్రి గా పనిచేశారు. రాష్ట్రం విడిపోయి ఛత్తీస్‌గఢ్ ఏర్పడిన తర్వాత కూడా బఘేల్ అదేస్థానం నుంచి గెలుపొందుతూ వచ్చారు. 2003లో అజిత్ జోగి మంత్రివర్గంలో రవాణామంత్రిగా పనిచేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల రుణాలు మాఫీ చేస్తానని ప్రకటించినట్లుగానే సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భూపేశ్ రుణాలు మాఫీ చేశారు.



నా మొగుడు మొనగాడు : ఉపాసన



తన భర్త రామ్‌చరణ్ నిజమైన హీరో అని ఉపాసన అన్నారు. చరణ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'వినయ విధేయ రామ'. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించారు. కియారా అడ్వాణీ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య సినిమాను నిర్మించారు. దేవిశ్రీ ప్రసాద్ బాణీలు అందించారు. జనవరి 11న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్‌లో చరణ్ యాక్షన్‌తో అదరగొట్టారు. ఈ ప్రచార చిత్రానికి విశేషమైన స్పందన లభించింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా ఈ సినిమా కోసం చరణ్ చాలా కసరత్తులు చేశారు. సిక్స్‌ప్యాక్‌లో దృఢంగా తయారయ్యారు. దాదావు నెల రోజులపాటు కఠినమైన డైట్ పాటించానని చరణ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ సినిమా సెట్‌లో తీసిన ఓ వీడియోను ఉపాసన ట్విటర్‌లో షేర్ చేశారు. అందులో చరణ్ యాక్షన్ సన్నివేశానికి సిద్ధమౌతూ కనిపించారు. 'కష్టమైన యాక్షన్ సీక్వెన్స్‌కు ముందు సెట్‌లో మై రాం-బో వర్కవుట్ చేశాడు. అప్పుడు వాతావరణం చాలా చల్లగా ఉంది, కానీ ఆయన ఒంటిపై చొక్కా లేదు. మిస్టర్ సి (చరణ్) నువ్వు నిజమైన హీరో.. ఆయనకు కంపెనీ ఇచ్చినందుకు ధన్యవాదాలు కనల్ కన్నన్. మీ ఫైట్స్ అద్భుతంగా ఉన్నాయి' అని ఉపాసన ట్వీట్ చేశారు!!

స్వకార్యం సినీ కార్యం



అగ్ర కథానాయిక సమంత, కథానాయకుడు నాగచైతన్య నెదర్లాండ్స్‌లో విహరిస్తున్నారు. ఇది ది బెస్ట్ ట్రిప్ అని.. చాలా ఎంజాయ్ చేశామని సమంత సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడ దిగిన ఫొటోలను షేర్ చేశారు. 2019కి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారీ అంచనాలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టానని అన్నారు. దీంతోపాటు చైతన్యతో కలిసి దిగిన ఫొటోలను, స్నేహితులతో పగలబడి నవ్వుతున్న ఫొటోను షేర్ చేశారు. 'నువ్వు నవ్వే విధానం' అంటూ చైతన్య నవ్వుతున్న ఫొటోను పోస్ట్ చేశారు. ఈ ఫొటోల్లో చైతన్య, సమంత ఇద్దరూ కొత్త లుక్‌లో కనిపించారు. తమ తర్వాతి సినిమాల కోసం వీరు ఇలా తయారైనట్లు తెలుస్తోంది.

'యూటర్న్'తో ఇటీవల మంచి హిట్ అందుకున్న సమంత ప్రస్తుతం 'మజిలీ' సినిమాలో నటిస్తున్నారు. శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. నాగచైతన్య కథానాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పెళ్లి తర్వాత చై-సామ్ జంటగా తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇటీవల ఈ సినిమా ఫస్ట్‌లుక్ విడుదలైంది. మరోపక్క సామ్ దర్శకురాలు నందిని రెడ్డి తీస్తున్న సినిమాలో నటిస్తుండడం తెలిసిందే!!

సర్వకాల సర్వావస్థలయందు సినిమా సినిమా సినిమా



హీరోలకు, ప్రొడ్యూసర్స్‌కు, డైరెక్టర్స్‌కి చేర్చే స్టార్ అనే విశేషణాన్ని ఒక పీఆర్వోకు చేర్చడమనేది బి.ఎ.రాజుతోనే మొదలయ్యిందని చెప్పొచ్చు. సూపర్‌స్టార్ కృష్ణకు వీరాభిమానిగా.. ఆయన్ను కలిసి, అభిమానుకుల కృష్ణకు మధ్య వారధిగా వ్యవహరించడంతో మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి బి.ఎ.రాజు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న పెద్దల మాటకు ఆయన నిలువెత్తు నిదర్శనం. రిపోర్టర్‌గా, పి.ఆర్.ఓగా, సూపర్‌హిట్ పత్రికాధినేతగా, స్టార్ పీఆర్వోగా, నిర్మాతగా ఎదిగిన బి.ఎ.రాజుది.. సినిమా రంగంలోని ప్రతి ఒక్కరు పఠించతగ్గ విజయగాథ.

ఈట్ సినిమా, డ్రింక్ సినిమా, స్లీప్ సినిమా అనే మాట వర్తించే అతి కొద్దిమందిలో రాజు ఒకరు. సర్వకాల సర్వావ్యస్థలందు సినిమా తప్ప ఆయనకు మరేమీ పట్టదు. సినిమాలకు సంబంధించిన ఆయనొక నడిచే గ్రంధాలయం. ఏ సినిమా ఎప్పుడు విడుదలైంది, ఎన్ని రోజులాడింది, ఎంత వసూలు చేసింది నిద్రలో అడిగినా టక్కున చెప్పగలిగేంత సినిమా విజ్ఞానఖని ఆయన. ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే.. బి.ఎ.రాజు విజయాల వెనుక ఆమె జీవిత భాగస్వామి బి.జయ ఉండేవారు.

అయితే కొన్ని నెలల క్రితం ఆమె అకాల మరణం చెందడం బి.ఏ.రాజుకు ఎప్పటికీ ఓ తీరని లోటు. భార్యా వియోగం.. ముఖ్యంగా మలి సంధ్యలో ఉన్న ఏ మగాడికైనా కోలుకోలేని దెబ్బే. ఇప్పుడిప్పుడే ఆ బాధ నుంచి కోలుకుంటూ ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న బి.ఏ.రాజు ముందు ముందు మరిన్ని స్ఫూర్తిదాయక విజయాలు సాధించాలని సూర్య సినిమా మనస్ఫూర్తిగా కోరుకుంటోంది!!

నేనే సీత నేనే శూర్పణఖ

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హరోగా కాజల్ హీరోయిన్‌గా.. నేనే రాజు నేనే మంత్రి అనంతరం తేజ దర్శకత్వంలో ఏకే ఎంటర్టైన్‌మెంట్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తోన్న చిత్రం షూటింగ్ రామోజీ ఫిలింసిటీలో శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో రఫ్ అండ్ టఫ్‌గా వుండే సీత క్యారెక్టర్‌లో కాజల్ కనిపించనుంది. నిత్యం సీరియస్‌గా వుంటూ చుట్టూ పక్కల వారిని చెడుగుడు ఆడేసుకొని ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుందట కాజల్ ఇందులో. ఈ చిత్రానికి సీత అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారని తెలిసింది. లక్ష్మీ కళ్యాణం చిత్రం ద్వారా తేజ కాజల్‌ని పరిచయం చేసిన విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత నేనే రాజు నేనే మంత్రి చిత్రంలో కాజల్ రానాకి జోడీగా నటించింది. ఆ చిత్రం విజయం సాధించిన నేపథ్యంలో కాజల్ మళ్లీ తేజ దర్శకత్వంలో రూపొందుతున్న సీత చిత్రంలో నటిస్తోంది. హీరో సాయి శ్రీనివాస్‌తో కవచం చిత్రంలో హీరోయిన్‌గా నటించిన కాజల్ ఇమీడియట్‌గా సాయితో మరోసారి సీతగా అలరించనుంది!!




చిత్రపురి సినిమా పండగ



సినిమా ఇండస్ట్రీలో అవకాశం అందని ద్రాక్ష లాంటిది. కష్టంతోపాటు లక్ ఉండాలంటారు. కానీ చిత్రపురి ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ ఉన్న యువతని ప్రోత్సహించేలా వినూత్న ఆలోచనతో ముందడుగు వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న షార్ట్ ఫిల్మ్ ఫెస్టివెల్ కాంటెస్ట్ ఫార్మాట్‌ని తిరగరాసి కొత్త చరిత్ర సృష్టించింది. షార్ట్ ఫిల్మ్ ఫెస్టివెల్‌గా నిలిచింది. ప్రశ్నించడమే లక్ష్యంగా మారింది. ప్రపంచంలో అన్ని ఫిలింఫెస్టివల్‌లో అవార్డు వస్తే ఎందుకు ఇచ్చారో చెప్పరు. ఒకవేల ఓడిపోతే ఎందుకు పోయినదో చెప్పరు. ఇలాంటి వాటికీ స్వస్తి చెప్పి ఆడియన్స్ పోల్స్, ఆడియన్స్ ఛాయస్‌తో కొత్త ఫార్మాట్‌ని రూపొందించాం. ప్రపంచవు మెదటి ఫార్మాట్‌ని రూపొందించాం. ఇక్కడ ఆడియన్స్ న్యాయ నిర్ణేతలు. ఎవరికి నచ్చిన ఫిల్మ్‌కి వారు వోట్ వేయొచ్చు. ఆడియన్స్‌కి నచ్చిన మూవీస్‌కి న్యాయ నిర్ణేతలు అవార్డ్స్ ప్రదానం ఇస్తారు. ఈ కార్యక్రమం 25డేస్ వరకు ఉంటుంది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా 1030 ఇండియాలోని 8స్టేట్స్, 14 లాంగ్వేజ్‌లలో ఈ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కాంటెస్ట్‌లో పాల్గొననున్నాయ్. షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిభ ఉన్న యువత తాము తీసిన షార్ట్ ఫిలిమ్స్‌ని నేరుగా వెబ్సైటులో అప్లోడ్ చేయొచ్చు. కాంటెస్ట్ ఎంట్రీస్ 25రోజులు వరకు తీస్కోబడును. ఫిల్మ్ ద్వారా కనీసం 30 నిమిషాల సమయం ఉండాలి. ఈసారి ప్రపంచ రికార్డు సృష్టించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు దిల్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్రపురి ఫిల్మ్ ఫెస్టివల్ ఫౌండర్ కార్తీక్ సుంకరి. మణికంఠ వారణాసి, సంజీవ్ పాల్గొన్నారు!!

రత్తాలు రచ్చ రచ్చ చేస్తోంది



ఖైదీ నెంబర్ 150లో చిరంజీవితో చేసిన రత్తాలు పాట సూపర్‌హిట్ అయినా లక్ష్మీరాయ్ కెరీర్ ఆశించిన స్థాయిలో స్పీడందుకోలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో వేరీజ్ వెంకటలక్ష్మి అనే సినిమా ఉన్నప్పటికీ.. అది చెప్పుకోతగ్గది కాదు. దీంతో ఆమె సోషల్ మీడియా సహకారం తీసుకుంటూ ఎప్పటికప్పుడు తన సొగసుల సత్తా చూపుతోంది. తాజాగా ఇద్దరు మోడల్స్‌తో కలిసి ఓ భారీ బాత్‌టబ్‌లో రత్తాలు చేసిన రచ్చ నెటిజన్లకు నిద్ర లేకుండా చేస్తున్నది!!

షారుక్ సరసన సనా షేక్



బాలీవుడ్ నటి ఫాతిమా సనా షేక్ 'దంగల్' సినిమాతో నటిగా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్' సినిమాలో కనిపించారు. ఈ సినిమా విజయం సాధించలేకపోయినా.. ఇందులో ఫాతిమా నటనకు ప్రశంసలు లభించాయి. కాగా ఇప్పుడు ఆమె తర్వాతి సినిమా ఖరారైనట్లు తెలుస్తోంది. అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన రాకేష్ శర్మ బయోపిక్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో రాకేష్ శర్మగా షారుక్ ఖాన్ నటించనున్నారు. అయితే ఆయనకు జోడీగా ఫాతిమాను దర్శక, నిర్మాతలు అనుకుంటున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. షారుక్‌తో కలిసి నటించాలని ఉందని ఇటీవల ఓ సందర్భంలో ఫాతిమా అన్నారు. దీంతో ఈ బయోపిక్‌లో మెరిసే అవకాశాన్ని ఆమె దక్కించుకున్నారని చెబుతున్నారు. దీనికి సంబంధించి చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు తొలుత 'సారే జహాసే అచ్ఛా' అనే టైటిల్‌ను అనుకున్నారు. తర్వాత దాన్ని 'సెల్యూట్'గా మార్చినట్లు తెలిసింది. రోనీ స్క్రూవాలా, సిద్ధార్థ్ రాయ్ కపూర్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు!!

అవినీతికి అడ్డుకట్ట వేయకపోతే ప్రజల మూడ్ మారిపోయే అవకాశం ఉంది

లక్నో : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సొంత పార్టీ ఎమ్మెల్యే షాకిచ్చారు. సంభాల్ జిల్లాలోని అధికారుల్లో అవినీతి పెచ్చుమీరుతోందని, వారిని నియంత్రించాలని గున్నౌర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజీత్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. 'జిల్లాలోని అవినీతి అధికారుల భరతం పట్టండి. అవినీతికి అడ్డుకట్ట వేయకపోతే ప్రజల మూడ్ మారిపోయే అవకాశం ఉంది. అదే జరిగితే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా నష్టపోవాల్సి ఉంటుంది' అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అజిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, సంభాల్ జిల్లా అధికారుల్లో చాలా మంది అవినీతిపరులేనని ఆరోపించారు. రూ. 200 విలువ చేసే చెత్త బుట్టలను రూ. 12 వేలు పెట్టి కొనుగోలు చేశారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇక, చాలా గ్రామాల్లో విద్యుత్ కనెక్షన్లే లేకున్నా ప్రజలకు బిల్లులు మాత్రం పంపిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.

నెలల తరువాత కలిసిన తేజ్ ప్రతాప్, తేజస్వి

పాట్నా : లాలూ ప్రసాద్ యాదవ్ వారసులుగా పరిచయం అక్కర్లేని తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వీ యాదవ్ కొన్ని నెలల తరువాత కలిశారు. త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, శనివారం సాయంత్రం తేజ్ ప్రతాప్ యాదవ్ కుర్తా పైజమా, మఫ్లర్ ధరించి పాట్నాలోని దేశ్ రత్న మార్గ్‌లోని తేజస్వి బంగళాకు వచ్చారు. సోదరుడుని తేజస్వి ఆహ్వానించి, ఆతని పాదాలను తాకి నమస్కరించాడు. అతని తలపై చెయ్యి వేసి ఆశీర్వదించిన తేజ్ ప్రతాప్ ఆపై అతనితో కలసి పలు విషయాలు చర్చించారు. కాగా, నాలుగు రోజుల క్రితం రబ్రీ దేవిని తేజ్ ప్రతాప్ కలసిన వేళ తేజస్వి ఢిల్లీలో ఉన్నారు. ప్రస్తుతం తేజ్ ప్రతాప్, తన భార్య ఐశ్వర్య నుంచి విడాకులు కోరుతూ, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. సోదరుల మధ్య 45 నిమిషాల పాటు చర్చలు జరిగాయని, వారి మధ్య రాజకీయపరమైన మాటలే సాగాయని, తండ్రి కలలను నిజం చేసేందుకు తీసుకోవలసిన చర్యలు, ఎన్నికల వ్యూహంపై వారు మాట్లాడుకున్నారని ఆర్జేడీ నేతలు తెలిపారు.

రాహుల్ గాంధీకి ఘాటు జవాబు

- హాషల్ విషయంలో చెప్పినవన్నీ వాస్తవాలే
- రాహుల్ చేస్తున్న ట్వీట్లు అవాస్తవం
- పదేపదే అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్
- విరుచుకుపడిన నిర్మల సీతారామన్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి రక్షణ శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఘాటైన జవాబు ఇచ్చారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు ప్రభుత్వం రూ. 1 లక్ష కోట్ల విలువ చేసే ఆర్డర్స్ ఇచ్చిందని తాను అబద్ధం చెప్పినట్లు ఆరోపిస్తూ, తన రాజీనామా కోరిన రాహుల్ గాంధీ ముందుగా పత్రికలోని వ్యాసాన్ని పూర్తిగా చదవాలని సూచించారు. రాహుల్ గాంధీ ఆదివారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో నిర్మల సీతారామన్ పార్లమెంటులో అబద్ధం చెప్పారని ఆరోపించారు. ఒక అబద్ధం చెబితే, దానిని కప్పిపుచ్చేందుకు మరిన్ని అబద్ధాలను సృష్టించవలసి ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం విషయంలో చెప్పిన అబద్ధాలను సమర్థించే ఆత్రుతలో ఆమె పార్లమెంటులో అబద్ధాలు చెప్పారన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు ప్రభుత్వం ఇచ్చిన లక్ష కోట్ల రూపాయలు విలువ చేసే ఆర్డర్స్‌కు సంబంధించిన పత్రాలను సోమవారం ఆమె పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, లేని పక్షంలో ఆమె తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ట్వీట్‌తో పాటు ఓ ఆంగ్ల పత్రిక ప్రచురించిన హెచ్ఏఎల్‌కు సంబంధించిన వ్యాసాన్ని కూడా ఆయన జత చేశారు. రాహుల్ ట్వీట్ చేసిన కొద్ది సేపటికే నిర్మల సీతారామన్ స్పందిస్తూ ఓ ట్వీట్ చేశారు. 'మీరు (రాహుల్ గాంధీ) ప్రస్తావిస్తున్న టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన వ్యాసాన్ని దయచేసి పూర్తిగా చదవండి. (ఆ వ్యాసంలో ఇలా ఉంది) అయితే, లోక్‌సభ రికార్డులు చూపిస్తున్నదాని ప్రకారం, ఆర్డర్స్‌పై సంతకాలు జరిగినట్లు సీతారామన్ చెప్పలేదు, వాటికి సంబంధించిన పనులు జరుగుతున్నట్లు చెప్పారు



ఇండియా న్యూస్ - టైమ్స్ ఆఫ్ ఇండియా అని రాసి ఉంది' అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. ఆ తరువాత రక్షణ శాఖ మంత్రి కార్యాలయం మరో ట్వీట్ చేసింది. రాహుల్ గాంధీ ఏబీసీల నుంచి ప్రారంభించవలసి ఉందని పేర్కొంది. 'రాహుల్ గాంధీ గారూ! మీరు నిజంగా ఏబీసీల నుంచి మొదలెట్టవలసి ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించాలని మంకుపట్టుపట్టే మీ వంటివారు వ్యాసాన్ని చదవకుండానే, దాన్ని ప్రస్తావిస్తారు' అని ఎద్దేవా చేసింది. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంలో అవినీతి జరిగినట్లు రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో చర్చ సందర్భంగా నిర్మల సీతారామన్ అబద్ధాలు చెప్పారని, తన ప్రశ్నలకు ఆమె సమాధానాలు చెప్పలేదన్నారు. తాను అడిగిన ప్రశ్నలను ప్రజలు కూడా మోడీని అడగాలని కోరారు.

రక్షణ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్



న్యూఢిల్లీ : రఫేల్ ఒప్పందంపై పార్లమెంట్‌లో అసత్యాలు పలికిన రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఒక అబద్ధం చెబితే దాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని అబద్ధాలు చెప్పాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్‌ను ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. రఫేల్ ఒప్పందంపై ప్రధానిని సమర్థించేందుకు పార్లమెంట్‌లో ఆమె అసత్యాలు చెప్పారని ఆయన ఆరోపిస్తూ, ఆమె అందుకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు రూ లక్ష కోట్లు విలువ చేఉసే ఆర్డర్లు ఇచ్చినట్టు సోమవారం పార్లమెంట్‌లో డాక్యుమెంట్లు చూపాలని లేదా రాజీనామా చేయాలని రక్షణ మంత్రిని ఉద్దేశించి రాహుల్ ట్వీట్ చేశారు. లోక్‌సభలో నిర్మలా సీతారామన్ ప్రకటించిన రూ లక్ష కోట్ల ఆర్డర్ల కోసం హెచ్ఏఎల్ వేచిచూస్తోందని టైమ్స్ ఆఫ్ ఇండియా కథన ఆధారంగా రాహుల్ గాంధీ రక్షణ శాఖ మంత్రిని ప్రశ్నించారు. తమకు ఒక్క ఆర్డర్ కూడా రాలేదని, రూపాయి కూడా కంపెనీకి విడుదల కాలేదని హెచ్‌యూఏల్‌కు చెందిన సీనియర్ అధికారి పేర్కొన్నారని ఆ కథనం తెలిపింది.

లోక్‌సభ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఎప్పుడంటే...?



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల తేదీలను మార్చిలో భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. పండుగలు, స్కూలు పరీక్షల తేదీలను సేకరించే ప్రక్రియలో ప్రస్తుతం ఈసీఐ ఉంది. ఆ ప్రక్రియ పూర్తి కాగానే ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేయనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఏప్రిల్, మేలో ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికల తేదీలను మార్చి మధ్యలో ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది. ఆయా రాష్ట్రాల్లో పండుగలు, స్కూలు పరీక్షలకు ఇబ్బంది లేకుండా పోలింగ్ తేదీలు ఉండబోతున్నాయి. పలు దఫాలుగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉంటుంది. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ రెండవ వారంలోనూ, తుది విడత పోలింగ్ మే రెండవ వారంలోనూ జరిగే అవకాశాలు ఉన్నాయి. 2014లో ఏప్రిల్ 7, మే 12 మధ్య తొమ్మిది దఫాలుగా లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. కాగా, వివిధ రాష్ట్రాల ఎన్నికలను కూడా ఈసీ ప్రకటించాల్సి ఉంది. ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, జమ్మూ కాశ్మీర్‌లలో ఏకకాలంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండగా, హర్యానా, మహారాష్ట్రల్లోనూ 2019లో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

'ఆప్' ఎమ్మెల్యే రాజీనామా : నష్టం లేదన్న సిసోడియా



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా ఆదివారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అన్నా హజారే ఉద్యమానంతరం ఆ సిద్ధాంతాల ప్రాతిపదికగా ఏర్పాటైన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవే సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చిందని సుఖ్‌పాల్ సింగ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు లేఖ రాశారు. 'దశాబ్దాలుగా కుళ్లిపోయిన వ్యవస్థను ప్రక్షాళన చేస్తారని పంజాబీలు, భారతీయులు మీపై పెట్టుకున్న ఆశలన్నీ మీ నియంతృత్వ వైఖరి వల్ల నీరుగారిపోవడం విచారకరం' అంటూ ఆ లేఖలో ఆయన తప్పు పట్టారు. కాగా, గత ఏడాది జూలైలో పంజాబ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడి పదవి నుంచి తప్పించినప్పటి నుంచి సుఖ్‌పాల్ సింగ్ అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధి నాయకత్వంపై తరచు విమర్శలు గుప్పిస్తూ పార్టీ రెబల్‌గా ముద్రపడ్డారు.

'ఉండాలో, వెళ్లాలో తేల్చుకోవచ్చు'

కాగా, ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి సుఖ్‌పాల్ సింగ్ ఖైరా రాజీనామా చేయడంపై 'ఆప్' సీనియర్ నేత, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఘాటుగా స్పందించారు. దేశం కోసం ఆయన (సుఖ్‌పాల్) పని చేయాలనుకుంటే చేయవచ్చని, తమతో ఉండవచ్చని అన్నారు. అలా కాకుండా సొంత ప్రయోజనాల కోసమో, పదవి కోసమో పని చేయాలనుకుంటే ఆయన కోరుకున్న చోటకు వెళ్లవచ్చని, తమకు ఎలాంటి అభ్యంతరమూ లేదని స్పష్టం చేశారు.

గడ్కరీని ఉప ప్రధాని చేయండి



న్యూఢిల్లీ : పార్టీలో చేయాల్సిన మార్పులు చేర్పుల గురించి మాజీ కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత సంఘ్‌ప్రియా గౌతమ్ మీడియాకు రాసిన ఓ లేఖ దుమారం రేపుతోంది. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని దేశ ఉప ప్రధానిగా నియమించాలని ఆ నేత లేఖలో డిమాండ్ చేశారు. అంతేకాక హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేయాలని, ప్రస్తుత సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను పార్టీకి సంబంధించిన మతపరమైన కార్యక్రమాలకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఇక బిజెపి అధ్యక్షుడు అమిత్ షా రాజ్యసభపై ఎక్కువ దృష్టి సారించాలని, మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను బిజెపి అధ్యక్ష పదవిలో కూర్చోబెట్టాలని లేఖలో పేర్కొన్నారు. 88 ఏళ్ల సంఘ్ ప్రియా అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో కేంద్ర మంత్రిగా పని చేశారు. ఇప్పటి వరకు చక్రం తిప్పిన అగ్ర రాజకీయ నాయకులందరిలో మోడీ కూడా ఉంటారని, ఆయన హవా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ పునరావృతమవుతుందని అన్నారు. ప్రభుత్వ విధానాల పట్ల వ్యతిరేకత ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కొన్ని మినహా ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపినే విజయం సాధిస్తుందని అన్నారు. బిజెపి, బిజెపి కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాషాయ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని సంఘప్రియ అభిప్రాయపడ్డారు.

ప్రధాని రేసులో నితీష్ కుమార్



పాట్నా : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున ప్రధాని అభ్యర్థిగా తమ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం రేసులో ఉంటారని జేడీ (యూ) స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఎన్డీఏలో సవాల్ ఎదురవుతున్నట్టు ఆ పార్టీ సంకేతాలు పంపింది. రాజకీయాల్లో నితీష్ కెరీర్ స్ఫూర్తిమంతంగా సాగిందని, బీహార్‌ను ఒంటి చేతితో అభివృద్ధి పథంలో నిలిపి దేశానికి ఆయన స్ఫూర్తిగా నిలిచారని జేడీ (యూ) ప్రతినిధి రాజీవ్ రంజన్ ఆదివారం పేర్కొన్నారు. ఎన్డీఏ నేతగా ప్రధాని మోడీ నిలిచినప్పటికీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ప్రధాని అభ్యర్థి చర్చకు వస్తే నితీష్ కుమార్ సైతం ప్రధాని రేసులో ఉంటారని రంజన్ వెల్లడించారు. కాగా, ప్రధాని అభ్యర్థిపై చర్చ అవసరం లేదని జేడీ (యూ) ప్రకటనను తోసిపుచ్చుతూ బీజేపీ స్పష్టం చేసింది. ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోడీని స్వయంగా నితీష్ కుమార్ ప్రతిపాదించారని, బీహార్ ప్రజలే ప్రధాని అభ్యర్థిగా మోడీని బలపరిచారని బీజేపీ ఎంపీ సీపీ ఠాకూర్ అన్నారు. మరో వైపు నితీష్ కుమార్ బీహార్‌లో మహా కూటమి నుంచి బయటికి వచ్చి తప్పుడు నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రధాని అభ్యర్థిగా బీహార్ ప్రజలు రాహుల్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ నేత ప్రేమ్‌చంద్ర మిశ్రా పేర్కొన్నారు. జేడీ (యూ) ప్రకటనలు చూస్తుంటే ప్రధానిగా మరోసారి మోడీ గెలుపొందే అవకాశాలు లేవని వెల్లడవుతోందని అన్నారు.

ప్రధాని కావాలన్న మమత కోరిక తీరాలని కోరుతున్నా...

కానీ మళ్లీ ప్రధాని మోడీయే

- బీజేపీ నేత దిలీప్ ఘోష్
- పశ్చిమ బెంగాల్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఆసక్తికర వ్యాఖ్యలు
- మమతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలా వ్యాఖ్య
- మహా కూటమిలో ఆమే అర్హురాలని ప్రశంస




కోలకతా : 'ప్రధాని కావాలని ఆశిస్తున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరిక నెరవేరాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుతున్నాను. కాకుంటే ఆమెకు పరిస్థితులు అనుకూలంగా లేవు. రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ మోడీయే ప్రధాని అవుతారు' అని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి మహా కూటమి రూపుదిద్దుకుంటే ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థి మమతా బెనర్జీ అవుతారని ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ శ్రేణులు అన్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో శనివారం మమతా బెనర్జీ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దిలీప్ ఘోష్ ఇలా వ్యాఖ్యానించారు. ఓ వైపు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పట్టు కోసం బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ ఢీ అంటే ఢీ అంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ఆసక్తి రేకెత్తించాయి. 'గతంలో పశ్చిమ్ బెంగాల్ నుంచి ప్రధాని అయ్యే అవకాశం జ్యోతిబసుకు వచ్చింది. సీపీఎం అందుకు అంగీకరించ లేదు. ఇప్పుడు బెంగాల్ నుంచి ఎన్నుకుంటే మమతకే మొదటి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. ప్రధాని కావాలని ఆమె కలలు కంటున్నారు. ఆమె ఎంపిక కూడా ఉత్తమంగానే ఉంటుంది. ఆమెకు అదృష్టం కలసి రావాలని కోరుకుంటున్నా' అని దిలీప్ ఘోష్ అన్నారు. కాకపోతే మహా కూటమికి పరిస్థితులు అనుకూలంగా లేవని, పరిస్థితులన్నీ మోడీకే అనుకూలంగా ఉన్నందున ఆయనే మళ్లీ ప్రధాని అవుతారని చెప్పారు. గతంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీ అభ్యర్థిత్వాన్ని మమత అడ్డుకున్న విషయాన్ని కూడా ఎవరూ మరచిపోలేదని గుర్తు చేశారు.

పోలీసులకు పరీక్షలు పెట్టిన గవర్నర్



న్యూఢిల్లీ : పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ పోలీసులను మళ్ళీ విద్యార్థులుగా మార్చే శారు. పరీక్షలు పెట్టి, వారి విజ్ఞానాన్ని మదింపు చేశారు. మంచి ప్రతిభ కనబరిచా రని సంతృప్తి వ్యక్తం చేశారు. కిరణ్ బేడీ ఆదివారం ఓ ట్వీట్‌లో తెలిపిన వివరాల ప్రకారం, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్‌హెచ్‌ఓ లు)కు పరీక్షలు నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓల లో స్వీయ అభ్యాస లక్షణాన్ని పునరు త్తేజపరుస్తూ పరీక్షలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పెద్దలు పరీక్షలు రాశారని, ఇది బాగా పని చేసిందని పేర్కొన్నారు. అందరూ బాగా సన్నద్ధులై వచ్చారని, మంచి మార్కులు సాధించారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం హోమ్, హెడ్‌క్వార్టర్స్ ఎదుర్కొనవలసిన అంశాలతో పాటు పీహెచ్‌క్యూలు అందజేయవలసిన సేవలు వంటి విషయాలపై వారు పొందిన శిక్షణకు సంబంధించిన అంశాలపై ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

బలి తీసుకున్న బంగారం : 40 మంది మృతి



కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్‌లో విషాదం చోటు చేసుకుంది. బంగారపు గనుల్లో గ్రామస్థులు 200 అడుగుల లోతులో తవ్వుతుండగా చుట్టూ ఉన్న గోడలు కూలి వారి మీద పడ్డాయి. దీంతో ఊపిరాడకపోవడంతో 40 మంది ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. 15 మంది గాయాలతో బయటపడ్డారు. గోడలు కూలడానికి కారణాలు తెలియరాలేదు. ఆఫ్ఘనిస్తాన్‌లోని కొహిస్తాన్ జిల్లా బదక్షన్ ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగింది. తవ్వకాలు జరిపిన వ్యక్తులు అనుభవం లేనివారు అయి ఉండవచ్చని, అందుకే గోడలు కూలి ఉంటాయని ప్రావిన్స్ గవర్నర్ నిక్ మహ్మద్ నజరి అన్నారు. ఈ గ్రామస్థులు కొన్ని దశాబ్దాలుగా ఇలా అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని, వీరిపై ప్రభుత్వ నియంత్రణ లేదని ఆయన చెప్పారు. ఘటన స్థలికి రెస్క్యూ టీమ్‌ను పంపామని, అప్పటికే గ్రామస్థులు మృతదేహాలను బయటకు తీశారని ఆయన వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఇలా అక్రమంగా బంగారం కోసం తవ్వకాలు జరపడం కొత్త ఏమీ కాదు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.

మాకు 20 సీట్లు కావాలి : ఆర్జేడీ డిమాండ్



పాట్నా : బీహార్‌లో ఎన్డీఏ ఇప్పటికే సీట్ల పంపకాల విషయంలో తుది నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం ఆ రాష్ట్రంలో మహా కూటమి సీట్ల పంపకాల సూత్రం ఎలా ఉంటుందన్న విషయంపైనే అందరి దృష్టి పడింది. ఆ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్షం రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నేత లాలూ ప్రసాద్ యాదవ్ దాణా కుంభకోణం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న నేపథ్యంలో సీట్ల పంపకాల విషయం ఆలస్యమవుతోందని తెలుస్తోంది. కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య ఇప్పటి వరకు అధికారికంగా చర్చలు జరగలేదు. ఆర్జేడీ నేత ఒకరు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ, 'లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మిత్ర పక్షాలతో చర్చలు జరిపేందుకు లాలూ అందుబాటులో లేరు. ప్రతి అంశంపై ఆయనతో మిత్ర పక్షాల నేతలు చర్చించే అవకాశం లేదు' అని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో ఆర్జేడీ 81 సీట్లను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. 40 లోక్‌సభ సీట్లు ఉన్న ఆ రాష్ట్రంలో తాము 20 స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ డిమాండ్ చేస్తోందని సమాచారం. అయితే, ఇందుకు కాంగ్రెస్ అంగీకరించడం లేదు. ఓ కాంగ్రెస్ నేత ఈ విషయంపై మాట్లాడుతూ, 'జాతీయ స్థాయిలో మా పార్టీ ఇప్పుడు చాలా బలంగా ఉంది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికల్లో గెలిచాం. మేము ఎందుకు వెనక్కి తగ్గాలి?' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆర్జేడీ వ్యవహారాలను లాలూ చిన్న కుమారుడు తేజస్వీ యాదవ్ చూసుకుంటున్నారు. అయితే, సీట్ల పంపకాల విషయంపై ఇతర పార్టీల సీనియర్ నేతలతో వ్యూహాత్మకంగా చర్చించాల్సి ఉంటుంది. ఆయనకు అంతగా అనుభవం లేకపోవడంతో లాలూ ఆధ్వర్యంలోనే చర్చలు జరపాలని ఆ పార్టీ భావిస్తోంది. ఈ రెండు పార్టీలు బీహార్ నేత జీతన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థాన్ అవామ్ మోర్చాకు కూడా సీట్ల పంచాల్సి ఉంటుంది. ఆ పార్టీకి గత శాసనసభ ఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 10 స్థానాల్లో పోటీ చేస్తామని డిమాండ్ చేస్తోంది. అలాగే, ఇటీవల ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసిన రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ (ఆర్ఎల్ఎస్పీ)కి కూడా కొన్ని సీట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో చర్చలు జరపడానికి మిత్ర పక్షాలన్నీ లాలూ కోసం ఎదురు చూస్తున్నాయి. ఆయనకు బెయిల్ లభిస్తే సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని యోచిస్తున్నాయి. మహా కూటమి సీట్ల పంపకాల విషయంపై ఆ రాష్ట్ర జేడీయూ నేత అరవింద్ నిషాద్, బిజెపి నేత నిఖిల్ ఆనంద్ స్పందిస్తూ విమర్శలు చేశారు. మహా కూటమిలోని పార్టీలన్నీ చాలా ఆశావాదంతో ఉన్నాయని వారు వ్యాఖ్యానిస్తూ, ఆ కూటమికి అసలు నాయకుడు ఎవరు అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ వంటి అల్ప శక్తుల అవసరం లేదు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీకి పెద్దగా విలువ లేదని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) పేర్కొంది. కాంగ్రెస్ ఓ అప్రాధాన్య శక్తి అని అభివర్ణించింది. ఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు కిరణ్మయ్ నందా ఆదివారం మాట్లాడుతూ, తాము బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నామని, ఎస్పీ, బీఎస్పీ కూటమికి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించే సత్తా ఉందని తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ప్రాముఖ్యం లేదన్నారు. ఆ పార్టీ ఒకటి లేదా రెండు స్థానాల్లో బలంగా ఉండవచ్చునని, ఏ స్థితిలో ఉండాలో ఆ పార్టీయే నిర్ణయించుకోవాలని అన్నారు. గతంలో ఎస్పీ, బీఎస్పీ కూటమి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ, బీజేపీని ఓడించగలిగామని చెప్పారు. కాంగ్రెస్ బలం చాలా స్వల్పమని చెప్పారు.

నన్నే ప్రశ్నిస్తాడా ? అరెస్ట్ చేయండి: విద్యార్థిపై మంత్రి జులుం


ముంబయి : రాష్ట్రంలోని ఓ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమానికి వచ్చిన మంత్రిని ఓ విద్యార్థి ప్రశ్నించాడు. దీంతో చిర్రెత్తుకొచ్చిన మంత్రి సదరు విద్యార్థిని అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించారు. అంతే కాకుండా ఈ తతంగాన్ని వీడియో తీసిన మరో విద్యార్థిపై సైతం చిర్రుబుర్రులాడారు. వెంటనే వీడియో డిలీట్ చేయాల్సిందిగా హెచ్చరించారు. ఇది కాస్త చినికి చినికి గాలివానైంది. మంత్రిపై తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఆయన ఈ విషయమై సమాధానం చెప్పుకున్నారు. వివరాల్లోకి వెళితే, అమరావతిలోని శ్రీ శివాజీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాలలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వినోద్ టావ్డే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ఓ విద్యార్థి మంత్రి వద్దకు వచ్చి ఉన్నత విద్య చాలా ఖరీదైందని మంత్రితో వేడుకున్నాడు. దీంతో ఉన్నత విద్య చదువుకునే స్తోమత లేకుంటే పని చేసుకోవాలి అని మంత్రి కటువుగా సమాధానం ఇచ్చారు. అంతే కాకుండా తనను ప్రశ్నించిన విద్యార్థిని అరెస్ట్ చేయాలని పోలీసులకు సూచించారు. విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువెళుతుండగా విద్యార్థులు అడ్డుకున్నారు. దీంతో సదరు విద్యార్థిని విడిచిపెట్టారు. ఈ తతంగాన్ని వీడియో తీసిన మరో విద్యార్థిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి ఆ వీడియోను డిలీట్ చేయాలని హెచ్చరించారు. పోలీసులు ఆ వీడియోను డిలీట్ చేశారు. మంత్రి వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో మంత్రి సమాధానం ఇస్తూ ఎవరినీ అరెస్ట్ చేయవలసిందని తాను పోలీసులను ఆదేశించలేదని చెప్పుకొచ్చారు.

శబరిమల ఉద్రిక్తతలపై నివేదిక ఇవ్వండి

- కేరళ ప్రభుత్వాన్ని కోరిన కేంద్రం
- భక్తులు, మీడియా దృష్టిలో స్వామిని దర్శించుకుంది ముగ్గురే
- ఎక్కువ మందిని ఆలయానికి రప్పించేందుకు ప్రభుత్వం కుట్ర
- స్పందించిన శబరిమల కర్మ సమితి

న్యూఢిల్లీ : శబరిమల అయ్యప్పస్వామిని ఇద్దరు 50 ఏళ్ల లోపు మహిళలు దర్శించుకున్న అనంతరం చెలరేగిన అల్లర్లు, హింసకు సంబంధించి పూర్తి నివేదిక సమర్పించాలని కేరళ ప్రభుత్వాన్ని కేంద్ర హోమ్ శాఖ కోరింది. భారతీయ జనతా పార్టీ, సీపీఎం నేతల ఇళ్లపై జరిగిన దాడులకు దారి తీసిన పరిస్థితులు కూడా నివేదికలో ఉండాలని సూచించింది. రాష్ట్రంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, హింసాత్మక ఘటనలు, ఆస్తి నష్టాలకు సంబంధించి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరాలు కోరిన గవర్నర్ పి. సదాశివం శనివారం కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని వివరించారు. మరో వైపు ఉద్రిక్తతను నియంత్రించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్న బిజెపి వ్యాఖ్యలను ముఖ్యమంత్రి పినరయి విజయన్ కొట్టిపారేశారు. ఈ ఉద్రిక్తతలు బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సృష్టించినవేనని విమర్శించారు. ఈ తరహా రాజకీయాలను తమ ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. ఘర్షణలను కట్టడి చేయడంలో పోలీసుల వైఫల్యం ఏమీ లేదన్న ఆయన వారు సమర్థంగానే వ్యవహరించారని అన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలు మినహా రాష్ట్రంలోని అన్ని చోట్ల బుధవారం నుంచి ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అల్లర్లకు పాల్పడుతున్నారన్న అనుమానంతో రాష్ట్ర వ్యాప్తంగా 3282 మందిని అరెస్టు చేసినట్లు శనివారం పోలీసులు ప్రకటించారు. అల్లర్లను ప్రోత్సహిస్తున్నవారిలో ఎక్కువ మంది బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలే ఉన్నారని తెలిపారు.

ఎనిమిది మంది మహిళలు దర్శనం చేసుకున్నారు : శబరిమల ఆలయంలోకి ఏ వయసు వారైనా వెళ్లవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత, ఇప్పటి వరకు 10 నుంచి 50 ఏళ్ల వయసులో ఉన్న 8 మంది మహిళలు స్వామిని దర్శించుకున్నారని కేరళ పోలీసులు తెలిపారు. భక్తులు, మీడియా దృష్టిలో ఇప్పటి వరకు రుతుక్రమ వయసులో ఉన్న ముగ్గురు మాత్రమే స్వామిని దర్శించుకున్నారు. గడచిన బుధవారం బిందు అమ్మణ్ణి, కనకదుర్గ అనే మహిళలు, ఆపై శ్రీలంక నుంచి వచ్చిన 46 ఏళ్ల మహిళ మాత్రం స్వామిని దర్శించుకోగా, పోలీసులు మాత్రం 8 మంది స్వామిని దర్శించుకున్నారని చెప్పడం గమనార్హం. ఇక దీనిపై శబరిమల కర్మ సమితి స్పందిస్తూ, పోలీసుల వాదనను తిరస్కరించింది. మరింత మంది మహిళలను ఆలయానికి రప్పించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కావాలనే ఇటువంటి



ప్రకటనలను చేస్తోందని ఆరోపించింది. శ్రీలంకకు చెందిన మహిళ శశికళ, ఆలయంలో స్వామిని దర్శించుకునేందుకు చేసిన ప్రయత్నం ఓ ప్రహసనమని పేర్కొంది. కాగా, బిందు, కనకదుర్గ స్వామిని చూసిన తరువాత గర్భగుడిని మూసివేసి, సంప్రోక్షణ చేయడంపై ప్రధాన పూజారి రాజీవరును వివరణ కోరుతూ ట్రావెన్‌కోర్ దేవస్థానం నోటీసులు జారీ చేసింది.

సూర్య
హైదరాబాద్
సోమవారం 7
జనవరి 2019

సూర్య స్పోర్ట్స్

ధోని, కోహ్లీ.. మోస్ట్ రొమాంటిక్ క్రికెటర్ ఎవరు?

బెంగళూరు : టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, ప్రస్తుత సారథి విరాట్ కోహ్లీ.. ఒకరేమో మిస్టర్ కూల్, మరొకరేమో దూకుడుకు మారుపేరు. మరి వీళ్లిద్దరిలో ఉత్తమ కెప్టెన్ ఎవరు? టీమిండియా క్రికెటర్లు రాహుల్, హార్దిక్ పాండ్యకు నచ్చిన సారథి ఎవరంటే.. కేఎల్ రాహుల్, పాండ్య ఇద్దరూ కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఓ కార్యక్రమంలో ఇటీవల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోహ్లీ, ధోనీలలో ఎవరు మీకు నచ్చిన కెప్టెన్? అని కరణ్ ప్రశ్నించాడు. దీనికి వెంటనే పాండ్య ధోని అని సమాధానమిచ్చాడు. నేను ధోని సారథ్యంలోనే జట్టులో అరంగేట్రం చేశాను. ఆయన సారథ్యం అద్భుతం అని చెప్పాడు. పాండ్య మాటలను రాహుల్ కూడా సమర్థించాడు. ఫిట్‌నెస్ పరమైన సలహాలు ఎవరి దగ్గర నుంచి తీసుకుంటారు? అని అడిగినప్పుడు ఇద్దరూ కోహ్లీ అని చెప్పారు. కోహ్లీ ఎప్పుడూ హాలిడే మోడ్‌లో ఉండడు. ఎప్పుడూ పని..పని..పని.. అంటాడు. ఫిట్‌నెస్ పరమైన సలహాలన్నీ అతడి వద్దనించే తీసుకుంటాం అని చెప్పుకొచ్చారు. ఇక క్రికెటర్‌లలో మోస్ట్ రొమాంటిక్ ఎవరు అని అడగ్గా రాహుల్, పాండ్య ఇద్దరూ ముక్త కంఠంతో విరాట్ అని చెప్పారు.



ఆసీస్ గెలవడం కష్టమే

ఎలా చూసినా... మ్యాచ్ దక్కడం కష్టమంటున్న రికీ పాంటింగ్



సిడ్నీ : టీమిండియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో పోరాడాలన్న తపన ఆసీస్ ఆటగాళ్లలో కనిపించలేదని ఆ జట్టు మాజీ సారథి రికీ పాంటింగ్ అన్నాడు. ఇంకా రెండు సమీక్షలున్నా ఎందుకు ఉపయోగించుకోలేదని విమర్శించాడు. కుల్‌దీప్ వేసిన బంతి నేథన్ లైయన్ ప్యాడ్లకు తాకింది. అవతలి వైపు ఉన్న మిచెల్ స్టార్క్‌ను సమీక్ష కోరదామా వద్దా అని అతడు అడిగాడు. అప్పటికి ఇంకా రెండు వికెట్లు మాత్రమే ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో రెండు సమీక్షలున్నా వారు సమీక్ష కోరకపోవడాన్ని పాంటింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 300 పరుగులకే కుప్పకూలింది. ఫాలో ఆన్ ఆడుతోంది. నేథన్ లైయన్ ఔటైన విధానం ఆస్ట్రేలియా ఆటగాళ్ల మానసిక స్థితి ఎలా ఉంటుందో చాలా చెప్పింది. వారిలో అసలు తపన కనిపించలేదు. అప్పుడు ఔటా కాదా అన్న మీమాంస ఉంది. అయితే ఇంకా రెండు సమీక్షలున్నా వారెందుకు తీసుకోలేదు. అంపైర్ ఔటివ్వగానే మిచెల్ స్టార్క్ నిర్ణయం తీసుకోవాల్సింది లైయన్ అన్నట్టు మాట్లాడాడు. క్రీజులో ఉన్నప్పుడు మీరిద్దరూ భాగస్వామ్యంలో ఉన్నట్టు. నీ సహచరుడిని రక్షించుకొనేందుకు ఏదైనా ప్రయత్నం చేయొచ్చు. అలాంటిదేమీ అక్కడ కనిపించలేదు. రిప్లేలో అది నాటౌట్‌గా తేలింది. నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో స్టార్క్ ఎంత ఎడంగా ఉన్నాడో మనం చూడొచ్చు అని రికీ పాంటింగ్ అన్నాడు.

ఆసియా కప్‌లో భారత్ సంచలన విజయం



యుఏఈ : ఏఎఫ్ఎన్ ఆసియా కప్-2019లో భారత జట్టు చరిత్రాత్మక విజయం సాధించింది. ఆదివా రం థాయ్‌లాండ్‌తో జరిగిన పోరులో 4-1 తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. 27 నిమిషాల వద్ద కెప్టెన్ సునీల్ ఛేత్రి గోల్ సాధించి భారత్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత 32 నిమిషాల వద్ద థాయ్ కెప్టెన్ టీరసిల్ డాంగ్డ గోల్ సాధించి ఇరు జట్ల స్కోర్ సమం చేశాడు. దీంతో తొలి హాఫ్ ముగిసేసరికి ఇరు జట్ల స్కోర్ సమంగా ఉంది. ఆ తర్వాత రెండో హాఫ్‌లో భారత ఆటగాళ్లు జోరు పెంచారు. 46 నిమిషాల వద్ద ఛేత్రి, 68 నిమిషాల వద్ద అనిరుధ్ థప్పా, 80 నిమిషాల వద్ద జేజే లాల్పెఖ్లూ గోల్స్ చేయడంతో మ్యాచ్‌ని భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. కాగా ఆసియా కప్‌లో భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం. ఈ సందర్భంగా భారత జట్టుపై సోషల్‌మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది.

ఆసీస్ ఫాలో ఆన్



- 316 పరుగుల ఆధిక్యంలో భారత్
- విజృంభించిన భారత బౌలర్లు
- ఆసీస్‌కు ఓటమి తప్పదనే అభిప్రాయంలో ఆసీస్ మాజీలు
- దరిదాపుల్లో ఏ ఆశ కనబడడం లేదన్న రికీ పాంటింగ్
- భారత విజయానికి అడ్డుపడుతున్న వరుణుడు

సిడ్నీ : భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఆఖరిదైన నాలుగో టెస్టు మ్యాచ్ నాలుగో రోజు ఆట మరోసారి నిర్ణీత సమయానికి ముందే ముగిసింది. ఉదయం వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ సాయంత్రానికి వెలుతురు లేమి కారణంగా నిర్ణీత సమయానికి ముందే ముగిసింది. నాలుగో రోజు ఒక్క బంతికూడా పడకుండానే వర్షం పడడంతో తొలుత తాత్కాలికంగా మ్యాచ్ నిలిపేసిన అంపైర్లు.. పరిస్థితి మెరుగుపడకపోవడంతో నాలుగోరోజు ఆటను ముగిస్తున్నట్లు ప్రకటించారు. తొలి ఇన్నింగ్స్‌లో 322 పరుగులు వెనకబడిన ఆతిథ్య జట్టు 30 ఏళ్ల తరువాత తొలిసారి ఫాలో ఆన్ బారిన పడింది. మ్యాచ్ ముగిసే సమయానికి క్రీజులో ఉస్మాన్ ఖవాజా (4), మార్కస్ హారిస్ (2)లు ఉన్నారు. ఆట ముగిసే సమయానికి నాలుగు ఓవర్లకు వికెట్ కోల్పోకుండా ఆసీస్ ఆరు పరుగులు చేసింది. ఇక భారీ ఆధిక్యం సాధించిన భారత్‌కు విజయం ఖాయం అనుకుంటున్న సందర్భంలో వరుణుడు అడ్డంకిగా మారాడు. వర్షం కారణంగానే నాలుగో రోజు ఆట ఆలస్యంగా ప్రారంభమైంది. చివరకు వెలుతురు లేమితో మ్యాచ్‌ను ముగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగో రోజు కేవలం 25.2 ఓవర్ల ఆటనే జరిగింది. ఇక చివరిదైన ఐదో రోజు వాతావరణం సహకరిస్తేనే భారత్ గెలుపు లాంఛనం కానుంది.!

బౌలర్ల విజృంభణ... ఆసీస్ 300 ఆలౌట్

ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా బౌలర్లు విజృంభించారు. దీంతో 300 పరుగులకే ఆసీస్ ఆలౌటయింది. 236/6 ఓవర్ నైట్ స్కోరుతో ఆసీస్ నాలుగో రోజు బ్యాటింగ్ ప్రారంభించింది. అయితే, వర్షం కారణంగా ఆదివారం నాడు మ్యాచ్ మూడు గంటల ఆలస్యంగా మొదలైంది. నాలుగో రోజు 20 ఓవర్లు ఆడి 64 పరుగులు మాత్రమే జోడించి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. కుల్‌దీప్ యాదవ్ ఐదు వికెట్లు తీయగా, షమీ, జడేజా చెరో రెండు వికెట్లు తీశారు. బుమ్రా ఖాతాలో ఒక వికెట్ పడింది. భారత్ 322 పరుగుల ఆధిక్యంలో ఉండడంతో ఆస్ట్రేలియాను ఫాలోఆన్ ఆడిస్తోంది.

ఆరు ఓవర్లలో మూడు వికెట్లు..

నాలుగో రోజు ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగా ముగించాలన్న టీమిండియా కోరికకు వరుణుడు అడ్డుతగిలాడు. వర్షం కారణంగా మ్యాచ్ మూడు గంటల ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ టీమిండియా బౌలర్లు మాత్రం పట్టుదల వదల్లేదు. మ్యాచ్ ప్రారంభమైన ఆరు ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టి టెయిలెండర్లపై ఒత్తిడి పెంచారు. 85వ ఓవర్లో షమీ వేసిన బంతికి పాట్ కమిన్స్(25) బౌల్డ్ అయ్యాడు. తర్వాత హ్యాండ్స్‌కాంబ్ (37)ను బుమ్రా బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఆసీస్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. 91వ ఓవర్లో కుల్‌దీప్ వేసిన బంతికి లైయన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అప్పటికి పైన్ సేన 258 పరుగులు చేసింది.

చివర్లో పోరాటం

తొమ్మిది వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఆసీస్‌కు టెయిలెండర్లు ఊతమిచ్చారు. వికెట్ కోల్పోకుండా నిలకడగా ఆడారు. 10 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 42 పరుగులు జోడించారు. క్రీజులోకి వచ్చిన తర్వాత రెండు సార్లు టీమిండియా బౌలర్ల చేతిలో తప్పించుకున్న హేజిల్‌వుడ్ ఈసారి కుల్‌దీప్ బుట్టలో పడ్డాడు. 105వ ఓవర్లో చైనామన్ వేసిన బంతిని అంచనా వేయలేకపోయిన హేజిల్‌వుడ్(21).. ఎల్బీగా వెనుదిరిగాడు. ఫలితంగా ఆసీస్ 300 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 322 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

30 ఏళ్ల తర్వాత ఆసీస్ ఫాలో ఆన్

భారత్‌తో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఓటమి దిశగా పయనిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 300 పరుగులకే కుప్పకూలి ఫాలోఆన్‌ను తప్పించుకోలేకపోయింది. ఇలా సొంతగడ్డపై ఆసీస్ ఫాలోఆన్ ఆడటం 30 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. 1988లో సొంత గడ్డపై చివరిసారి ఇదే సిడ్నీ మైదానంలో ఇంగ్లండ్‌తో ఫాలో ఆన్ ఆడిన ఆసీస్.. మ్యాచ్‌ను డ్రా చేసు కుంది. ఇక విదేశాల్లో 2005లో చివరగా ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా ఇం గ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫాలో ఆన్ ఆడిన ఆసీస్ పరాజయం పాలైంది. తాజా టెస్ట్‌లో వరణుడు పదే పదే అడ్డుపడటంతో మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపే అవకాశం కనబడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 300 పరుగు లుకే ఆలౌట్ కావడంతో పర్యాటక జట్టుకు 322 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

ఆటకు అంతరాయాలు

టీమిండియా - ఆసీస్ మధ్య జరుగుతున్న చివరిదైన నాలుగో టెస్టు నాలుగో రోజు ఆటకు మళ్లీ, మళ్లీ అంతరాయం ఏర్పడింది. ఉదయం కనీసం ఒక్క బంతి కూడా పడకుండానే వర్షం మొదలుకావడంతో అంపైర్లు మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. మొదటి ఇన్నింగ్స్‌ను కొనసాగించేందుకు బరిలోకి దిగాల్సిన ఆసీస్ వర్షం పడే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. క్రీజులో హ్యాండ్స్‌కాంబ్ (28), కమిన్స్ (25) ఉన్నారు. ఆ తరువాత సాయంత్రం కూడా మ్యాచ్ నిర్ణీత సమయానికి కంటే ముందే నిలిపివేయబడింది. సిడ్నీ మైదానంలో వెలుతురు లేమి కారణంగా మ్యాచ్‌ను నిర్ణీత సమయం కంటే ముందే నిలిపివేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.

ఆటకంటే అమ్మా, నాన్నలకు ఉద్యోగమే ఎక్కువ

- నేను దేశం కోసం ఆడుతున్నా వారు సంతోషించలేదు
- టీమిండియా బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్ వ్యాఖ్య



సిడ్నీ : తాను సెంచరీ చేసినప్పుడు, దేశం కోసం ఆడినప్పుడు కూడా తన తల్లిదండ్రులు సంతోషంగా లేరని కానీ, రెండేళ్ల క్రితం భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ)లో స్థిరమైన ఉద్యోగం సంపాదించినప్పుడు మాత్రం వారు చాలా ఆనందపడ్డారని టీమిండియా బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్ పేర్కొన్నాడు. కాఫీ విత్ కరణ్ షోలో హార్దిక్ పాండ్యాతో కలిసి పాల్గొన్న రాహుల్ ఈ విషయాన్ని వెల్లడించాడు. తన తల్లిదండ్రులు ఇద్దరూ ప్రొఫెసర్లు అనీ, తన సోదరిలా తనను ఇంజినీర్‌ను చేయాలని అనుకున్నారని పేర్కొన్నాడు. నిన్నమొన్నటి వరకు తన కెరీర్‌తో వారు సంతోషంగా లేరన్నాడు. ఆర్బీఐలో స్థిరమైన ఉద్యోగం వచ్చినప్పుడు బాగా సంతోషించారని వివరించాడు. తాను ఇంజినీర్ కాలేకపోయినందుకు తన తల్లి ఇప్పటికీ విచారిస్తోందని పేర్కొన్నా డు. నేను దేశం కోసం ఆడుతున్నా నువ్వెందుకు ఇంకా విచారిస్తున్నావు? అని ఆమెను పలుమార్లు అడిగానని చెప్పుకొచ్చాడు. అయితే, రెండేళ్ల క్రితం ఆర్‌బీఐలో ఉద్యోగం వచ్చినప్పుడు మాత్రం చాలా హ్యాపీగా ఫీలైందని ఆనందంగా చెప్పుకొచ్చాడు.

విరాట్‌కు సెలవు కావాలి

టీమిండియా సారథి విరాట్ కోహ్లీపై బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్ ప్రశంసలు కురిపించాడు. బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ పాపులర్ షో కాఫీ విత్ కరణ్‌లో హార్దిక్ పాండ్యాతో కలిసి పాల్గొన్న రాహుల్.. కోహ్లీని పొగడ్తలతో ముంచెత్తాడు. టీమిండియా క్రికెటర్లలో థెరపీ ఎవరికీ అవసరమన్న ప్రశ్నకు రాహుల్ స్పందిస్తూ.. తప్పకుండా కోహ్లీకేనని ఠక్కున బదులిచ్చాడు. అతడెప్పుడూ హాలీడే మూడ్‌లో ఉండడని, ఎప్పుడు చూసినా పని, పని, పని అం టూనే ఉంటాడని పేర్కొన్నాడు. అతడికి సెలవు కావాల్సిందేనని రాహుల్ పేర్కొన్నాడు.

చిట్టితల్లితో రోహిత్, రితిక

ఫోటోను షేర్ చేసిన రోహిత్ శర్మ



ముంబై : టీమిండియా క్రికెటర్ రోహిత్ శర్మ కుమార్తెకు పేరు పెట్టేశారు. తన ముద్దుల కూతురికి సమైరా అని నామకరణం చేసినట్లు రోహిత్ ట్విటర్ ద్వారా వెల్లడించాడు. ఈ సందర్భంగా రోహిత్, రితిక, సమైరా ఉన్న ఫొటోను షేర్ చేశాడు. రోహిత్ గతవారం తండ్రయిన సంగతి తెలిసిందే. దీంతో శర్మ స్వదేశానికి వెళ్లడంతో ఆసీస్‌తో జరిగుతున్న నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. రెండు రోజుల క్రితం రోహిత్ తన కూతురి తొలి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాడు. అయితే రోహిత్ కూడా టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జాను అనుసరించాడు. ఇంతవరకు శర్మ తన కూతురు ముఖాన్ని ప్రపంచానికి పరిచయం చేయలేదు. కూతురి కోసం ముంబయి వెళ్లిన రోహిత్ ఈనెల 8న తిరిగి జట్టులోకి చేరుకుంటాడని బీసీసీఐ తెలిపింది. ఈనెల 12 నుంచి ప్రారంభం కాబోయే వన్డే సిరీస్‌కు మంగళవారం నుంచి టీమిండియా ఆటగాళ్లు సన్నద్ధం కానున్నారు.

ఆడాలని ఉన్నా... ఆడవద్దని అనుకుంటున్నా... : యువీ



కోల్‌కతా : ఇంగ్లాండ్‌లో నిర్వహించే ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో ఆడేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నానని టీమిండియా ప్రపంచకప్‌ల హీరో యువరాజ్ సింగ్ అన్నాడు. అత్యుత్తమంగా ఆడుతున్నప్పుడే ఆటకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నట్టు వెల్లడించాడు. క్రికెట్ నాకన్నీ ఇచ్చింది. ఆటకు వీడ్కోలు పలికేటప్పుడు అత్యుత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా. బాధతో వెళ్లిపోవద్దు అని బెంగాల్‌తో రంజీ మ్యాచ్ సందర్భంగా యువీ చెప్పాడు. శక్తివంచన లేకుండా ఆడుతున్నా. రంజీ ట్రోఫీలో ఇది మా చివరి లీగ్ మ్యాచ్. తర్వాత దశకు అర్హత సాధిస్తామో లేదో చూడాలి. రంజీ తర్వాత జాతీయ టీ20 టోర్నీ, ఐపీఎల్ ఉన్నాయి. మంచి జరుగుతుందని ఆశిస్తున్నా అని యువరాజ్ అన్నాడు. ఆస్ట్రేలియాలో అదరగొడుతున్న టీమిండియాపై యువీ ప్రశంసలు కురిపించాడు. టీమిండియా బ్యాటింగ్ గతంలో కన్నా మెరుగ్గా ఉంది. ఆటగాళ్లంతా బాగా కష్టపడుతున్నారు. ముఖ్యంగా పుజారా, కోహ్లీ, బుమ్రా. బ్యాటింగ్ ఆర్డర్లో దిగువన వచ్చి రిషభ్ పంత్ పరుగులు చేయడం బాగుంది. 2003-04లో ఆస్ట్రేలియాలో మేం సిరీస్‌ను డ్రా చేశాం. 2007-08లో ఆసీస్ 2-1తో గెలిచింది. అక్కడ గెలవడం అంత సులభం కాదు. రిషభ్ గతేడాది టీమిండియాకు ఎంపికయ్యాడు. అతడు ఎక్కువ షాట్లు ఆడతాడని, నిర్లక్ష్యంగా బాదేస్తాడని, ఆలోచించలేడని అన్నారు. ఐపీఎల్‌లో రాణించి టీమిండియాకు ఎంపికైన ఏడాదిలోనే విదేశాల్లో రెండు శతకాలు బాదేశాడు అని యువీ అన్నాడు. పంజాబ్ యువ కెరటం, అండర్-19 సంచలనం శుభ్‌మన్ గిల్ ప్రపంచకప్ తర్వాత టీమిండియాకు ప్రాతినిథ్యం వహిస్తాడని యువీ ధీమా వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో అతడు ఏడు మ్యాచుల్లో 125.80 సగటుతో 629 పరుగులు చేశాడు. యువ ఆటగాళ్లను కాపాడుకోవాలని యువీ పేర్కొన్నాడు. రాణించేందుకు కావాల్సిన విశ్వాసం, ప్రోత్సాహం అందించాలన్నాడు. అందుకు రిషభ్ పంతే ఉదాహరణ అని చెప్పాడు. పంజాబ్ జట్టులో చాలా ప్రతిభ ఉందని, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్‌లో ఆడితే ఇంకా మెరుగవుతుందని యువీ పేర్కొన్నాడు.

పుజారా ఎన్నో ఘనతలకు అర్హుడు

ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఇయాన్ ఛాపెల్



సిడ్నీ : విరాట్ కోహ్లీ సామ్రాజ్యంలో టన్నుల కొద్దీ పరుగులు చేస్తున్న చెతేశ్వర్ పుజారా ఎన్నో ఘనతలకు అర్హుడని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఇయాన్ ఛాపెల్ అన్నాడు. అతడు ఒంటి చేత్తో ఆసీస్ బౌలర్లను మోకాళ్లపై కూర్చోబెట్టడమే కాకుండా తన సహచరులు భీకరంగా బంతులు వేసేందుకు మార్గం సుగమం చేశాడని వెల్లడించారు. భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీ చక్రవర్తి కావచ్చు. ఆ రాజ్యంలో తాను ఎన్నో గౌరవాలకు అర్హుడినని పుజారా నిరూపించాడు. ఈ సిరీస్‌లో టీమిండియాకు ఎంతో మంచి జరిగింది. సిరీస్ చేజిక్కించుకోడమే కాదు పుజారాలోని పట్టుదల, క్రమశిక్షణ, ఓపిక విలువ తెలిసింది. ఆస్ట్రేలియాలో మూడు శతకాలు చేసిన అతడు సునిల్ గావస్కర్ రికార్డును సమం చేశాడు. ఏడు ఇన్నింగ్సుల్లో 521 పరుగులు చేశాడు. 1,867 నిమిషాలు క్రీజులో ఉన్నాడు. 1,258 బంతులు ఎదుర్కొన్నాడు. ఆసీస్ ఆటగాళ్లంతా విరాట్ కోహ్లీపై దృష్టి సారిస్తే అవతలి వైపు నుంచి పుజారా తన పని అద్భుతంగా పూర్తిచేశాడు. పైగా సిరీస్ విజయం అందించాడు. ప్రత్యర్థి టాప్ క్లాస్ బౌలర్లను చిరాకు పెట్టాడు అని ఇయాన్ ఛాపెల్ పేర్కొన్నాడు. సిడ్నీ టెస్టులో 159 పరుగులు చేసిన యువ రిషభ్ పంత్‌ను ఛాపెల్ ప్రశంసించాడు. అతడి ప్రతిభను ప్రదర్శించాడని పేర్కొన్నాడు. క్రమశిక్షణతో ఆడాడని వెల్లడించాడు. మెల్‌బోర్న్ పిచ్‌పై తన ఆటతీరులో మార్పును చూపించేందుకు ప్రయత్నించాడని తెలిపాడు. సిడ్నీలో కోహ్లీ డిక్లేర్ చేసే లోపు తనలో పరివర్తనను ప్రదర్శించాడని ఛాపెల్ మెచ్చుకున్నాడు.



కోహ్లీసేనపై వెంగీ, ఆమ్రే ప్రశంసలు

ముంబయి : ఆస్ట్రేలియాలో అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న టీమిండియాను మాజీ క్రికెటర్లు దిలీప్ వెంగ్‌సర్కార్, ప్రవీణ్ ఆమ్రే ప్రశంసించారు. చరిత్ర సృష్టించబోతున్న కోహ్లీసేనను అభినందించారు. సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1తో ఆధిక్యంలో ఉంది. చివరిదైన సిడ్నీలో విజయం దిశగా పయనిస్తోంది. ఆస్ట్రేలియాతో 1948లో లాలా అమర్‌నాథ్ నేతృత్వంలో భారత్ తొలిసారి అక్కడ పర్యటించింది. బ్రాడ్‌మన్ సేనతో పోరాడింది. ఆసీస్ సొంతగడ్డపై భారత్ తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ కైవసం చేసుకోవడం ఇదే తొలిసారి. టీమిండియా అద్భుతం. చక్కని క్రికెట్ ఆడుతోంది. ఆస్ట్రేలియాను దాని సొంతగడ్డపై ఓడించడం చాలా పెద్ద విజయం. అక్కడి పరిస్థితుల్లో ఆసీస్ చాలా కఠిన జట్టు. విరాట్ సేనకు ఇది అత్యుత్తమ గుర్తింపు. అక్కడి కఠిన పరిస్థితులను టీమిండియా అందిపుచ్చుకుంది. ప్రతి జట్టు విదేశాల్లో ఎలా ఆడుతుందో అన్నదాన్ని బట్టి రేటింగ్ ఇస్తారు. కోహ్లీసేన అందరినీ గర్వపడేలా చేసింది. బుమ్రా ప్రస్తుతం ప్రపంచంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. అతనో పరిపూర్ణ బౌలర్ అని వెంగ్‌సర్కార్ కొనియాడారు. ప్రతి సిరీస్‌లోనూ తొలి టెస్టు చాలా కీలకం. టీమిండియా ఆరంభం బాగుంది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా తిరిగి పుంజుకోవడంతో సిరీస్ కఠినంగా మారింది. మూడో మ్యాచ్ అత్యంత కీలకం. అందులో టీమిండియా ఆట అద్భుతం. అనూహ్యం. సిరీస్ గెలవాలంటే జట్టుగా కష్టపడాలి. బ్యాటింగ్ బృందం, బౌలింగ్ బృందంగా ఆడింది. బుమ్రాకు హాట్సాఫ్. భారత్‌కు పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ ఉంది. కానీ నిలకడగా 20 వికెట్లు తీయడం సంగతేంటి? గత నాలుగు సిరీసుల్లో ఇది జరుగుతోంది. నేనైతే ఒక్కటే శతకం చేశా. పుజారా మాత్రం అనూహ్యం. ఆత్మవిశ్వాసం, ఓపిక ఎంత ముఖ్యమో అతడు మరోసారి నిరూపించాడు అని ప్రవీణ్ అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·